www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

శ్రీకాకుళం

ఆదివారం 27 ఆగస్టు 2017



బొరివంకలో గోధుమనారుతో
రూపొందించిన గణనాథుడు

ఇదీ నిధుల పరిస్థితి

విభాగం	ప్రతిపాదనలు	మంజూరు
నీటి సరఫరాకు	రూ.24కోట్లు	రూ.10.73 కోట్లు
మురుగునీటి పారుదలకు..	రూ.150కోట్లు	రూ.28.14 కోట్లు
వర్షపు నీటి కాలువలకు..	రూ.119 కోట్లు	రూ.35.43 కోట్లు
పట్టణ రవాణా వ్యవస్థకు..	రూ.7.5 కోట్లు	-
పార్కుల అభివృద్ధికి..	రూ.10 కోట్లు	రూ.3కోట్లు


శ్రీకాకుళంలో నివాసాల
మధ్య డ్రైనేజీ ఇలా..

అందని అమృతం!

- 'అమృత్' పథకానికి నిధుల గ్రహణం
- రూ.310 కోట్లకు ప్రతిపాదనలు
కేవలం రూ.77 కోట్లు మంజూరు
- జిల్లాకేంద్రాన్ని వెంటాడుతున్న సమస్యలు



(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం నగర పాలకసంస్థలో 'అమృత్' పథకం నిధులకు గ్రహణం పట్టింది. అభివృద్ధికి ఆదిలోనే అవాంతరం ఎదురవుతోంది. పేదల సమస్యలు తీర్చాల్సిన పెద్దలే పట్టించుకోకపోవడం ప్రజలకు శాపంగా మారింది. వాస్తవానికి ఎంతో ఉన్నతాశయంతో - మిగతా 14లో


వరద ఉధృతికి కొట్టుకుపోయిన సుర్జిని రహదారి

గండి కొట్టిన వర్షం

- జిల్లాలో పలు చెరువులు, గెడ్డలకు గండ్లు
- నీట మునిగిన వందలాది ఎకరాలు

16లో

ఆరిన.. ఆశాదీపాలు

- రైలు కింద పడి ప్రేమజంట ఆత్మహత్య
- పండుగ పూట విషాదం!
- పొందూరు, కొండంపేటలలో మిన్నంటిన రోదనలు


మహాలక్ష్మి


విజయ్(ఫైల్)

(పొందూరు/రాజాం రూరల్)

ఒకే కళాశాలలో చదువుకుంటున్న వారిద్దరూ ప్రేమించుకున్నారు. ఇరువురి తల్లిదండ్రులకు ఈ విషయం తెలియడంతో.. ముందు చదువు పూర్తిచేయండి. జీవితంలో స్థిరపడిన తర్వాత వివాహం చేస్తామని ఇరు పెద్దలు వారికి హామీ ఇచ్చారు. వారి మాటలపై నమ్మకంలేని ఆ ప్రేమజంట.. క్షణికావేశంతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. వీరిపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చారు. పొందూరు రైల్వేగేటు సమీపంలో.. వినాయకచవితి పండుగరోజు చోటుచేసుకున్న ఈ సంఘటన రెండు కుటుంబాల్లో విషాదాన్ని - మిగతా 14లో

ఈ-చలానాతోనే జరిమానా

- రవాణా శాఖతో అనుసంధానం
- అపరాధ రుసుం చెల్లించకుంటే వాహనం సీజ్
- నగరంలో మరింత నిఘా

16లో



తెలుగు తేజానికి ఘన స్వాగతం



ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసినా ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



ధింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ

డ్రైవర్ల నిద్రలేమి కారణంగానే..

చేపల మేత లారీని ఢీకొట్టిన గ్యాస్ ట్యాంకర్

ఒకరి మృతి.. ఐదుగురికి గాయాలు

మరో సంఘటనలో గాయపడిన ఇద్దరు ఎస్ఐలు

పరామర్శించిన నేతలు, డీఎస్పీ, సీఐ



లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్లకు సహాయక చర్యలు చేపడుతున్న పోలీసు సిబ్బంది



ప్రమాదంలో నుజ్జయిన పెట్రోలింగ్ వాహనానం

కోటబొమ్మాళి : జాతీయ రహదారిలో కోటబొమ్మాళిలో బీఎన్ఎం ఆయిల్ బంకు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఒక వ్యక్తి మృతి చెందగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా.. విజయవాడ నుంచి బాలాసోర్ చేపలమేత లోడుతో వెళ్తున్న లారీని బంకు సమీపంలో జైపూర్ నుంచి కుర్దా వెళ్తున్న ఖాళీ గ్యాస్ ట్యాంకర్ వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో గ్యాస్‌ట్యాంకర్ డ్రైవర్ గోవర్ధన్ బెహరా, సహాయ డ్రైవర్ అనష్వర్ ప్రధాన్, క్లీనర్ పాయాకార్ మీరా తీవ్రంగా గాయపడ్డారు. వీరు ముగ్గురు క్యాబిన్‌లో చిక్కుకు పోయారు. వీరిని స్థానిక పోలీసులు ఎన్‌హెచ్‌ఏఐ-4 అంబులెన్స్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి బయటకు తీసి స్థానిక సామాజిక 30 పడకల ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించారు. వారిలో పాయాకార్ మీరా(30) పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వీరి ముగ్గురిది ఒడిశా రాష్ట్రం నయాగడ్ జిల్లా. ఇదిలా ఉండగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి హైవే పెట్రోలింగ్ (రెడ్ వెహికిల్)ను సంఘటనా స్థలానికి సమీపంలో సిగ్నల్‌గా ఉంచి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తుండగా మద్రాస్ నుంచి పాట్నాకు చాక్లెట్ల లోడుతో వెళ్తున్న మరోలారీ రెడ్ వెహికిల్‌ను బలంగా ఢీకొనడంతో ఈ రెడ్‌వెహికిల్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్న పోలీస్ అధికారులపైకి దూసుకుపోయి డివైడర్‌ను అడ్డుకొని ఆగిపోయింది. ఈ సంఘటనలో స్థానిక ఎస్ఐ జి.నారాయణస్వామి, హైవే పెట్రోలింగ్ ఎస్ఐ ఎస్.తాతారావు, కానిస్టేబుల్ ఎండ గోవిందరావు గాయపడ్డారు. వీరిని వెంటనే సామాజిక ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించగా ఎస్ఐ తాతారావు, కానిస్టేబుల్ గోవిందరావులను మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించారు. అయితే ఈ ప్రమదానికి కారణమైన లారీ తప్పించుకొని పరారీ కాగా నందిగాం సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ ప్రమాదాలన్నీ డ్రైవర్ల నిద్రలేమి కారణంగానే జరిగినట్టు భావిస్తున్నారు. ఈ మేరకు టెక్కలి సీఐ కె.భవానీప్రసాద్ కేసులు నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

పోలీసులకు అధికారుల పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ స్థానిక ఎస్ఐ జి.నారాయణస్వామిని శనివారం సాయంత్రం పలువురు పరామర్శించారు. మంత్రి అచ్చెన్నాయుడు ఫోన్‌చేసి ప్రమాద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరితగతిన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే ఏఎంసీ ఛైర్మన్ వెలమల విజయలక్ష్మి, టీడీపీ మండలాధ్యక్షుడు బోయిన రమేష్, కాశీబుగ్గ డీఎస్పీ సీహెచ్.వివేకానంద, టెక్కలి సీఐ కె.భవానీప్రసాద్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పరామర్శించారు.

ఏటీఎంల చోరీకి యత్నం ..

బాల నేరస్తుడి అరెస్ట్



చోరీ కేసులో పురోగతి చూపిన పోలీసులకు నగదు బహుమతిని అందజేస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : నగరంలో వివిధ ఏటీఎంలలో చోరీకి యత్నించిన ఓ బాలనేరస్తుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఎస్పీ త్రివిక్రమ వర్మ శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పలు విషయాలు వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో వస్త్రాల దుకాణంలో రూ.30వేలు దొంగలెత్తుకెళ్లారంటూ దేవరవెట్టి శివశంకర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారన్నారు. ఈనెల 22న అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న ఇండియన్ బ్యాంకు ఏటీఎంను తెరిచేందుకు గుర్తు తెలియని వ్యక్తి యత్నించారని ఇండియన్ బ్యాంకు మేనేజర్ పోలీసులుకు ఫిర్యాదు చేశారన్నారు. అలాగే 24 తేదీన రామలక్ష్మణ జంక్షన్ వద్ద ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి యత్నం జరిగిందని పోలీసులకు మరో ఫిర్యాదు అందిందని తెలిపారు. గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు శనివారం వేకువ జాము నాలుగు గంటల ప్రాంతంలో అనుమానాస్పదంగా ఓ బాలుడు సంచరిస్తుండడాన్ని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారని చెప్పారు. వస్త్రాల దుకాణంలోను నగదు దొంగతనం, అలాగే రెండు ఏటీఎంలలో చోరీకి యత్నించింది ఆ బాలుడేనని నిర్ధారణ అయిందని తెలిపారు. బాలుడి నుంచి కటింగ్ యంత్రం, టోపీ, స్క్రూడ్రైవర్‌ను స్వాధీనం చేసుకు న్నామని, బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించామని చెప్పారు. అలాగే ఈ కేసులో అప్పటికప్పుడే పురోగతి చూపిన హెడ్‌కానిస్టేబుల్ కేవీఆర్ కృష్ణ, ప్రవీణ్, కానిస్టేబుల్ సీహెచ్ మహేశ్వరరావులను ఆయన అభినందించి నగదు బహుమతి అందజేశారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌కు ఆహ్వానం

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి ప్రజలకు సేవ చేసేందుకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో చేరే అభ్యర్థులకు విద్యార్హతతో సంబంధంలేదని ఎస్పీ త్రివిక్రమవర్మ పేర్కొన్నారు. ఆయన విలేఖరులతో శనివారం మాట్లాడారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 550 మంది ఇంటర్ చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆసక్తి గల యువకులు విద్యార్హతతో సంబంధంలేకుండా తమ దరఖాస్తును జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేయవచ్చని చెప్పారు. ఎటువంటి జీతభత్యాలు చెల్లించబడవని, కేవలం ప్రజలకు సేవ చేసేందుకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో యువకులు చేరాలని ఎస్పీ సూచించారు. మొత్తం నాలుగు విభాగాల్లో విధులు కేటాయిస్తామని చెప్పారు.

సిటీ ట్రాఫిక్ రెగ్యులేషన్, హైవే ట్రాఫిక్ రెగ్యులేషన్, డేబీట్, నైట్‌బీట్ విధులు, రిసప్షన్ విభాగాల్లో కేటాయిస్తామన్నారు. విద్యా ర్థులు వారివారి ఖాళీ సమయాల్లోనే కమ్యూనిటీ పోలీసింగ్‌లో విధులు కల్పిస్తా మని, ఇది సేవగానే పరిగణించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ భార్గవరావు నాయుడు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఒకరి మృతి



రైలుకిందపడి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి..

పలాస: పలాస రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం ఒకటిలో శనివారం వేకువజామున రైలు క్రిందపడి 40 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడని రైల్వే జీఆర్పీ హెచ్‌సీ కోదండరావు తెలిపారు. విశాఖపట్నం వైపు వెళ్లు పాసింజర్ రైలుకింద పడి మృతి చెందినట్టు తాము వేకువజామున గుర్తించామన్నారు. మృతుడు ఫుల్‌ఫ్యాంటుతో పాటు గళ్ల షర్టు వేసుకున్నాడని చెప్పారు. ఈయనకు చెందిన వివరాలు తెలిస్తే తమకు సంప్రదించాలన్నారు. ఈ మేరకు శవాన్ని పలాస ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టంనకు పంపించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా నలుగురికి గాయాలు

వెంకటాపురం (పాలకొండ రూరల్): మండలం వెంకటాపురం గ్రామ జంక్షన్ వద్ద ట్రాక్టర్ బోల్తాపడిన సంఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం వెంకటాపురం నుంచి క్వారీ లోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో పొట్లి గ్రామానికి చెందిన ఆనంద్, రాములమ్మ, లక్ష్మి, సత్యనారాయణ తీవ్రంగా గాయపడ్డారు. వీరికి చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యాధికారి శ్రీనివాస్ వైద్య సేవలందించారు. వీరిలో ఆనంద్ కాళ్లు విరిగిపోవడంతో మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.



క్షతగాత్రుడికి చికిత్స చేస్తున్న వైద్యాధికారి

అంధులకు విద్యార్థుల వితరణ

హరిపురం: స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు హెచ్‌ఎం నగిరి తారకేశ్వర్రావు ఆధ్వర్యంలో అంధ సంగీత మాధురి సంఘం ప్రతినిధి సీహెచ్ సతీష్‌కు రూ.10,138లు నగదును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ అంధులకు పాఠశాల విద్యార్థులు విరాళాలు సేకరించి చేయూతనివ్వడం అనందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుంట కోదండరావు, గొర్లె కామరాజు, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.


అంధులకు నగదును అందజేస్తున్న దృశ్యం

'తాగునీటి సరఫరా ఇలాగేనా?'

● ధర్నా చేపట్టిన వైసీపీ నాయకులు


మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

రాజమ్మకాలనీ(పలాస): నిత్యం కొళాయిల ద్వారా బురద నీరు వస్తున్నా అధికారులు మాత్రం స్పందించకపోవడంతో విడ్డూరమని, ఇలా అయితే ప్రజలు ఎలా వినియోగిస్తారని వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. వైసీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా శనివారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బురద నీటిని తీసుకోవడం వల్ల ప్రజలు అనార్యోగం పాలవుతున్నారన్నారు. తక్షణమే వీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పబ్లిక్ కొళాయిల ద్వారా ప్రజలకు అందించే నీటి సరఫరాలో అధికారులు కనీస ప్రమాణాలు పాటించడం లేదని ఆయన విమర్శించారు. అధికారుల తీరుమారకుంటే ప్రజలతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ పి.జగన్మోహనరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, బళ్ల గిరిబాబు, పులిరాజు, ఆనందరావు, సన్యాసి అప్పో, ఈశ్వరరావుతో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సేవలకు గుర్తింపుతో మరింత బాధ్యత'

మందస పీహెచ్‌సీ(హరిపురం) : ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించడం మరింత బాధ్యత పెంచిందని మందస పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డొంకూరు తిరుపతిరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మందస పీహెచ్‌సీ వైద్యులు పాపినాయుడుకు ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు లభించింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది శనివారం పీహెచ్‌సీ ఆవరణలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ ప్రాంత రోగులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆర్‌ఎస్ ప్రకాశరావు, ప్రాసాదరావు, శేఖరరావు, నాగరాజు, పెంటమ్మ, లీలారాణి, రూపలు పాల్గొన్నారు.

గ్రూప్ టాలెంట్ టెస్ట్ విజేత 'గీతం'

అల్లిమెరక (హరిపురం): మందస మండలం మఖరజోల పంచాయతీ అల్లిమెరకలో నిర్వహించిన గ్రూపు టాలెంట్ టెస్ట్ పోటీల్లో హరిపురం గీతం హైస్కూల్ విజేతగా నిలిచిందని ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. మొత్తం 52జట్లు పాల్గొనగా ద్వితీయ, తృతీయ స్థానాలను బహాడపల్లి, హరిపురం హైస్కూల్‌లు కైవసం చేసుకున్నాయన్నారు. విజేతలకు మందస, సోంపేట ఎంఈవోలు సీహెచ్ శ్రీనివాసరావు, ఎస్ జొరాడులు బహుమతులు అందజేసి విద్యార్థులకు అబినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వి మాధవరరావు, గోపి, సోమేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ విజేత ఏపీమోడల్ స్కూల్

గోపాలపురం(హరిపురం): మందస మండలం మూలిపాడు పంచాయతీ గోపాలపురంలో వినాయకచవితి సందర్భంగా శనివారం నిర్వహించిన క్విజ్‌పోటీల్లో సోంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ద్వితీయ స్థానాన్ని జీఆర్‌పురం హైస్కూల్, తృతీయ స్థానాన్ని సోంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విజేతలకు సర్పంచ్ గౌర హరి మహంతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.చలపతి, బి.హేమరాజు, జి.రవి, టి.మధు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

పలాస: టెన్నీకాయిట్‌లో జాతీయ స్థాయిలో ఎంపికైన పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న విద్యార్థి నివాస్‌పాత్రోను హెచ్‌ఎం డి.రామారావును శనివారం అభినందించారు. ఈనెల 19 నుంచి 21వతేదీ వరకు అనంతపురంలో కదిరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయిలో ఎంపికైనట్టు వారు తెలిపారు. కేరళలో సెప్టెంబర్ 3వతేదీ నుంచి జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్టు తెలిపారు. పీఇటీలుశ్రీనివాస్, వరుణ్‌గాంధీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

● సిబ్బంది నియామకానికి చర్యలు
● ఎమ్మెల్యే శ్యామసుందరశివాజీ

పలాస: పలాస ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధితో పాటు పూర్తి స్థాయి సిబ్బంది నియామకానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గాలి క్రిష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రకాశవర్మ మాట్లాడుతూ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే శివాజీ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు ఆసుపత్రి అభివృద్ధికి రూ. కోటి కేటాయించారు. అందులో భాగంగా రూ.43లక్షలు విడుదల కాగా అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తున్నామన్నారు. దీనికి కృషి చేసిన ఎమ్మెల్యే శివాజీకి కృతజ్ఞతలు తెలిపారు. రక్తనిధి బ్యాంకు ఏర్పాటుకు, రేడియోగ్రాఫర్, డెంటిస్టు, చిన్నపిల్లల వైద్యుల పోస్టులు నియామకానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శివాజీ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. రాజధానికి వెళ్లి ఈ సమస్యలను వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి, వైద్య ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.జగన్మోహనరావు, ఎంపీడీవో సూర్యనారాయణ, వైద్యులు సునీల, హేమసుందర్, అమ్మునాయుడు, శాంతమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివాజీ

నగదు రహితంతో ప్రయోజనం

బ్యాంకులావాదేవీల విశ్లేషకుడు వాసుదేవరావు

కుంటికోట(హరిపురం): ప్రభుత్వం ప్రవేశపెట్టిన నగదు రహిత లావాదేవీలతో అనేక ప్రయోజనాలుతో పాటు రాయితీలు పొందవచ్చునని బ్యాంకు లావాదేవీల విశ్లేషకులు తమ్మినాన వాసుదేవరావు అన్నారు. మందస మండలం కుంటికోట గ్రామంలో పలాస ప్రభుత్వ కళాశాల జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నగదురహిత లావాదేవీలుతో ప్రయోజనాలు అనే అంశంపై ఆయన మాట్లాడారు. నగదురహిత లావాదేవీలతో లంచం, అవినీతి నివారణతో పాటు అనేక అంశాల్లో ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. వీటి నిర్వహణకు అనేక రాయితీలతో పాటు వివిధ రకాల ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంపల లింగరాజు, కర్రిపాపారావు, బెలగాన ప్రసాదరావు, జి భీమారావు, కొర్ల హేమరావు, గుంట కేశవరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

జీఎస్టీతో జీడి పరిశ్రమలు కుదేలు

● ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు

పలాస: జీఎస్టీతో జీడి పరిశ్రమలు కుదేలయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని జీడి వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఇంగిలిగాం పారిశ్రామికవాడలో సంఘ అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు అధ్యక్షతన జీడి పరిశ్రమదారుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ ప్రభావంతో తమకు ప్రతికూల వాతావరణం కనిపిస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులో ఉన్నా.. మన రాష్ట్రంలో వే బిల్లు విధానం అమలులో ఉండడంతో జీడి పప్పును ఎగుమతి, దిగుమతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పలాస రైల్వేస్టేషన్ నుంచి, ఇతర మార్గాల నుంచి జీడి పప్పును ఎగుమతి చేసే సమయంలో అధికారులు దాడులు చేస్తున్నారు తప్పా వేరే ప్రాంతాల నుంచి నిత్యం వేల టన్నుల్లో ఎగుమతులు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.

అధికారులు జీఎస్‌టీ వ్యవహారంపై స్పందించి స్పష్టమైన విధానం అవలంభించాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘ కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, కోశాధికారి శాసనపురి శ్రీనివాసరావు, శ్రీను, ఎరుకోల సుధాకర్ పాల్గొన్నారు.

అన్న అభయ హస్తం పేదలకు వరం

బిన్నల(హరిపురం): సీఎం చంద్రబాబు చేపట్టిన అన్నఅభయాస్తం పథకం భాదిత కుటుంబానికి అండగా నిలుస్తోందని సర్పంచ్ ఇంద్రసేనుడు అన్నారు. ఇటీవల మోహనరావు భార్య అన్నపూర్ణ అనారోగ్యంతో మృతిచెందడంతో అన్న అభయ హస్తం కింద రూ. 5వేలును మోహనరావుకు ఆయన అందజేశారు. మిగతాది బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ జేవీ నాయుడు, మార్పు నాగయ్య, మార్పు మాధవరావు, బీమామిత్ర పుష్పలత, వీఓఏ కరుణశ్రీ పాల్గొన్నారు.

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

శివాజీనగర్(పలాస): స్థానిక మదర్‌థెరిస్సా హైస్కూల్‌లో మదర్‌థెరిస్సా 107వ జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ వజ్జ గంగాభవానీ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.1500, రూ.1000, రూ.500 నగదుబహుమతితో పాటు జ్ఞాపికలను అందించారు. వ్యాసరచనలో కె.మేఘన (ఎస్‌వి ఫ్ఎస్ స్కూల్), సీహెచ్.సాహిత్య (పలాస ప్రభుత్వ హైస్కూల్), ఎస్.దివ్య (లిటిల్‌ఏంజిల్స్), చిత్రలేఖనంలో జె.రఘురామ్ (జడ్‌పీహైస్కూల్), డి.రాజేష్ (జడ్‌పీహైస్కూల్), ఎ.వాణి (గౌతమ్‌స్కూల్, పలాస) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. మదర్‌థెరిస్సా స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బి.వనిత, పి.అఖిల, ఆర్.షర్మిళలు, చిత్రలేఖనంలో కె.కార్తికేయ, సీహెచ్.జ్ఞానేశ్వరి, టి.శరత్‌కుమార్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. తొలుత పాఠశాల ఛైర్మన్ వజ్జబాబూరావు మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ స్కూళ్ల ప్రతినిధులు జోగారావు, శేషగిరి, నాగరాజు, తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలుగా నిలిచిన విద్యార్థులు

వీఆర్‌ఏల నిరాహారదీక్ష ప్రారంభం

మందస: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించకపోతే, పోరాటాలు ఉధృతం చేస్తామని ఆ సంఘ ప్రతినిధులు అన్నారు. మూడు రోజుల ధర్నాలో భాగంగా మందస తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం నిరాహారదీక్షను ప్రారంభించారు. ఈ నిరసనలో వీఆర్‌ఏల సంఘ ప్రతినిధులు గణపతి, శ్రీనివాసరావు, హరిబాబు, సరస్వతి, రాజేశ్వరి, సీతారామ్ పాల్గొన్నారు. అలాగే వజ్రపుకొత్తూరు మండలంలో వీఆర్‌ఏ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ రమణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘ అధ్యక్షులు ఏసులు ఉన్నారు.

సేవలతోనే గుర్తింపు

మందస: మందస పీహెచ్‌సీలో ఉత్తమ సేవలందించిన వైద్యాధికారి టి.పాపినాయుడుకు సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ఆయనకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్, మంత్రి చేతులమీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది దుశ్శాలువ కప్పి మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డొంకూరు తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఓటు వేయండి

మందస: సామాజిక అభివృద్ధి కోరుకునే వారిని ఓటు ద్వారా ఎన్నుకోవాలని, 1,2,3 స్వచ్ఛ పాలిటిక్స్ ప్రతినిధి శ్యామల నరేష్ కోరారు. మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 2019 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో ఓటుకు నోటు, మద్యం పంపిణీ చేసే రాజకీయ పార్టీ అభ్యర్థులను తిరస్కరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మోహనరావులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాల సేకరణ

వజ్రపుకొత్తూరు: ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలను సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సేకరిస్తోంది. శనివారం వజ్రపుకొత్తూరు, డోకులపాడు, పల్లిసారథి, అక్కుపల్లి, చీపురుపల్లి గ్రామాల్లో సర్వే కొనసాగింది. ఏపీజీఈఆర్‌లో సర్వే వివరాలు నమోదు చేస్తామని కో-ఆర్డినేటర్ పి.గోవిందరావు తెలిపారు.

'ఉపాధి పనుల వివరాలు సేకరించండి'

మందస: మండలంలో మూడేళ్లుగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలు, ఖర్చులు కచ్చితంగా రికార్డుల్లో నమోదు చేయాలని ఫీల్డు అసిస్టెంట్లకు ఏపీఎం శ్రీనివాసరావు ఆదేశించారు. స్థానిక మహిళా సమాఖ్య భవనంలో ఫీల్డు అసిస్టెంట్లతో ఆయన సమావేశం శనివారం నిర్వహించారు. రికార్డుల్లో ఎటువంటి అవకతవకలు చోటివ్వద్దన్నారు. వచ్చే వారంలో కేంద్ర అధికార బృందం రికార్డులను, పనులను పరిశీలిస్తుందని తెలిపారు. రికార్డుల నిర్వహణలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

'రైల్వే కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తాం'



మాట్లాడుతున్న డాక్టర్ అప్పలరాజు

రైల్వేకాలనీ(పలాస): రైల్వే కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో బూత్‌కమిటీ సమావేశం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. కనీస వసతులు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన తెలిపారు. 10వ వార్డు ఇన్‌చార్జ్ జోగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, కౌన్సిలర్ బోర కృష్ణారావు, డబ్బీరు భవానిశంకర్, సన్యాసి అప్పో, ఇనిస్టిట్యూట్ కార్యదర్శి సిర్ల రాజశేఖర్, జివి.రావు, సిహెచ్.త్రినాధరావు, బతకల పులిరాజుతో పాటు ఆ పార్టీ నాయకులు, రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న అధికారులు

వజ్రపుకొత్తూరు: చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తహసీల్దార్ రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మొక్కలు శనివారం నాటారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మండల స్థాయిలో 10 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొక్కలను ఒక్కొక్కరికి అందించి, వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంఇవో క్రిష్ణప్రసాద్ ఉన్నారు.

'తాగునీటి సమస్యను పరిష్కరిస్తా'

పలాస: మున్సిపాల్టీలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ కోత పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక జగన్నాథ సాగరం స్లంపును ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంటపట్టణాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కొళాయిలకు సరఫరా చేస్తున్న ప్రధాన పైపులు లీకవ్వడంతో వర్షం నీరు చొరబడి బురదగా వస్తున్నాయన్నారు. ఈ సమస్యలను 2 రోజుల్లో పరిష్కామని ఆయన హామీ ఇచ్చారు. తొలుత పారసాంబ, నర్సిపురం గ్రామాల్లో రూ.2లక్షల చొప్పున చేపడుతున్న రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన వెంట కౌన్సిలర్లు సవర రాంబాబు, ఎస్.మోహనరావు, బడగల బల్లయ్య, బల్ల శ్రీను పాల్గొన్నారు.




మంచినీటి స్లంపును పరిశీలిస్తున్న పూర్ణచంద్రరావు

గణపతి మహారాజ్‌కీ జై..

● వాడవాడలా ఘనంగా వినాయకచవితి వేడుకలు

పలాస: వినాయకచవితిని పురస్కరించుకొని శుక్రవారం పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో గణనాథుని ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పర్యావరణానికి అనుగుణంగా అనేక ప్రాంతాల్లో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడం విశేషం. కాశీబుగ్గ సీతారామాలయం కాంప్లెక్స్‌లో లక్ష్మీగణపతి పూజా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12 అడుగుల మట్టి గణపతికి విశేష పూజలు అందుకున్నాడు. 25 కిలోల లడ్డును నిమజ్జనం రోజున వేలం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శ్రీనివాసలాడ్జి జంక్షన్ వద్ద బాలాజీ సైకిల్‌స్టోర్స్ ఆధ్వర్యంలో సిల్వర్ సామగ్రితో తయారు చేసిన గణనాథుడిని చూసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. పలాస కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో, పల్లివీధి, న్యూకాలని, పలాస మెయిన్‌రోడ్డు, కాశీబుగ్గ పెట్రోలుబంక్, రెడ్డికవీధి, బ్రాహ్మణవీధి, నిత్యానందనగర్, రైల్వేమైదానం, నర్సిపురం, తాళభద్ర, జిఎంఆ హౌసింగ్, పద్మనాభపురం కాలనీ, బ్రాహ్మణతర్లాల్లో ప్రత్యేక మండపాల్లో పూజలు చేపట్టారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. శుక్రవారం నుంచి 9 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. రాత్రి పూట సాంస్కృతిక, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న సింహాసనంపై గణనాయకుడు

వజ్రపుకొత్తూరులో..

మండలంలో వినాయక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అక్కుపల్లి, మెట్టూరు, గుణుపల్లి, గరుడభద్ర, ఒంకులూరు, బాతుపురం, బైపల్లి, చినవంక, వజ్రపుకొత్తూరు, నువ్వలరేవు, గుల్లలపాడు, బెండి, నగరంపల్లి, పల్లిసారధి గ్రామాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. స్థానిక బృందావతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం, వినాయకుడు భక్తులను ఆకట్టుకుంది.

మందసలో..

మండలంలో గణనాథుని ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక కొత్తవీధి, బోయివీధి, మందసరోడ్డు, రైల్వేస్టేషన్, కమలాపురంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. మండపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. రాత్రివేళల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పూండిలో...

మండలంలో మంచినీళ్లపేట, హుకుంపేట, కంబాలరాయుడుపేట, కొత్తపేట, దేవునల్తాడ, దిబ్బవానిపేట, అమలపాడు, పెదమురహరిపురం, పాతటెక్కలి, కొమరల్తాడ, సైనూరు, మురిపింటి వానిపేట, కొండవూరు, సీతాపురం గ్రామాల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

హరిపురంలో

మందస పట్టణంతో పాటు హరిపురం, మఖరజోల, బేతాళపురం, బిడిమి, లోహరిబంద, అంబుగాం, సిరిపురం, చీపి, కిల్లోయి, బహాడపల్లిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

డాన్స్ పోటీ విజేతలకు బహుమతులు

ఉద్దానగోపినాథపురం (పూండి): వజ్రపుకొత్తూరు మండలం ఉద్దానగోపినాథపురంలో గణపతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జిల్లా స్థాయి డాన్స్ పోటీలను శ్రీసాయిసహాయక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గోవిందపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర అభివృద్ధి ఛైర్మన్ పి.ఈశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు గోవిందపాపారావు, మండల పరిషత్ విప్ కర్ని రమణ, గ్రామస్థులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం



సిల్వర్ సామగ్రితో...



బాహుబలి-2 తరహాలో



కమలాపురంలో పూజలందుకుంటున్న వినాయకుడు



హరిపురం కూడలిలో సిద్ధివినాయకుడు

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

● టీడీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి క్రిష్ణారావు

సైనివానిపేట(పూండి): ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు ఎంతో అవసరమని టీడీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి డాక్టర్ దున్న క్రిష్ణారావు అన్నారు. మండలం సైనివానిపేటలో జోయ్‌ఫుల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే క్రీడలు అలవర్చుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 27వతేదీ వరకు ఈ పోటీలు కొనసాగుతాయన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామన్నారు. ఈ పోటీల్లో 20 జట్లు పాల్గొన్నాయన్నారు. అనంతరం మొదటిరోజు సైనివానిపేట, కంబాలరాయుడుపేటల మధ్య కబడ్డీ పోటీ జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పంచాయతీ అధ్యక్షుడు నూకల తులసీరావు, బత్తిని భాస్కరరావు, బెజ్జు మోహనరావు, సైనికామరాజు, సైని నారాయణ, సైని రామారావు పాల్గొన్నారు.



కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--అర్జున్‌రెడ్డి

రవిశంకర్--ఫిదా

భాస్కరరామ-జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి

అన్నపూర్ణ-వివేకం

మందస

మహేంద్ర-నేనే రాజు నేనే మంత్రి

నేడు మండల స్థాయి డాన్స్ పోటీలు

పూండి: వజ్రపుకొత్తూరు మండలం హుకుంపేటలో సాయిరామ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 27న మండల స్థాయి డాన్స్ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు అర్జాల వెంకటేశం, మైలపల్లి శంకర్, వంక పాపారావు, అర్జాల జగ్గారావు ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు బహుమతులతో పాటు క్రీడాకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 7093684429, 8179859085 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పర్లాకిమిడిలో భారీ వర్షం

● ఇళ్లలోకి చేరిన వరదనీరు

పర్లాకిమిడి : ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి పట్టణంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా భారీ వర్షం ఉరుములు, మెరుపులతో కుడిన వర్షం పడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. స్థానిక 15,16,10, 6వవార్డుల్లో నీరు ఇళ్లలోకి చొరబడడంతో ప్రజలు అవస్థలపాలయ్యారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో కాలువ నీరంతా రోడ్డుపైకి చేరడంతో మెయిన్ రోడ్డు చిన్నపాటి చెరువను తలపించింది.



ఇంటిలోకి వర్షం నీరు..



రోడ్డుకు అడ్డంగా పడిన గండి...

రోడ్డుకు గండి.. ప్రజల ఇక్కట్లు..

గుమ్మా సమితి జీవ జంక్షన్ వద్ద శుక్రవారం పడిన భారీ వర్షానికి రోడ్డుకు గండి పడింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పాదచారులు నడిచేందుకు వీలుగా రోడ్డుపై బల్లలు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గండిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

గణపతి మహారాజ్‌కీ జై..

● పట్టణంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

పర్లాకిమిడి : వినాయకచవితిని పురస్కరించుకొని శుక్రవారం పర్లాకిమిడి పట్టణంతో పాటు పలు వీధుల్లో గణనాథుని ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పర్యావరణానికి అనుగుణంగా అనేక ప్రాంతాల్లో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేశారు. స్థానిక రావిచెట్టు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఏనుగు తలల మధ్య వినాయక విగ్రహం చూపరులను ఆకట్టుకుంటోంది. దీనిని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పట్టణంలో సుమారు వందకు పైగా మండపాలు ఏర్పాటు చేశారు. భారీగా విద్యుద్దీపాలంకరణ చేశారు.



ఆకట్టుకున్న అరటి వినాయకుడు

పడాల వీధిలో అన్నదానం

రాజకోట సమీపంలోని పడాల వీధిలో వినాయక పూజల సందర్భంగా అన్నదానం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 5వేల మంది భక్తులు పాల్గొనట్టు నిర్వాహకులు తెలిపారు.



ఆకట్టుకుంటున్న రావిచెట్టు జంక్షన్‌లోని ఏనుగుతలల మధ్య వినాయక విగ్రమం



హైస్కూల్ జంక్షన్‌లో వినాయక విగ్రహం

మోసగాళ్లపై కేసులు

● వంశధార నిర్వాసితులకు ప్రత్యేక గ్రీవెన్స్
● డీఎస్పీ సుబ్రహ్మణ్యం

హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లో కొంత మంది నాయకులు ప్యాకేజీలు, నష్టపరిహారాలు ఇప్పిస్తామని తమని మోసం చేస్తారంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 10 మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేఖర్లతో ఆయన శనివారం మాట్లాడారు. కొంత మంది నిర్వాసితులు రహస్యంగా తమకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాంప్రసాద్, సురేష్, గిరి, భాస్కరరావు, పోలినాయుడు, ప్రకాశరావు, శాంతారావు, అప్పన్న, సింహాచలం, శ్రీనులపై కేసు నమోదు చేశామన్నారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేశాక నిజానిజాలు రుజవైతే అరెస్టు చేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఎవరైనా మధ్యవర్తుల మోసానికి గురైతే తమకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రస్తుతం నిర్వాసిత గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొని ఉందన్నారు. ఇటీవల పోలీసులపై దాడికి దిగి రిజర్వాయర్ పనులు అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఘటనలో 28 మందిపై కేసు నమోదు చేశామన్నారు. ఇంకా డ్రోన్ కెమేరా, వీడియోలు పరిశీలించి ఆందోళనకారులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. నిర్వాసితులను రెచ్చగొట్టే విధానంతో ఏ పార్టీ అయినా సభలు ఏర్పాటు చేస్తే కేసులు తప్పవన్నారు. ప్రతి శనివారం నిర్వాసితులకు కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని, తమ సమస్యలు విన్నవించుకోవాలన్నారు. ఈయనతో పాటు సీఐలు ప్రకాశ్, తాతారావు, ఎస్ఐ వెకంటేశ్వరరావు ఉన్నారు



విలేఖర్లతో మాట్లాడుతున్న డీఎస్పీ

అనుమానాస్పదస్థితిలో గిరిజనుడిమృతి

ఇరపాడుగూడ (కొత్తూరు): మండలం ఇరపాడుగూడకు చెందిన సవర తిరుపతిరావు (38) అనుమానాస్పదస్థితిలో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామస్థులు గోప్యంగా ఉంచడంతో అనేక అనుమాలకు తోవిస్తోంది. వివరాల్లోకి వెళితే.. రోడ్డు పక్కన పడి ఉన్న తిరుపతిరావు మృతదేహాన్ని శనివారం సంతకు వెళ్లే కొంతమంది చూసి గ్రామస్థులకు సమాచారం అందించారు. తిరుపతిరావు తలపైన, శరీరంపై గాయాలుండటంతో మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతిరావు భార్య, కుమారుడు స్థానికంగా లేకపోవడంతో గ్రామస్థులు దహనసంస్కరణలు చేశారు. మృతిడి భార్య ఏడాదిన్నరగా ఒడిశాలో తన కన్నవారి ఇంటివద్ద ఉండుటంగా, కుమారుడు వలస వెళ్లిపోయాడు. తిరుపతిరావు మృతికి అక్రమ సంబంధం కారణమై ఉంటుందని గ్రామస్థులు భావిస్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ విజయ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా మృతిపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు.

జలపాతంలో కాలుజారి విద్యార్థికి గాయాలు

మెట్టుగూడ (సీతంపేట రూరల్): మండలం మెట్టుగూడలోని జలపాతం వద్ద ప్రమాదశాత్తు కాలుజారడంతో గిరిజన విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. వారు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సవర మోజేష్ శనివారం తన స్నేహితులతో కలిసి మెట్టుగూడలోని వాటర్‌ఫాల్స్‌ను చూసేందుకు వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో మోజేష్‌కు గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడ్ని స్నేహితులు సీతంపేట సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేసినట్టు వైద్యులు తెలిపారు.

ఆటో బోల్తా... నలుగురికి గాయాలు

జోగుపాడు (కొత్తూరు): మండలం జోగుపాడు వద్ద ఆటో బోల్తాపడిన ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. శనివారం ఇరపాడు నుంచి ఒడిశా రాష్ట్రం కాశీనగరం వైపు వెళ్తున్న ఆటో జోగుపాడు మలుపు వద్ద ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ఘటనలో వరలక్ష్మి, చిన్ని, ప్రఫుల్లాపాణి, అల్లాడ పాణిలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 అంబులెన్స్‌లో కొత్తూరు ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు.

కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి

పెద్దకేసుపురం (హరిపురం): మందస మండలం నారాయణ పురం పంచాయతీ పెద్దకేసుపురం గ్రామానికి చెందిన తోట సింహాద్రి(50) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. రెండేళ్లుగా ఈ వ్యాధికి మందులు వాడినా ఫలితం లేకుండా పోయింది. రెండు నెలులగా డయాలసిస్ అందక పూర్తిగా ఆరోగ్యం క్షిణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావటంతో చేతిలో డబ్బులు లేక, దొరికిన దగ్గర అప్పులు చేసి వైద్యం చేయించినప్పటికీ తన భర్త దక్కలేదని భార్య బోరున విలపిస్తోంది. మృతునికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



తోట సింహాద్రి (ఫైల్‌ఫొటో)

షిరిడి సాయిబాబా ఆలయంలో చోరీ

● స్వామి వారి వెండి మకరతోరణం, 2 హుండీలు అపహరణ

ఆనందపురం(జి.సిగడాం): మండలం ఆనందపురం గ్రామంలో కొలువైన షిరిడిసాయిబాబా ఆలయంలో చోరీ జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు విలేఖర్లతో మాట్లాడారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో పడమర దిక్కునున్న ఇనుప కంచె దాటి ఆలయంలో ప్రవేశించి స్వామి వారి వెండి మఖరతోరణం, 2 హుండీలను చోరీకి గురైనట్టు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇందులో జి.సిగడాం ఏఎస్ఐ అల్లు లక్ష్మనాయుడు, రాజాం సీఐ వీరకుమార్‌తో పాటు శ్రీకాకుళం క్లూస్‌టీం, డీఎస్పీ వేణుగోపాలరావు, ఏఎస్ఐ కృష్ణ, కానిస్టేబుల్స్ కేటీ రాజు, తారక్‌లు ఉన్నారు. సమీపం పొలంలో వదిలేసిన హుండీ తీసుకొచ్చి పోలీసులు నిశితంగా పరిశీలించారు.



హుండీని పరిశీలిస్తున్న క్లూస్‌టీం

హరశ్రీరాములుకు అభినందన

ఎంవీపీ కాలనీ: ఐఐటీ శ్రీకాకుళం సంచాలకునిగా నియమితులైన ఆచార్య హరశ్రీరాములును ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు శనివారం అభినందించారు. ఐఐటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని సూచించారు.



హరశ్రీరాములును సత్కరిస్తున్న వీసీ

ఆంధ్రజ్యోతి ఆదివారం క్లాసిఫైడ్స్

Available Categories List

AUTOMOTIVE | HOME NEEDS
BUSINESS SERVICES | PROFESSIONAL SERVICES
BUILDING & CONSSTRUCTION | PEOPLE CARE
BEUTY & PERSONAL CARE | REAL ESTATE
COMPUTERS | TO-LET
CELL POINTS | TOURS &TRAVELS
EDUCATION | JOBS
HEALTH CARE | COLOUR CLASSIFIEDS & MORE

AGRICULTURE



శ్రీరామకృష్ణ ఇంజనీరింగ్, చౌక్‌బజార్, శ్రీకాకుళం. మావద్ద టెక్స్‌మో,ఆక్వాటెక్స్ పంపుసెట్‌లు రక్షా CPUC,UPVC పైపులు,ఆక్వాటెక్ వాటర్ ట్యాంకులు లభించును మీ పేర్ల సూర్యనారాయణ (రవి), 9246631400.
AJS-345123

రైతుమిత్ర, ప్రో॥ దోని కొండలరావు(బుజ్జి), బన్నువాడ వెళ్లేదారి టెక్కలి, మావద్ద ఎరువులు,పురుగు మందులు,విత్తనములు, స్ప్రేయర్స్, చెదల మందులు హోల్‌సేల్‌గా అమ్మబడును. సెల్:9440564232
AJS-

BUILDING MATERIALS




వెంకటపద్మ ఎంటర్‌ప్రైజెస్, చౌక్‌బజార్, శ్రీకాకుళం. మా వద్ద సిమెంట్, ఐరన్, బిర్లా వైట్, సిమెంట్ రేకులు హోల్‌సేల్ ధరలకే లభించును. 9440195080.
AJS-345124

మహేంద్ర స్టీల్ ఇండస్ట్రీస్, అన్ని రకముల S.S.పైపులు, TATA Steel Pipes తదితర సామాగ్రి సరసమైన ధరకే లభించును. రుప్ప చిన్న, సెల్: 9440001941, 9392119000.
AJS-345077

MARBLE & TILES

శ్రీ వినాయక టైల్‌మార్ట్, మావద్ద అన్ని కంపెనీల టైల్స్, మరియు శానిటరీ ఐటెమ్స్ అతి తక్కువ ధరలకే లభించును. ఫరీద్‌పేట గ్రామం, కొయిరాల జంక్షన్, దుర్గగుడి ప్రక్కన, ఎన్.హెచ్-5 రోడ్, శ్రీకాకుళం. ఫోన్: 9177705282, 9704715798.
AJS-305816

BUSINESS SERVICESS



పాన్‌కార్డ్ @ 120/- బ్యాంకు లావాదేవీలు, భూమి మరియు వాహనాల రిజిస్ట్రేషన్, ఉద్యోగ నిమిత్తం, ఆదాయ పన్ను చెల్లింపులు తదితర లావాదేవీలు కొరకు సంప్రదించండి... ప్రవీణ్ అసోసియేట్స్, కె.టి.రోడ్, పలాస. సెల్: 9989951999, 7842938938.
AJS-360611


శ్రీ సూర్య మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ మా సొసైటి నందు రోజు వారి, నెలవారి,ఫిక్స్‌డ్ డిపోజిట్ మరియు నెలవారి వడ్డీ పొందే పథకాలు కలవు. శ్రీ సూర్య మేక్స్ లిమిటెడ్, నరసన్నపేట (శ్రీదేవి థియేటర్ దరి) సొసైటీనందు షేర్లు తీసుకున్నవారికి లాభాలు పంచడం సదుపాయం మరియు ఋణ సౌకర్యం కలదు.సెల్: 9154322733, 7659054394
AJS-360699

CLOTH STORES



అంధవరపు సత్యనారాయణ సన్, నెహ్రూరోడ్, శ్రీకాకుళం. మా వద్ద ఉప్పాడ, కంచి, ఫ్యాన్సీ, చేనేత చీరలు మరియు సూటింగ్ & షర్టింగ్స్ లభించును. సెల్: 9390016937.
AJS-345078

EDUCATION



నవ్యమైన బోధన... నాణ్యమైన విద్య... అమ్మఒడి ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, రిజిష్టర్డ్ నెం. 412/2006, రోటరీనగర్, ఆర్.టి.సి.కాంప్లెక్స్ దగ్గర, టెక్కలి.
AJS-305894

రాజాం **"విజేత"** C/o సత్యడిగ్రీ కాలేజ్,రాజాం DSc-Long టర్మ్ బ్యాచ్ 01-01-2017 ఉ॥ 9గం॥లకు పంచాయితీ సెక్రటరీస్ నూతన బ్యాచ్ 01-01-2017 ఉ॥9గం॥ ప్రా॥ VRO,VRA, పాలిటెక్నిక్, APRJC,కానిస్టేబుల్స్ శిక్షణాసంస్థ. సెల్‌నెం.9948869900
AJS-360260

PLAY SCHOOL

మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకై... సంవత్సరం ఎనిమిది నెల వయస్సు గల పసిపిల్లలకు ఆట పాటలతో లాలించి విద్యాబుద్ధులు నేర్పబడును. మీ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు ఇదొక చక్కటి పునాది... లవ్‌లీ కిడ్స్ ప్రీ స్కూల్, పి.ఎం.ఆర్.కాంప్లెక్స్, కె.టి.రోడ్, కాశీబుగ్గ, సెల్: 7386623343, 8790085670
AJS-360606

HINDI TUTION

హారిక హిందీ విద్యాలయం... హిందీ విద్వాన్, భూషణ్, విశారద పరీక్షల కొరకు సంప్రదించండి. ఎంతోమంది విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌ను అందించిన సంస్థ. రోటరీనగర్, కాశీబుగ్గ. సెల్: 9553868818
AJS-360607

COACHING CENTER


జగన్ కోచింగ్ సెంటర్-కాశీబుగ్గ 10వ తరగతి అర్హతతో SSC కానిస్టేబుల్స్,RRB, బ్యాంక్స్ etc ఉద్యోగాల శిక్షణకు క్లాసులు ప్రారంభమైనవి. హాస్టల్ వసతి కలదు. సెల్: 9866596316, 8886098976
AJS-360608

MAGAZINES SHOP

రాజా పాన్‌షాప్, నెహ్రూరోడ్, శ్రీకాకుళం. బ్యాంక్,రైల్వే,SSC మరియు EAMCET,NEET,IIT అన్ని పోటీ పరిక్షలకు మ్యాగ్జైన్స్ అమ్మకమునకు కలదు.సంప్ర॥: 8500324114
AJS-345131

Qua: **ఇంటర్** 35% Any Category, Fee: 15000/- Per year, Kadapa, A.P. Cont. : 7673998888, 8008458245
AJC-397285

HOTELS



హోటల్ రాయల్‌వింగ్స్ & న్యూ రిలాక్స్ ఇన్, వెజ్ & నాన్‌వెజ్ రెస్టారెంట్. రామలక్ష్మణ జంక్షన్ దగ్గర, శ్రీకాకుళం. మా వద్ద రుచికరమైన వంటలు లభించును. మరియు కేటరింగ్ సదుపాయం కలదు. సెల్: 9440105589
AJS-305817

ఆకాంక్ష హోటల్ & క్రీపాయింట్, కాస్మోపాలిటన్ క్లబ్ ప్రక్కన, కిన్నెర థియేటర్ రోడ్డు పాత బస్టాండ్, శ్రీకాకుళం. మా వద్ద రుచికరమైన వంటలు లభించును. మరియు కేటరింగ్ సదుపాయం కలదు. సెల్: 9912999556.
AJS-345080

శ్రీ విజయలక్ష్మి ఫ్యామిలీ రెస్టారెంట్.. మా వద్ద రుచి, శుచికరమైన శాఖాహార, మాంసాహార పదార్ధములు లభించును. రామతీర్థం రోడ్, రణస్థలం. సెల్: 9963656662.
AJS-305819

HOME NEEDS



PROVISIONS

SVR DEPARTMENTAL STORES మావద్ద మీ గృహ అవసరాలకు మరియు శుభకార్యములకు కావలసిన నాణ్యమైన కిరాణా సరుకులు, జనరల్ స్టోర్స్ సరసమైన ధరలకు లభించును. విశాఖ డైరి ప్రక్కన, బజారువీధి,నరసన్నపేట.
AJS-360413


GREETINGS



గాయత్రి ప్రైవేట్ ఐ.టి.ఐ. అడ్మిషన్లు ప్రారంభమైనవి. సీట్లు పరిమితం.మేనేజ్‌మెంట్ & స్టాఫ్. గాయత్రి ప్రైవేట్ ఐటిఐ, శ్రీకాకుళం. ఫోన్: 9440828366,9440321654
AJS-360412

కె.నారాయణరావు, ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, పూతికవలస, సీతంపేట మండలం. విద్యార్థినీ,విద్యార్థులకు ఇవియే వినాయక చవితి శుభాకాంక్షలు...
AJS-360652

HEALTH



పచ్చకామెర్లకు మందు... దీర్ఘకాలిక ప్రాణాంతకమైన పచ్చకామెర్లు వ్యాధి నివారణకు పసరమందు ఇవ్వబడును. అపర్ణ దంతం నర్సింగ్ హోం, దంతంవీధి, కాశీబుగ్గ, సెల్: 9505141980
AJS-360609

డా॥ కమల్ విలేకర్స్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఇచ్చట డాక్టర్ ఎన్.టి.ఆర్.వైద్యసేవ, ఇ.హెచ్.ఎస్., డబ్ల్యు.జె.హెచ్.ఎస్. సేవలు ఉచితంగా అందించబడును. చిన్నబజార్, శ్రీకాకుళం. ఫోన్: 08942-222955.
AJS-305818

సుమిత్రా డాక్టర్స్ ప్లాజా, టెక్కలి,గైనిక్, జనరల్,ఆర్థో,న్యూరో,స్కిన్,ENT డెంటల్ డాక్టర్స్ అందుబాటులో ఉందురు.08945-245066, సెల్: 8886347965.
AJS-305895

HOMEO

వివేకానంద కంప్యూటరైజ్డ్ హోమియో క్లినిక్. ఆస్థమా, బి.పి., షుగర్, ఆర్థరైటిస్, స్పాండిలైటిస్, స్త్రీల సమస్యలు, సంప్ర॥: డాక్టర్ కె.వివేకానంద, కొన్నావీధి, పి.ఎస్.ఎన్.ఎం. స్కూల్ ఎదురుగా, శ్రీకాకుళం. వి.ఎన్.రాజా కాంప్లెక్స్, ఆమదాలవలస. 9293763613
AJS-345132

JEWELLERY



ఆనందసాయి జ్యూయలర్స్, మావద్ద అన్ని రకముల బంగారు, వెండి ఆభరణములు లభించును. కిల్లాన కాంప్లెక్స్, పెట్రోమాక్స్‌వీధి, శ్రీకాకుళం. ఫోన్: 08942-227345. ప్రొ: కిల్లాన తిరుమలరావు.
AJS-305815

శ్రీ కృష్ణా గోల్డ్ 91.6 కెడిఎం బంగారు ఆభరణములు, వెండి మరియు జాతిరాళ్లు మా ప్రత్యేకత. పెట్రోమ్యాక్స్‌వీధి, శ్రీకాకుళం. మీ... సతీష్, సెల్: 99086 96372.
AJS-345079

REAL ESTATES



సత్యసాయి కనస్ట్రక్షన్స్, న్యూకాలనీ,నియర్ డైమాండ్‌పార్క్ B.M.P.S., మేడపైన SKLM. Satyanarayana.B., B.Tech Civil, B.L., Regd. కాంట్రాక్టర్ & కన్సల్టెంగ్ ఇంజనీర్ Building Plans,Approvals,Estimations 9849017375
AJS-345136

సాయిలోటస్ గార్డెన్స్, శ్రీకాకుళం. మా వద్ద అతి తక్కువ ధరలకే ప్లాట్స్ ఇన్‌స్టాల్‌మెంట్ బేసిస్‌లో లభించును. మరియు ప్రముఖ ప్రాంతాల్లో సరసమైన ధరలకు వాస్తుకు అనుకూలమైన స్థలాలు విక్రయించబడును. 8500487169
AJS-305820

ప్రకృతి ఎవెన్యూస్ వారి పైడిభీమవరం నందు బ్రహ్మపుత్ర మెగా వెంచర్‌లో (ఉడా ఎల్.పి.నెం: 126/2016) ప్లాట్లు తక్షణం రిజిస్ట్రేషన్ కలవు. మరియు ఇన్‌స్టాల్‌మెంట్స్ సౌకర్యం కలదు. కాంటాక్ట్: 7842585555.
AJS-305821

FLAT FOR SALE


శ్రీకాకుళం ఎన్.హెచ్-5 సాయి డెంటల్ కాలేజ్ ప్రక్కన, హైటెక్ ప్యారడైజ్ నందు ఉడా అప్రూవల్‌తో (1బి.ఆర్.- 7,82,000), (2బి.ఆర్. 10,88,000) ఫ్లాట్ అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ కలదు. 9959612342, 9848594947
AJS-345135

VIDEO & PHOTOGRAPHY



ప్రశాంత్ ఫోటో లామినేషన్.. ఫోటో ఫ్రేమింగ్ & లామినేషన్ ఫ్లెక్సీలు, ఫోటో వీడియోస్, శుభలేఖలు, ఫోటో ఆల్బమ్స్, హైపో లభించును. కె.టి.రోడ్, ఆంధ్రాబ్యాంకు జంక్షన్, కాశీబుగ్గ. సెల్: 9951155822, 8341171038
AJS-360610


WEDDING NEEDS



FUNCTION HALL

శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫంక్షన్‌హాల్ మీ వివాహాది శుభకార్యాలకు శ్రీకాకుళంలో అతిపెద్ద అనువైన ఎ/సి ఫంక్షన్‌హాల్. కిమ్స్ ఆసుపత్రి ఎదురుగా, న్యూ బ్రిడ్జి రోడ్, శ్రీకాకుళం. 9440196550.
AJS-345129

WANTED



విదేశాల్లో పని చేయుటకు వెల్డర్స్ & ఫిట్టర్స్ ,రిగ్గర్స్, హెల్పర్స్,మేషన్స్,కార్పెంటర్స్ మరియు హై కేటగిరి పనిచేయుటకు యువకులను లైసెన్స్‌లు ఉన్న ఆఫీసులు ద్వారా పంపించబడును. శ్రీ అయ్యప్ప కన్సల్టెన్సీ, ప్రొ॥ రంగాల పుణ్యవాసులు,ఇచ్ఛాపురం(అరకభద్ర)సెల్:9704958604
AJS-360557

శ్రీ పంచముఖ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నందు వెల్డింగ్ & ఫిట్టింగ్ నేర్పించి గవర్నమెంట్ వారిచే గుర్తింపు పొందిన మేన్‌పవర్ ఆఫీస్ ద్వారాగా పనిచేయుటకు విదేశాలకు పంపించబడును. కె.బాలరాజు. సెల్: 9848609561,08947-321555. ఇచ్ఛాపురం
AJS-360564

ప్రముఖ సూర్య Govt సంస్థ నందు పనిచేయుటకు (కన్స్యూమర్ ప్రొడక్ట్స్) 7th, 10th, ITI చదివిన యువతీ/ యువకులు కావలెను. Age: 18 to 26 సం॥రాలు, జీతం: 5 వేలు to 25 వేలు, నోఫీజు, రూంఫ్రీ. సెల్: 8008729742
AJD:382440

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

పాతికేళ్ల బంధానికి తెర

- ఏఎన్‌ఎల్ స్థానంలో ఆర్టీసీ పార్శిల్ సేవలు
- ప్రతి మండలంలో పార్శిల్ కేంద్రం ఏర్పాటు
- కళాసీల ఉపాధికి ధోకా లేదు: ఆర్టీసీ

(శ్రీకాకుళం సిటీ)



ఏపీఎస్ ఆర్టీసీలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఏఎన్‌ఎల్ స్థానం లో ఆర్టీసీ పార్శిల్ సేవలు జిల్లా వ్యాప్తంగా ఐదు డిపోల్లో ప్రారంభమయ్యాయి. ఈ సేవలను ఆర్టీసీ అత్యాధునికమైన పరిజ్ఞానంతో అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడికైనా సామగ్రిని తరలించేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ నష్టాల బాటలో నడుస్తుండడంతో పార్శిల్ ద్వారా సంస్థను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో దీన్ని అమలు చేస్తున్నారు. దీంతో ఏఎన్‌ఎల్‌తో ఆర్టీసీకి ఉన్న 25ఏళ్ల బంధం తెగిపోయినట్టయింది. ఈ నెల 26తో ఏఎన్‌ఎల్ కాంట్రాక్ట్ ముగిసిపోవడంతో పార్శిల్ సేవలను ఆర్టీసీ నేరుగా అందించనుంది.

సరికొత్త రీతిలో...

ఇప్పటివరకూ ఏఎన్‌ఎల్ అందించిన సేవలకు భిన్నంగా సేవలు అందించేందుకు ఆర్టీసీ సమాయత్తమవుతోంది. వినియోగదారుడు వస్తువులను ఇచ్చిన తర్వాత సంబంధిత మొబైల్‌కు మెసేజ్ (సంక్షిప్త సమాచారం) వస్తుంది. వస్తువులు గమ్యస్థానం చేరిన తర్వాత కూడా మెసేజ్ వస్తుంది. ప్రస్తుతానికి పార్శిల్ సేవలు జిల్లాలోని ఆర్టీసీ డిపో కేంద్రాలు, మరికొన్ని ఆర్టీసీ కాంప్లెక్స్‌లలో మాత్రమే అందుబాటులో ఉండగా భవిష్యత్తులో అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసేందుకు సమాయత్తమవుతోంది. ఆయా మండల కేంద్రాల్లో ఆర్టీసీకి కేవలం రూ.5వేలు డిపాజిట్ చెల్లించి ప్రయివేటు వ్యక్తులు పార్శిల్ కేంద్రాన్ని ఏర్పాటుచేసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. కొరియర్ సర్వీసులు కూడా ఇకపై ఆర్టీసీయే స్వయంగా నిర్వహించనుంది. ఇదిలా ఉండగా ఆర్టీసీలో పనిచేస్తున్న కళాసీ (హమాలీలు)ల్లో ఈ కొత్త పరిణామంతో కొంత అయోమయం నెలకొంది. కానీ కళాసీల ఉపాధికి ఏ మాత్రం ధోకా ఉండదని, వారు ఎప్పటి మాదిరిగానే తమ విధులు నిర్వర్తించుకోవచ్చునని ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కుప్పిలి శ్రీనివాసరావు 'ఆంధ్రజ్యోతి' వద్ద స్పష్టం చేశారు. ఆర్టీసీ పార్శిల్ సేవలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

కేజీబీవీ బాలికలకు విషజ్వరాలు

గంగివలస: మండలంలోని గంగివలస కేజీబీవీ విద్యార్థినులు విషజ్వరాలతో మంచంపట్టారు. వైద్యసిబ్బంది చికిత్సలు అందిస్తున్నా జ్వరాలు తగ్గుముఖం పట్టడంలేదు. చికిత్స కోసం శనివారం పోలాకి ప్రాథమిక కేంద్రానికి వచ్చిన ఓ బాలిక సొమ్మసిల్లిపోయింది. దీంతో వైద్యసిబ్బంది అప్రమత్తమై మెరుగైన చికిత్స అందచేశారు. దీనిపై ఎస్‌వో సూర్యకళ వివరణ కోరగా.. కొంతమంది బాలికలు విషజ్వరాలతో బాధపడుతున్న మాట వాస్తమేనని ఆమె తెలిపారు. ఆరోగ్య సిబ్బంది శనివారం పాఠశాలకు వెళ్లి తనిఖీలు చేశారన్నారు. విద్యార్థినుల రక్తపూతలు సేకరించారన్నారు. సుమారు 12 మంది బాలికలు అస్వస్థతకు గురైనట్టు వైద్యాధికారి చెప్పారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని... విశ్రాంతి తీసుకుంటే జ్వరం వేగంగా తగ్గిపోతుందన్నారు.

యథేచ్ఛగా కలప అక్రమ రవాణా



శుక్రవారం పచ్చగా కనిపించిన మామిడి చెట్టు
శనివారం నాటికి కనుమరుగైన దృశ్యం

సీతంపేట రూరల్: ఏజెన్సీ ప్రాంతంలో అటవీశాఖ కను సన్నల్లో కలప పెద్ద ఎత్తున అక్రమ రవాణా సాగుతోంది. రాజాంకు చెందిన కొంత మంది కలప వ్యాపారులు, సీతంపేటకు చెందిన కలప వ్యాపారులతో కుమ్మక్కై యథేచ్ఛగా కలప అక్రమ రవాణా సాగిస్తున్నారు. ఏజెన్సీలో విరివిగా లభ్యమయ్యే మామిడి, టేకు, గుగ్గిలం వంటి విలువైన చెట్లను నరికి కలపను ట్రాక్టర్‌లపై తరలిస్తున్నా, అటవీశాఖ అధికారులు పట్టించు కోవడం లేదు. కంబగూడ వద్ద శుక్రవారం పచ్చగా కనిపించిన మామిడి చెట్టు అక్రమ కలప వ్యాపారుల కంట పడడంతో శనివారం నాటికి ఈ చెట్టు మాయమయ్యింది. ఇదే తరహా చెట్లు పెద్ద ఎత్తున నేలకూల్చేస్తున్నా మామూళ్ల మత్తులో మునిగిన అటవీశాఖ సిబ్బంది చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు.



శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి..

గ్రీన్‌సిగ్నల్

- పురపాలక సంఘాలకు తీరనున్న సిబ్బంది కొరత
- రాత పరీక్ష ఆధారంగా ఎంపిక
- జీవో జారీ చేసిన ప్రభుత్వం

(శ్రీకాకుళం సిటీ)

జిల్లాలోని నగర పాలక సంస్థతో పాటు పురపాలక సంఘాలకు సిబ్బంది కొరత కొంతమేర తీరనుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఆరు మున్సిపాలిటీలకు సిబ్బందిని కేటాయించే అవకాశం ఉంది. అయితే వారిని రాత పరీక్ష ఆధారంగా ఎంపిక చేయనున్నారు.

శ్రీకాకుళం నగర పాలక సంస్థతో పాటు ఆమదాలవలస, ఇచ్ఛాపురం, పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘాలు, రాజాం, పాలకొండ నగర పంచాయతీలో తగినంత సిబ్బంది లేరు. ఉన్న ఉద్యోగులు రెట్టింపు విధులను నిర్వర్తిస్తూ ఉండడం వల్ల ఎన్నో పరిపాలనాపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. వీటికి చెక్ చెప్పేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

భర్తీ చేసేది వీరినే....

మున్సిపాలిటీల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంటెంట్లు, సిస్టమ్ సీనియర్ స్టెనోగ్రాఫర్లు, సిస్టమ్ మేనేజర్లు, సిస్టమ్ అసిస్టెంట్లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో మొదటి ఐదు కేటగిరీలకు నెలకు రూ.15 వేలు, సీనియర్ స్టెనోగ్రాఫర్‌కు రూ.17,500, సిస్టమ్ అసిస్టెంట్‌కు రూ.12 వేలు వేతనంగా ఇవ్వనున్నారు. వీరి ఎంపికకు త్వరలో రాతపరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్ పద్ధతిన ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఇదే విషయమై పురపాలక పరిపాలన శాఖ విశాఖపట్నం ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు (ఆర్‌జేడీ) కె.సురేష్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ... పురపాలక సంఘాల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకంపై ప్రభుత్వం జీవో జారీచేసిందని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పురపాలక సంఘాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో మున్సిపాలిటీల్లో సిబ్బందిని నియమించుకోవచ్చని సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రెండు రోజుల కిందట ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జీవో 591 విడుదల చేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో ఉన్న 110 మున్సిపాలిటీల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 852 పోస్టులు భర్తీ చేసేందుకు నిర్ణయించారు. ఈ క్రమంలోనే జిల్లాలోని ఆరు మున్సిపా లిటీల్లో కొన్ని ముఖ్య ఖాళీలను నియమిం చే వెసులుబాటు కలిగింది. శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులకు నియమించే వరకూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో పరిపాలన కొనసాగించాలని తీసుకున్న నిర్ణయం మున్సిపాలిటీలకు కొంత ఉపశమనం కలిగించే విషయమే.

● కొంత ఉపశమనం

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల జిల్లాలోని కొత్త పురపాలికలకు ప్రయోజనం కలిగించే అవకాశాలు పుష్కలం. ముఖ్యంగా శ్రీకాకుళం పురపాలక సంఘాన్ని నగర పాలక సంస్థగా స్థాయి పెంచిన తర్వాత ఉన్న పోస్టులను సర్దుబాటు చేసి, కొందరు అధికారులను మాత్రమే అదనంగా నియమించారు. కానీ అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించలేదు. 2013లో నగర పంచాయతీగా స్థాయి పెరిగిన పాలకొండను కూడా సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. 2005లో నగర పంచాయతీగా స్థాయి పెరిగి న్యాయపరమైన చిక్కులతో ఎన్నికలకు నోచుకోని రాజాం పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఆమదాలవలస, ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘాల్లోనూ సిబ్బంది పూర్తిస్థాయిలో లేక పరిపాలనాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పూర్తిస్థాయిలో కాకపోయినా కొన్ని ముఖ్య అవసరాలు తీర్చేలా పురపాలికల్లో నియామకాలు జరపనున్నారు.


ఎచ్చెర్లలో గణనాథులు


శ్రీకాకుళంలో వివిధ రూపాల్లో గణపతులు


పోలీస్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పూజల్లో అడిషనల్ ఎస్పీ షరీనా బేగమ్

పాహిమాం గణనాథా..

- జిల్లావ్యాప్తంగా ఉత్సాహంగా వినాయక చవితి ఉత్సవాలు
- వివిధ రూపాల్లో కొలువుదీరిన బొజ్జ గణపయ్య
- ఆకట్టుకున్న భారీ సెట్టింగులు
- దర్శనానికి బారులుదీరిన భక్తులు

కలెక్టరేట్: జిల్లావాసులు శుక్రవారం వినాయక చవితిని ఘనంగా జరుపుకున్నారు. మట్టితో వినూత్నంగా తయారుచేసిన గణనాథుడి ప్రతిమలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఉండ్రాళ్లు, లడ్డూలను స్వామికి నైవైద్యంగా పెట్టి .. తమ కోర్కెలు తీర్చాలని బొజ్జ గణపతిని వేడుకున్నారు. వినాయక ఉత్సవాల్లో చిన్నా, పెద్దా అంతా భాగస్వాములై.. జైజై గణేశా అంటూ సందడి చేశారు. ఇక శ్రీకాకుళంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలు ప్రజలకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రధానంగా రైతుబజార్ వద్ద ఏర్పాటుచేసిన బాహుబలి సిద్ధివినాయక విగ్రహం చూపరులను కట్టిపడేసింది. జీటీరోడ్డు, చిన్నబజార్, విజయగణపతి ఆలయం, జిల్లాపరిషత్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గణనాథుడి విగ్రహాలు, రైతుబజార్ వద్ద విద్యుత్‌కాంతులు, భారీ సెట్టింగులు, మండపాలు అందర్నీ ఆకర్షించాయి. మొత్తమ్మీద జిల్లాలో నవరాత్రుల సందడి ప్రారంభమైంది.




సిక్కోలులో ఇలా..


శ్రీకాకుళం జామితోటలో..



ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు


జలుమూరులో పూజలు చేస్తున్న దృశ్యం


నరసన్నపేటలో..


వినాయక చవితి పూజలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు


సోంపేటలో వినూత్నంగా...


సిక్కోలులో...


టెక్కలిలో వినూత్నంగా ఏర్పాటు చేసిన వినాయకులు


టెక్కలిలో..


శ్రీకాకుళంలో...

ఆధ్యాత్మిక చింతన పెంపొందించాలి

- మంత్రి అచ్చెన్నాయుడు

నిమ్మాడ (కోటబొమ్మాళి) : గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం నిమ్మాడలోని స్వగృహంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు పచ్చనిపంటలతో సుభిక్షంగా ఉండాలంటే ఆధ్యాత్మికం దిశగా పయనించాలన్నారు. వీధికో విగ్రహం, కులానికో విగ్రహం చొప్పున కాకుండా గ్రామమంతా కలిసికట్టుగా పూజలు చేసే పరిస్థితులు రావాలన్నారు. ఆచారాలు, బాంధవ్యాలు కొనసాగిస్తూ.. అందరూ ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజల్లో ఆయన సతీమణి విజయమాధవి తదితరులు ఉన్నారు.


సిక్కోలులో ఆదిత్యుడి రూపంలో..


ఎల్ఎన్‌పేటలో 45 అడుగుల గణనాథుడు


లావేరు: తామాడలో వరసిద్ధి గణపతి


ఏలాం జంక్షన్‌లో 15 అడుగుల విగ్రహం


పాలకొండలో...


రాజాంలో భారీ విగ్రహం


సారవకోటలో...




కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలకు హాజరైన వారినుద్దేశించి మాట్లాడుతున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు. చిత్రంలో 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

మన సంస్కృతిలో భాగం కన్యాశుల్కం

మహాకవి గురజాడను స్మరించిన సాహితీలోకం

విశాఖలో ఘనంగా ప్రారంభమైన 'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు'

విశాఖపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నూటపాతికేళ్లు గడిచినా తరగని ఆదరణ ఆ నాటకం సొంతం. తెలుగువారి నరనరాల్లో జీర్ణించుకున్న 'కన్యాశుల్కం' తెలుగు సంస్కృతిలో ఓ భాగం అయిపోయింది. దీనికి ఓ చారిత్రక గౌరవాన్ని కల్పిస్తూ ఏపీ భాషా, సాంస్కృతిక శాఖ, మొజాయిక్ సాహిత్య సంస్థ సంయుక్తంగా 'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను' శనివారం విశాఖలోని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ హాల్‌లో ఘనంగా ప్రారంభించారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు గురజాడ గొప్పతనాన్ని.. ఆయన సాహిత్య విలువలను ప్రస్తావిస్తుంటే.. తెలుగువాడిగా పుట్టినందుకు గర్వపడుతున్నాననే భావం అనేకమంది సభికుల్లో ప్రస్ఫుటించింది. భావితరాలను, నేటి సమాజాన్ని 125 ఏళ్ల కిందటే ఆవిష్కరించిన ఆయన మేధస్సును ప్రతిఒక్కరూ కొనియాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా పలు సదస్సులు నిర్వహించారు.

తొలిరోజు ప్రారంభ సభను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు గురజాడకు పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాస్తవికత కంటే లోతైన భావం కన్యాశుల్కంలో ఉందన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో పలువురు రచయితలు కన్యాశుల్కం గురించి తమ స్పందనలు తెలియజేశారు.

దూరదర్శన్‌లో ప్రసారం కావాలి

-చాగంటి తులసి, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత



ప్రజల బతుకుని... ప్రజల కోసం రాసిన నాటకం అది. ఆ పాత్రలు మనవే కాబట్టి 'నిన్ను నువ్వు చూసుకో..' అంటుంటాయి. ప్రజాస్వామికంగా అప్పటినుంచి మనం మారకపోవడం వల్లే నేటికీ అంతటి ప్రభావం చూపగలుగుతోంది ఈ నాటకం. గురజాడ వంటి మహానుభావుడిని జాతీయ రచయితగా నిలబెట్టలేకపోవడం దురదృష్టకరం. ఈ నాటకాన్ని హిందీలో విస్తృతం చేయాలి. ఆ బాధ్యత ఇక్కడకు వచ్చిన రచయితలపై వుంది. అక్కడి సాధారణ ప్రజలకు చేరువ చేయడం లక్ష్యం కావాలి. ప్రేమ్‌చంద్ పరిశోధన కేంద్రాన్ని ఆయన ఊళ్లోనే పెట్టారు. ఇక్కడా పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. దూరదర్శన్‌లో కన్యాశుల్కం నాటకాన్ని హిందీలో ప్రసారం చేయగలిగితే నాకంటే.. ఆనందించే వ్యక్తి మరొకరు వుండరు. అప్పుడు ఆయన కోసం మనం చేస్తున్న కృషికి ఫలితం దక్కినట్టు అవుతుంది. అధ్యయన కేంద్రానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి.

తులనాత్మక పరిశోధన పత్రాలు



ఆచార్య మృణాళిని

ఈ సదస్సులో భాగంగా తులనాత్మక పరిశోధన పత్రాలను పలువురు ప్రవేశపెట్టారు. ఆచార్య మృణాళిని 'పలుకులు పోకడలు' అనే అంశంపై ప్రసంగించారు. గురజాడ రచనలు జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకునేలా ఇప్పటికే కేంద్ర సాహిత్య అకాడమీ దృష్టికి తీసుకువెళ్లినట్టు పేర్కొన్నారు. ఆయన రచనలతో కూడిన 400 పేజీల పుస్తకానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఒక పాత్ర మాట్లాడుతుంటే ఏం వుంటాయో.. వాటి గురించి ఆమె అందరినీ ఆకట్టుకునేలా వివరించారు. అదేవిధంగా కొయిలాడ బాబు గురజాడ గొప్పతనాన్ని సభకు వివరించారు. ఒరియా-తెలుగు తులనాత్మక పత్రాన్ని అనిమేశ్ మహాపాత్ర ప్రవేశపెట్టి సభలో వినిపించారు. మరో రచయిత పేరి రవికుమార్ సంస్కృతాంధ్ర సూక్తి మూలాలపై చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. నాటకంలోని సూక్తుల మూలాలను వివరించిన తీరు సభికుల మన్ననలు అందుకుంది. వీటిన్నింటినీ తప్పకుండా అచ్చు వేయించాలని రచయితలు కోరారు.

ఊటబావిలాంటిది..



ఈ కార్యక్రమం ఓ చారిత్రక అవసరం. కన్యాశుల్కం చరిత్రలో... తెలుగు సంస్కృతిలో ఓ భాగమైపోయింది. ఆయన భాష నేటికీ పలుకుతున్నారు. ఇన్నేళ్లైనా గురజాడ రచించిన నాటకం సజీవంగా వుం దంటే.. ఆయన రచనలోని గొప్పతనాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన సృష్టించిన పాత్రలు, డైలాగులు నేటికీ సమాజాన్ని ప్రభావితం చేస్తూనే వున్నాయి. కథ అడ్డం తిరిగింది, తాంబూలాలు ఇచ్చేశాం.. తన్నుక చావండి.. వంటివి నిరంతరం వినిపిస్తూనే వున్నాయి. అగ్రహార జీవితాకు ప్రతీకగా కన్యాశుల్కం వుంటుంది. అదొక ఊటబావి లాంటిది. ఎంత వెతికినా ఇంకా కొత్త అర్థాలు, భావాలు స్ఫురిస్తూనే వుంటాయి.

-ఎల్‌ఆర్ స్వామి, సాహితీవేత్త

వందశాతం లక్ష్యాన్ని సాధించారు



తన రచనల ద్వారా అనుకున్న లక్ష్యాన్ని నూరు శాతం పొందగలిగిన మహా రచయిత గురజాడ అప్పారావు. అందరిలాగే ఆయన రచనలు నన్నెంతగానో ప్రభావితం చేశాయి. ఒకముక్కలో చెప్పాలంటే ఆయన రచనలకు ప్రభావితం కానివారుండరు. కన్యాశుల్కం ఎందుకు రాయాల్సి వచ్చిందనే ప్రశ్న వెదుక్కుంటూ వెళ్లిన నాకు ముందు మాటలో దాని అర్థం దొరికింది.

ఐదేళ్ల లోపు, పుట్టని పిల్లలకు సైతం కన్యాశుల్కం కింద లెక్కకట్టిన వైనం వల్ల ఆ దురాచారాన్ని పారద్రోలేందుకు నడుం బిగించారనిపించింది. అలాగే వ్యవహారిక భాష ఆయన నుంచే విస్తృతంగా వాడుకలోకి వచ్చింది. ఏం ఉద్దేశించి రాశారో వాటిని నూరు శాతం సాధించిన కవి ప్రపంచంలో ఆయన తప్ప మరొకరు లేరు.

-ఆకెళ్ల రవిప్రకాశ్, జీసీసీ ఎండీ, రచయిత

శబ్దశక్తి వున్న కవి గురజాడ



చిన్నతనంలో కన్యాశుల్కం చదివా. కానీ ఇరవై ఏళ్లు ఎవరూ ఆయన గొప్పతనాన్ని పట్టించుకోలేదు. చాలా తొందరగా కన్యాశుల్కం కనుమరుగైందని చెప్పాలి. చెడును అంతమొందించేవాడు కవి. జీవితంలో అన్ని సందర్భాలకు సరిపోయే రచన కన్యాశుల్కం ద్వారా గురజాడ చేశారు. అందులోని పాత్రలు సృష్టించినవి కావు. శబ్దశక్తి వున్నవి. అందుకే ఇన్నేళ్లైనా చెక్కుచెదరలేదు. నేటి తరానికి ప్రభుత్వం వాటిని అచ్చువేసి నామమాత్రపు ధరకు అందివ్వాలి. అన్ని భాషల్లోకి అనువదించాలి. ఏయూలో ఓ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సాహిత్య ప్రపంచంలో కన్యాశుల్కం, మహాప్రస్థానం ఈ రెండే గొప్పవి. మంచి చేసేవాడిని చూసి వాడికి వెర్రి అంటారు. కానీ పట్టించుకోకూడదు. ఇప్పటికైనా గురజాడ కోసం విశేష కృషి చేస్తుండడం అభినందనీయం.

-రచయిత, కడియాల రామమోహన్‌రాయ్

రచనల్లో వివక్ష తగదు



ఏ రచయితైనా తనకు తెలిసిన తన ప్రాంతానికి చెందిన దాన్ని బలంగా రాయగలడు. అలాంటి రచనల పట్ల వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం? అది సరైన తీరు కాదు. సమాజ హితం కోసం చేసే రచనలను ఓన్ చేసుకుంటేనే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరుతాయి. కన్యాశుల్కం ప్రభావం నేటికీ ముస్లిం సమాజంలో వుంది. మెహర్ రూపంలో అరబ్ షేక్‌లకు చిన్నపిల్లలనిచ్చి పెళ్లి చేస్తున్నారు. దానిని సంస్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

-సలీం, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

నాటి సమస్యలకు ప్రతిరూపమే కన్యాశుల్కం

రెండో సదస్సులో డాక్టర్ తూమాటి సంజీవరావు

భాషను సుసంపన్నం చేసుకోవాలి : అబ్దుల్ వాహెద్

విశాఖపట్నం, ఆగస్టు 26, (ఆంధ్రజ్యోతి): నాటి సమాజంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు ప్రతిరూపమే 'కన్యాశుల్కం' అని ప్రముఖ రచయిత డాక్టర్ తూమాటి సంజీవరావు అన్నారు. గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను విశాఖలోని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. మొదటి రోజు రెండో సదస్సుకు అధ్యక్షత వహించిన సంజీవరావు మాట్లాడుతూ అప్పటి సమాజంలో ప్రధానంగా ఉన్న సమస్యలను, నాటి పరిస్థితులను, భవిష్యత్ పరిణామాలను ఊహిస్తూ అద్భుతంగా కన్యాశుల్కం నాటకాన్ని గురజాడ అప్పారావు తీర్చిదిద్దారన్నారు. అదే సమయంలో వ్యవహారికి భాషను సృష్టించాలన్న ఉద్దేశంతోనే ఈ నాటకంలో జొప్పించారన్నారు. సాహిత్య, స్వరూప, స్వభావాలను తెలుసుకోవడానికి నాటకమే కీలకమన్న విషయాన్ని ఈ నాటకం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. వ్యవహారిక భాషతోనే సాధారణ ప్రజల్లోకి తీసుకెళ్లగలమన్న విషయాన్ని ఆయన ముందే గ్రహించారన్నారు.

ప్రముఖ రచయిత అబ్దుల్ వాహెద్ కన్యాశుల్కంలో ఉర్దూ పదాలపై పత్ర సమర్పణ చేసి మాట్లాడారు. సంతలో సామాన్లు అన్న పదం నుంచే కన్యాశుల్కంలో ఉర్దూ పదాలు మొదలయ్యాయన్నారు. కిరస్థానం వంటి అనేక పదాలు ఉర్దూ నుంచి తీసుకున్నవేనన్నారు. భాషను భాషగానే భావించి వినియోగించుకోవాలన్న విధానానికి గురజాడ ఆజ్యం పోశారన్నారు. ఎన్ని పదాలనైనా చేర్చుకోగలిగే అన్నింటినీ చేర్చుకుని భాషను సుసంపన్నం చేసుకోవాలన్నారు. వివిధ సముదాయాల మధ్య సత్సంబంధాలకు భాష ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఆ రోజుల్లోనే గురజాడ ఇటువంటి విధానానికి ఆజ్యం పోశారన్నారు. గుజరాత్-తెలుగు తులనాత్మకపత్రం సమర్పించిన మహేశ్ చంపక్‌లాల్ మాట్లాడుతూ 1888లో కన్యావిక్రయ పేరుతో ఆనాటి రోజుల్లో ప్రధానంగా ఉన్న చిన్నారుల వివాహాలపై కేశవలాల్ హరి విఠల్‌దాస్ రాశారన్నారు. వృద్ధులకు చిన్నారులను విక్రయించి వివాహం జరిపించడంపై ఆయన అందులో తన వాగ్బాణాలను ఎక్కుపెట్టారన్నారు. కన్యాశుల్కం నాటకాన్ని ఇతర భాషల్లోకి అనువదించేటప్పుడు అదే రిథమ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఆధునిక సాంస్కృతిక, సాహిత్య భావజాలం పరిచయమయ్యాక గురజాడ అందుకున్నారన్నారు. అధునికత వేయబోయే వెర్రితలలను కూడా ఆయన ముందుగానే గ్రహించి వాటిని కూడా కన్యాశుల్కంలో సవివరంగా ప్రస్తావించారన్నారు. గురజాడ ఆధునికతను అర్థం చేసుకోకపోవడం వల్ల కొంతమంది ఆయనపై విమర్శలు చేశారన్నారు. వ్యవస్థలో మార్పు రానంత వరకు ఎంతకాలమైనా కన్యాశుల్కం బతికే ఉంటుందన్నారు. గుండాన జోగారావు మాట్లాడుతూ కొత్తతరం రచయితలపై గురజా డ ప్రభావం ఎంతగానో ఉందన్నారు. రచయిత మంచి పాఠకుడిగా ఉండాలన్నది ఆయన కథల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వీఎస్‌ఆర్‌ఎస్ సోమయాజులు మాట్లాడుతూ వ్యవహారిక భాషా వికాసానికి గిడుగు, గురజాడ, కందుకూరి వంటివారు ఎంతగానో ప్రయత్నించారన్నారు. నవయుగ వైతాళికుడు అన్న గౌరవాన్ని పొందడం సాధారణ విషయం కాదన్నారు. వ్యవహారిక భాషను తల్లితో పోల్చిన ఏకైక వ్యక్తి గురజాడ అని కొనియాడారు. అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి వేగుచుక్కగా గురజాడ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డాక్టర్ శిరీషకుమార్ మాట్లాడుతూ సామాజిక సమస్యలను కన్యాశుల్కం నాటకంలో ఎత్తిచూపడమే కాకుండా, భవిష్యత్ మార్పులను కూడా అందులో చూపించారన్నారు. మానాపురం రాజా చంద్రశేఖర్ మాట్లాడుతూ అభ్యుదయవాదిగా, ఆదర్శవాదిగా, స్త్రీవాదిగా బహుముఖాల్లో గురజాడ తన రచనల్లో దర్శనమిచ్చాడన్నారు. అభ్యుదయ, ఆదర్శభావాలకు ప్రతీకగా తీసుకుని పలు పాత్రలను కన్యాశుల్కంలో విశ్లేషణాత్మకంగా పెట్టారనన్నారు. గురజాడ కలం బలమైనదని, ఆయన బాట ప్రపంచస్థాయి రచయితలపై కూడా ఎంతగానో ప్రభావం చూపిందన్నారు. 125 ఏళ్లైనా కన్యాశుల్కం నాటకం బతికే ఉందంటే ఆయన వేసిన బాటే కారణమన్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలను మొజాయిక్ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు.



సదస్సులో మాట్లాడుతున్న తూమాటి సంజీవరావు

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్‌ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)

పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

ఉపాధి బిల్లులు త్వరగా చెల్లించండి

ఇచ్ఛాపురం రూరల్ : మండలంలో ఉపాధి పనులకు సంబంధించిన బిల్లులను తక్షణమే చెల్లించాలని ఎంపీపీ దక్కత ఢిల్లీరావు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పీడీ కూర్మారావుతో ఆయన సమావేశమయ్యారు. చేసిన పనులకు ముందుగా బిల్లులు చెల్లించి తర్వాత కొత్తపనుల కోసం ఆలోచించాలని కోరారు. ఏపీవో ప్రమీల, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.


ఉపాధి పీడీతో మాట్లాడుతున్న ఎంపీపీ

సమావేశాలు నిర్వహిస్తున్నా..
పరిష్కారం కాని సమస్యలు
● సీహెచ్‌సీ వైద్యుల ఆవేదన

సోంపేట : స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించడమే తప్ప సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆసుపత్రి వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బి.ప్రకాష్ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. వైద్యుడు రాజేంద్రప్రసాద్, తదితరులు మాట్లాడుతూ, సమావేశాలు నిర్వహిస్తున్నా ఒక్క సమస్య కూడా పరిష్కారం కావడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేయాలని తెలిపారు. కిడ్నీ రోగులకు అవసరమైన ఇంజక్షన్‌లు రెండు నెలలుగా అందుబాటులో లేకపోవడంతో పేద రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో ఆసుపత్రి ఆవరణ బహిరంగ మలమూత్ర విసర్జనకు కేంద్రంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తంచచేశారు. తాగునీటి సమస్య సైతం తీవ్రంగా ఉందన్నారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధికి రూ.60లక్షలు మంజూరయ్యాయని, త్వరలో సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, వైద్యులు పి.శివాజీ, పి.దుర్యోధన, నాయుడు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బల్లిపుట్టుగలో పశువైద్యశిబిరం


ఆవుకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి రమణ

బల్లిపుట్టుగ(కవిటి రూరల్): జాతీయ గాలికుంటు వ్యాధి నివారణా కార్యక్రమంలో భాగంగా శనివారం బల్లిపుట్టుగలో పశువైద్యాధికారి వి.రమణ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. 180 పశువులకు గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ, ఈవ్యాధి బారిన పశువులు తీవ్ర జ్వరంతో బాధపడి పాలు తక్కువగా ఇస్తాయన్నారు. ఈ టీకా తప్పనిసరిగా వేయించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పురుషోత్తం, అశోక్, నరసయ్య పాల్గొన్నారు.

29న ద్యాన్‌చంద్ జయంతి

సోంపేట: స్థానిక వి ఫర్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29న ద్యాన్‌చంద్ జయంతిని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోంపేటలో ఉదయం 5.45 గంటలకు 3కె రన్ తిరుమల థియేటర్ వద్ద ప్రారంభంకానుంది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు విద్యార్థులకు హైజంప్, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, 100మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించనున్నారు.

కళాశాల భవనాలను నిర్మించండి


వినతి అందజేస్తున్న దృశ్యం

కవిటి: కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాల పనులను వెంటనే ప్రారంభించాలని జడ్పీటీసీ సభ్యుడు రమేష్, సర్పంచ్ పి.శేఖర్ కోరారు. ఈ మేరకు శనివారం కళాశాల అధ్యాపకులకు వినతిపత్రం అందజేశారు. భవనాల పనులు చేపట్టకపోతే నిధులు వెనక్కిపోయే అవకాశం ఉందన్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి పనులు జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎ.రాజు, ఈశ్వరచంద్రరౌళో, బి.కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిసా సేవలు చిరస్మరణీయం


సోంపేట పెద్దకోమటివీధి, ఇచ్ఛాపురం సత్యసాయి, ఆర్.బెలగాం పాఠశాలల్లో మదర్‌థెరిసాకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సోంపేట: దేశంలో కుష్ఠురోగులకు మదర్‌థెరిసా అందించిన సేవలు చిరస్మరణీయమని సోంపేట పెద్దకోమటివీధి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రాజ్యశ్రీ అన్నారు. శనివారం మదర్‌థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.సుజాత, జి.రాజేష్, జగన్, రమేష్‌పాణిగ్రాహి, సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కవిటి : స్థానిక కళ్యాణి పాఠశాలలో మదర్‌థెరిసా జయంతిని శనివారం నిర్వహించారు. మదర్‌థెరిసా చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు థెరిసా జీవిత చరిత్రపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిందుమాధవి, హేమలత, దశరథ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక స్వర్ణభారతి పాఠశాలలో ఛైర్మన్ చాట్ల తులసీదాస్ ఆధ్వర్యంలో శనివారం మదర్ థెరిసా జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మదర్‌థెరిసా అడుగుజాడల్లో నడవాలని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్ : సత్యసాయి పాఠశాలలో కరస్పాండెంట్ ఎస్.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్.బెలగాం(కవిటి రూరల్): మదర్‌థెరిసా జయంతి సందర్భంగా ఆర్.బెలగాం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆమె విగ్రహానికి ప్రధానోపాధ్యాయుడు ఎం.లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాంతి, ప్రేమ, కరుణకు పర్యాయపదం మదర్‌థెరిసా అని కొనియాడారు. 'ప్రార్థన చేసే పెదవులకన్న సాయంచేసే చేతులు మిన్న' అన్న సూక్తిని నిజం చేసిన మాతృమూర్తి అని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కవిటి కళ్యాణి పాఠశాల, ఇచ్ఛాపురం స్వర్ణభారతి పాఠశాలలో మదర్‌థెరిసా జయంతి వేడుకలు

డిమాండ్లు నెరవేర్చండి

● గ్రామ రెవెన్యూ సహాయకుల రిలే నిరాహార దీక్షలు

సోంపేట: తమన్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మండల గ్రామరెవెన్యూ సహాయకులు కోరారు. రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపుమేరకు ఈ నెల 25 నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయంవద్ద రిలేనిరహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వీఆర్‌ఏలు మాట్లాడుతూ, డీఏ రూ.500 పెంచాలని, నాల్గోతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్హత అనుగుణంగా అటెండర్, వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటరావు, జె.తులసిదాస్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కనీస వేతనం రూ.18వేలు చేయాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘ ప్రతినిధులు సింహాద్రి, మోహనరావు,ఎర్రయ్య పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం, సోంపేటలో ఆందోళన చేస్తున్న వీఆర్‌ఏలు

వైద్య సమాచారం

● కవిటి మండలం మాణిక్యపురం పీహెచ్‌సీ పరిధిలోని తలతంపర, కుత్తుమ, మండపల్లి గ్రామాల్లో సోమవారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు వైద్యాధికారులు తెలిపారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 28న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 29న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 30న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని అరకభద్ర,శాసనాం, టి.బరంపురం, జగన్నాథపురం, లొద్దపుట్టి, అయ్యవారిపేట, మశాఖపురం గ్రామాల్లో సోమవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

ఒడియా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించండి

సోంపేట: ఒడియా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టాలని ఏపీ ఒడియా ఉపాధ్యాయుల సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బిశ్వనాథ్ బరోడా , బృందావన్ దొళాయి డిమాండ్ చేశారు. ఎస్‌ఏ మాథ్స్- 9, పీఎస్-12, బీఎస్-9, ఎస్ఎస్-6, ఒడియా-4 పోస్టులకు పదోన్నతలు కల్పించాల్సి ఉందన్నారు. దీనికోసం అర్హులైన ఉపాధ్యాయులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అధి కారులు స్పందించి వెంటనే ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించి న్యాయం చేయాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ఒడియా ఉపాధ్యాయుల సంఘ ఉపాధ్యక్షుడు భాస్కరిపాడి, డీపీ సౌదరిచ రామహరిపాడి, తదితరులు ఉన్నారు.

పాఠశాలకు వితరణ

కొర్లాం(సోంపేట): హుకుంపేట పాఠశాల ప్రహరీ నిర్మాణానికి జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రాంబుడ్డిగణపతి రూ.7వేలు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.ఈశ్వరరావు, స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు కోదండరావు, రామారావు, ముకుందరావు, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



కవిటి చింతామణి ఆలయం వద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం

కవిటి : పచ్చని మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్, సర్పంచ్ పి.శేఖర్ అన్నారు. శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా కవిటి చింతామణి ఆలయ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతిపంచాయతీలో కిలోమీటర్ మేర రోడ్డుకిరువైపులా మొక్కలు నాటుతున్నట్టు చెప్పారు. వాటిసంరక్షణ బాధ్యతలు కూడా చేపడుతున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఈసీ వెంకటరావు పాల్గొన్నారు.

కేశుపురం(కవిటి రూరల్): కేశుపురంలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 80మొక్కలు నాటారు. సర్పంచ్ నీలాపు చంద్రయ్య మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఎం ఎస్.ప్రమీల , గ్రామపెద్దలు డి.కామేష్, బి.భీమారావు, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం




మాధవరావును సన్మానిస్తున్న అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు

జగతి(కవిటి) : ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఉత్తమ హెడ్ కానిస్టేబుల్‌గా ఆగస్టు 15న అవార్డు పొందిన జగతి గ్రామానికి చెందిన పులకల మాధవరావుకు శనివారం ఘన సన్మానం నిర్వహించారు. జగతి అగ్ని కుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, చదువుకు పేదరికం అడ్డుకాదని మాధవరావు చెప్పారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పి.లోకనాథం, పి.వాసు, పి.కూర్మయ్య, పి.ఈశ్వరరావు, పి.కేశరావు, పి.దేవరాజు, పి.నారాయణ పాల్గొన్నారు.

రైలునుంచి జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలు



సోంపేట: బారువ రైల్వేస్టేషన్ పరిధిలో శుక్రవారం రైలు నుంచి జారిపడి మాధవరావు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. రైల్వే పోలీసులు బారువ సామాజిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండంతో బరంపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. తన పేరు మాధవరావు అని మాత్రమే బాధితుడు చెప్పాడని, ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పలాస రైల్వే పోలీసులు తెలిపారు.






ఇచ్ఛాపురం రథంవీధి, డబ్బూరి వీధి, కంచిలి చేపలమార్కెట్, డోలగోవిందపురంలో వివిధ రూపాల్లో కొలువైన గణనాథులు.

ఘనంగా వినాయక చవితి

సోంపేట: ఆదిదేవుడు విఘ్నేశ్వరుని ఉత్సవాలు వాడవాడలా శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవ కమిటీలు గ్రామాల్లో, పట్టణ ప్రధాన కూడళ్ల వద్ద భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మూడు, ఐదు, తొమ్మిది, పదకొండు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. మండపాలను అన్ని హంగులతో అలంకరించారు. సోంపేట, బారువ, బెంకిలి, తదితర గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.



బారువలో పూజలందుకుంటున్న గణేషుడు..



బెంకిలిలో..



డొంకూరులో పూజలందుకుంటున్న లంబోదరుడు

కంచిలి: స్థానిక చేపల మార్కెట్ , పద్రిపుట్టుగ, మఠంసరియాపల్లి, డోలగోవిందపురం, కంచిలి ప్రధాన రోడ్డులో వినాయక విగ్రహాలను కొలువు దీర్చారు. అధిక సంఖ్యలో భక్తులు గణనాథుడ్ని దర్శించుకుంటున్నారు.

కవిటి : స్థానిక చిదంబరేశ్వర ఆలయ ప్రాంగణలో గుడియా కులస్థుల ఆధ్వర్యంలో వినాయక చవితి నిర్వహించారు. స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం కుంకుమపూజలు, హోమాలు జరిపించారు. కార్యక్రమంలో గుడియా కులపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పట్టణంలోని గొల్లవీధి, రథంవీధి, డబ్బూరి, తదితర వీధుల్లో గణనాథుల విగ్రహాలను కొలువుదీర్చారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ దీపాలను అలంకరించారు.

ఇచ్ఛాపురం రూరల్ : డొంకూరులో సర్పంచ్ ప్రతినిధి బి.జానకిరావు, కేశుపురం, సన్యాసిపుట్టుగలో సర్పంచ్ నీలాపు చంద్రయ్య, నీలాపుపుట్టుగలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, ఈదుపురంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, కొఠారిలో ఏఎంసీ ఛైర్మన్ సహదేవ్ ఆధ్వర్యంలో వినాయక చవితి పూజలు నిర్వహించారు.

కవిటి రూరల్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ప్రగడపుట్టుగ, రామయ్యపుట్టుగ, కొత్తూరు, బొరివంక, రాజపురం, తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా బొరివంకలో గోధుమ నారుతో ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం, కవిటికొత్తూరులో తమలపాకులు, వెల్లుల్లితో తయారు చేసిన విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. బొరివంక ఒడియా వీధిలో నాగసర్పంపై ఎంబ్రడింగ్ స్టోన్స్‌తో తయారుచేసిన గణేషుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా



పరిపుట్టుగలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



జగతిలో వినాయకుడి లడ్డూ వేలం

నిలుస్తుంది.

నేడు దూగానపుట్టుగలో డాన్స్‌పోటీలు

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని దూగానపుట్టుగలో నియోజకవర్గ స్థాయి డాన్స్‌పోటీలు నిర్వహిస్తున్నట్టు వంశోద్ధరక పెద్ద తాత సేవాసంఘ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల యువతీ యువకులు 9573814009, 8374858831 నెంబర్లకు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రూ.12వేలు పలికిన లడ్డూ

జగతి(కవిటి): జగతి బాపూజీ వీధిలో వినాయక లడ్డూ వేలం శని వారం ఉత్సాహంగా జరిగింది. ఈ వేలంలో గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లడ్డూని రూ.12వేలకు పి.ప్రవీణ్ దక్కించుకున్నాడు జడ్పీటీసీ సభ్యుడు రమేష్ లడ్డూని అందజేశారు. ముందుగా మహిళలు కుంకుమ పూజలు చేపట్టారు.






కె.కొత్తూరులో తమలపాకుల వినాయకుడు, బొరివంకలో నాగసర్పం గణనాథుడు, ఇచ్ఛాపురంలోని సన్యాసిపట్టుగ, ఇచ్ఛాపురం గొల్లవీధిలో..

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అందని 'అమృత్'ం!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు పెంచేందుకు అమృత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా 500 పట్టణాలు, నగరాలకు అవకాశం కల్పిస్తే ఆ జాబితాలో శ్రీకాకుళం నగరానికి చోటు దక్కింది. నిరుపేదలకు కనీస మౌలిక వసతులతోపాటు.. ప్రధానంగా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నది ఈ పథకం ముఖ్య లక్ష్యం. ఈ క్రమంలోనే సిక్కోలు కార్పొరేషన్ పరిధిలో కొత్త పనులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజాప్రతినిధులు అందుకు సహకరించి ప్రగతికి బాటలు వేయాలని సూచించింది. అందులో భాగంగానే 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాల్లో శ్రీకాకుళం నగరానికి అమృత్ నిధులకు రూ.310కోట్లు వివిధ పనులకు ప్రతిపాదించారు. ఇప్పటివరకూ రెండు ఆర్థిక సంవత్సరాల్లో రూ.77కోట్లు మంజూరయ్యాయి. ప్రతిపాదించిన నిధుల్లో నాలుగో వంతు మాత్రమే మంజూరు కాగా మంజూరైన నిధుల్లో 20శాతం పనులు కూడా ప్రారంభంకాలేదు. వీటిలో కొన్ని పనులకు మాత్రమే ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ పూర్తికాగా, మరికొన్ని ప్రారంభించిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. తాగునీటి సమస్య తీర్చే దిశగా నగరంలో 34 కిలోమీటర్ల మేర మంచినీటి పైప్‌లైన్లు, పది వేల కుటుంబాలకు వ్యక్తిగత కుళాయిలు వేయాలని నిర్ణయించారు. ఒక్క పైప్‌లైన్ల పనులు మాత్రమే ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ పనుల్లో కూడా ఎడతెగని జాప్యం. అంతకుముందు ఈ పనులకు టెండర్ల దశలో కూడా ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తాజాగా శ్రీకాకుళం నగరంలోని శాంతినగర్ కాలనీలో రూ.3 కోట్లతో పార్కుకు శంకుస్థాపన చేశారు. మిగిలిన పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

ప్రధాన పనులకు టెండర్ల సమస్య

శ్రీకాకుళం కార్పొరేషన్‌ను మురుగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ సమస్యను అధిగమించేందుకు అధికారులు మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుకు శ్రీకారం చుట్టారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ.150 కోట్లకు ప్రతిపాదించగా రూ.28.14 కోట్లు మంజూరయ్యాయి. వర్షాలు కురిసినప్పుడు నగర వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలతోపాటు ప్రధాన రహదారులు జలమయమవుతున్నాయి. వర్షం కురిసిన ప్రతిసారీ ఆర్టీసీ కాంప్లెక్స్ జలదిగ్బంధంలో చిక్కుకుంటోంది. నాగావళి చెంతన నివసిస్తున్న ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ సమస్య నివారణలో భాగంగావర్షపు నీటి పారుదల వ్యవస్థకు 'అమృత్' పథకంలో రూ.119 కోట్లకు ప్రతిపాదించగా రూ.35.43కోట్లు మంజూరయ్యాయి. కానీ ఇప్పటివరకూ కనీస టెండర్ల దశ కూడా దాటలేదు. ఈ ముఖ్య పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

అసలు సమస్య ఇదీ....

'అమృత్' పథకంలో కేంద్రం 50 శాతం నిధులు అందివ్వనుండగా... మిగిలిన 20 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం, 30 శాతం స్థానిక సంస్థలే భరించాల్సి ఉంటుంది. ఈ స్థోమత లేని సంస్థలు తమ అభ్యర్థనను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తే ఆ 30 శాతం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వమే మంజూరు చేయాల్సి వస్తుంది. కానీ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకపోవడంతో 'అమృత్' పనులను గ్రహణం పడుతోంది. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే ప్రతిపాదించిన మొత్తం రూ.310 కోట్లు మంజూరయ్యే అవకాశముంది. ఈ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

దశలవారీగా ప్రారంభిస్తాం...

'అమృత్' నిధుల మంజూరు, పనుల్లో జాప్యం ఇతరత్రా అంశాలను నగర పాలక సంస్థ ఇంజినీర్ జి.వేంకటేశ్వరరావు వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా అన్ని పనులను దశలవారీగా ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే పైప్‌లైన్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని, రూ.3 కోట్లతో పార్కు పనులను ప్రారంభించామన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ పనులను టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు.

ఆరిన ఆశాదీపాలు

(మొదటిపేజీ తరువాయి)

నింపింది. ఈ ఘటనకు సంబంధించి రైల్వే పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పొందూరుకు చెందిన ఆచంట రమేష్ కుమార్తె మహాలక్ష్మి(19), రాజాం మండలం కొండంపేటలో నివాసముంటున్న యజ్జల శ్రీనివాసరావు కుమారుడు విజయ్(19) శుక్రవారం పొందూరు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. రాజాం జీసీఎస్ఆర్ కళాశాలలో మహాలక్ష్మి బీకాం కంప్యూటర్స్ ద్వితీయ సంవత్సరం, యజ్జల విజయ్ బీకాం చదువుతున్నారు. వీరిద్దరూ ఏడాదిగా ప్రేమించుకుంటున్నారు. కొద్దిరోజుల కిందట వారి ప్రేమ విషయం ఇరువురి తల్లిదండ్రులకు తెలిసింది. మొదట్లో ఇరువురి తల్లిదండ్రులు వ్యతిరేకించినా.. తర్వాత వారికి నచ్చజెప్పారు. ముందు చదువు పూర్తయి.. జీవితంలో స్థిరపడిన తర్వాత వివాహం చేస్తామని చెప్పారు. అయినప్పటికీ తల్లిదండ్రుల మాటను నమ్మకుండా ఇద్దరూ ఆత్మహత్యే శరణ్యమని భావించారు. ఈ క్రమంలో శుక్రవారం వేకువజామున మూడు గంటల సమయంలో ఇద్దరూ ద్విచక్రవాహనంపై పొందూరు రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. నాలుగైదు గంటల సమయంలో స్టేషన్ సమీపంలో వాహనాన్ని ఉంచి.. రైల్వే గేటు నుంచి.. దూసి వైపు నడుచుకుంటూ వెళ్తూ.. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు.

మా చావుకు ఎవరూ కారణం కాదు

విజయ్, మహాలక్ష్మి ఇద్దరూ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న అనంతరం వేకువజామున 3.10 గంటల సమయంలో వారి తల్లిదండ్రులకు ఫోన్‌ద్వారా సంక్షిప్త సమాచారం (మెసేజ్) అందజేశారు. 'మేము చనిపోవాలని నిర్ణయించుకున్నాం. మా చావుకి ఇరువైపుల నుంచి ఎవరూ కారణం కాదు. మమ్మల్ని క్షమించండి' అంటూ సంక్షిప్త సమాచారం ఇచ్చారు. ఉదయం ఆ సమాచారాన్ని చూసిన ఇరువురి తల్లిదండ్రులు తమను బెదిరించడానికి వారు ఎక్కడికైనా ఉంటారే తప్ప ఇంత నిర్ణయం తీసుకుంటారని ఉహించలేదని బోరున విలపించారు. వారిని వెతికించడానికి విజయనగరం, విశాఖలో తమ బంధువులను అప్రమత్తం చేశారు. పొందూరు రైల్వే స్టేషనులో విజయ్ ద్విచక్రవాహనాన్ని గుర్తించిన వారు ఇరువైపులా పట్టాలపై వెతికారు. అయినా, వారిద్దరి జాడ కానరాలేదు. ఉదయం 9 గంటల సమయంలో రైల్వే హెచ్‌సీ సింహాచలం.. ప్రేమజంట మృతదేహాలను గుర్తించి.. ఇరువురి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో మృతుల కుటుంబసభ్యులు, బంధువులు అక్కడకు చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తమపిల్లలను విగతజీవులుగా చూసి కన్నీటిపర్యంతమయ్యారు. రైల్వే ఎస్సై రవికుమార్ ఇరువర్గాలను విచారించారు. అనంతరం మృతదేహాలను శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను ఇరువురి తల్లిదండ్రులకు అప్పగించారు.



మహాలక్ష్మి, విజయ్ మృతదేహాలు

మిన్నంటిన రోదనలు

ప్రేమజంట ఆత్మహత్యతో పొందూరుతోపాటు రాజాం మండలం కొండంపేటలో విషాదం అలుముకుంది. పొందూరు ఆర్యవైశ్య వీధిలో నివాసముంటున్న యువతి తల్లిదండ్రులు ఆధ్యాత్మిక, సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఎప్పుడూ చలాకీగా ఉండే మహాలక్ష్మి ఇలా ఆత్మహత్యకు పాల్పడటంతో గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. అలాగే విజయ్ స్వస్థలం విజయనగరం జిల్లా గరివిడి మండలం గర్భాం. విజయ్ తండ్రి శ్రీనివాసరావు లారీమెకానిక్‌గా పనిచేస్తున్నారు. కుమారుడి చదువు నిమిత్తం రాజాం.. కొండంపేటలో కుటుంబంతో నివాసముంటున్నారు. ఉన్నత చదువులు చదివి.. తమకు ఆసరాగా నిలుస్తాడనుకున్న కొడుకు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించాడంటూ శ్రీనివాసరావు దంపతులు బోరున విలపించారు.

వచ్చే నెల ఒకటి నుంచి రైళ్ల పునరుద్ధరణ

విశాఖపట్నం: ఇటీవల ఒడిశాలో కురిసిన భారీ వర్షాల కారణంగా తూర్పుకోస్తారైల్వే పరిధిలోని టిట్లాగర్, రాయగడ సెక్షన్‌లో కూలిన రైల్వే వంతెన పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆగస్టు నెలాఖరు వరకు పలు రైళ్లు రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే వీటిలో కొన్ని రైళ్లను పునరుద్ధరించనున్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి ఒక్కొక్కటిగా ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టారు.

వీటిలో సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి టాటా-యశ్వంత్‌పూర్ (12889), రెండో తేదీ నుంచి హటియా-బెంగళూరు కంటోన్మెంట్ (18637), మూడో తేదీ నుంచి హటియా-యశ్వంత్‌పూర్ (12835), నాలుగో తేదీ నుంచి యశ్వంత్‌పూర్-టాటా (12890), హటియా-ఎర్నాకులం (22837), ఐదు నుంచి బెంగళూరు క్యాంట్-హటియా (18638), ఆరు నుంచి యశ్వంత్‌పూర్-హటియా (12836), అసన్సోల్-చెన్నై (12376), ఏడు నుంచి ఎర్నాకులం-హటియా (22838), టాటానగర్-యశ్వంత్‌పూర్ (18111), తొమ్మిది నుంచి చెన్నై-అసన్సోల్ (12375), పదో తేదీ నుంచి యశ్వంత్‌పూర్-టాటానగర్ (18112) ఎక్స్‌ప్రెస్ రైళ్లు తిరిగి అందుబాటులోకి రానున్నాయి.

సెప్టెంబరు నెలాఖరు వరకు రద్దైన రైళ్లు

దుర్గ్-విశాఖ-దుర్గ్ (58529/58530), సంబల్‌పూర్-కోరాపుట్-సంబల్‌పూర్ ((58301/58302), రూర్కెలా-కోరాపుట్-రూర్కెలా (18107/18108), దుర్గ్-జగదల్‌పూర్-దుర్గ్ (18211/18212) పాసింజర్ రైళ్లను సెప్టెంబరు 30వ తేదీ వరకు రద్దు చేశారు. కాగా బిలాస్‌పూర్-తిరుపతి-బిలాస్‌పూర్ (17481/17482) ఎక్స్‌ప్రెస్‌ను వయా రాయపూర్, గోండియా, బల్లార్ష, విజయవాడ మీదగా మళ్లింపు మార్గంలో రాకపోకలు సాగిస్తాయి.

స్పెషల్ డ్రైవ్ పరీక్షలు వాయిదా

ఎంవీపీ కాలనీ: ఏయూ ఈనెల 28 నుంచి నిర్వహించవలసిన పీజీ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు, సెప్టెంబరు 6 నుంచి నిర్వహించవలసిన డిగ్రీ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు వాయిదా వేసినట్టు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేన్స్ ఎస్.హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ఏయూ వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు.

ఆధ్యాత్మిక సమాచారం

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి





- అరసవల్లి ఆదిత్యుడికి తెల్లవారు జామున 4గంటలకు సుప్రభాత సేవ. అనంతరం ఉషఃకాలర్చన మంత్రపుష్పం, బాల భోగం, నిత్య పూజలు. ● 6గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ
- 6 గంటల నుంచి 11గంటల వరకు నవగ్రహ మండపంలో శనీశ్వరునికి, నవగ్రహాలకు అష్టమూలికా తైలాభిషేకం, క్షీరాభిషేకం. సూర్యనమస్కారాల సేవ
- 8గంటల నుంచి 11 గంటల వరకు అష్టోత్తర శతనామ పూజలు
- మధ్యాహ్నం 12 గంటలకు నిత్యన్నదానం
- 2నుంచి 3.30వరకు స్వామి పవళింపు సేవ
- 6 గంటలకు మంగళహారతి
- రాత్రి 7.30గంటలకు ఏకాంత సేవ.
- 8గంటలకు పవళింపుసేవ.

రంగులు దిద్దండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి



పదకొండేళ్లకే నవలా రచన



చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



- జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
- ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

గండి కొట్టిన వర్షం

●జిల్లాలో పలు చెరువులు, గెడ్డలకు గండ్లు ● నీటి మునిగిన వందలాది ఎకరాలు



పాగడివిల్లి గెడ్డకు పడిన భారీ గండి

పాతపట్నం : లాబర గ్రామానికి సమీపంలోని పొగడివిల్లి గెడ్డకు భారీ గండి పడడంతో వందలాది ఎకరాలలో వరి నాట్లు ముంపునకు గురయ్యాయి. శుక్రవారం సాయంత్రం సుమారు రెండున్నర గంటల పాటు కురిసిన భారీ వర్షానికి పొగడివిల్లి గెడ్డ పొంగి పొర్లింది. దీంతో ఈ నీరు చేరే కోనేరు చెరువుకు భారీ గండి పడింది. దీంతో లాబర, సింగుపురం, పెద్దలోగిడి గ్రామాలతో పాటు దిగువన ఉన్న గ్రామాల్లోని వరి నాట్లు కొట్టుకుపోయాయని రైతులు వాపోయారు.

కోనేరు చెరువు దిగువ భాగంలోని పొలాల గట్లు కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వరినాట్లు వేసుకోవాలని వాపోతున్నారు. కోనేరు చెరువులో ఇటీవల వేసిన చేపపిల్లలు కొట్టుకుపోవడంతో పెంపకదారులు తీవ్రంగా నష్టపోయారు. గండి పడిన చోట ఇప్పటికే రైతులు తాత్కాలిక పనులు చేపట్టారు. ఇకనైనా పొగడివిల్లి గెడ్డ, కోనేరు చెరువు కలిసే చోట శాశ్వత పనులు అధికారులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

దక్షిణముఖలింగం చెరువుకు..

వీరఘట్టం: నీలంపేటలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి దక్షిణ ముఖలింగం చెరువుకు గండిపడింది. దీంతో బిడ్డిక చంద్రరావు, కొండగొర్రి బాబ్జీ, కుంబిరి గున్నమ్మ, శిర్లాపు చంద్రమ్మకు చెందిన సుమారు ఐదెకరాలు నీ ట మునిగాయి. ఈ గండితో చెరువులోని నీరు బయటకు పోవడంతో ఆయకట్టు కింద ఉన్న సుమారు 30 ఎకరాల పొలాలకు సాగునీటికి ఆటంకం కలిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ వర్షాలకు హుస్సేనుపురం-నీలంపేట రహదారి కొట్టుకుపోయి వాహన రాకపోకలకు తీ వ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



నీలంపేటలో దక్షిణ ముఖలింగం చెరువుకు పడిన గండి



గోకర్ణపురం రహదారిపై ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద నీరు

కొట్టుకుపోయిన రోడ్లు

మెళియాపుట్టి : మెళియాపుట్టి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లోని రోడ్లు కొట్టుకుపోయాయి. శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో బగడసాగరం ఉప్పొంగింది. సుర్జిని రహదారి కొట్టుకుపోయింది. దీంతో గ్రామం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. సుమా రు 50 ఎకరాల వరకు నీటిలో మునిగిపో యాయి. కుడ్డబ గ్రామ సమీపంలోని సవక బంద నుంచి నీటి ప్రవాహం ఉధృతం కావ డంతో గండిపడింది.

గోకర్ణపురం వెళ్లే రహదారిలో బ్రిడ్జి వద్ద ప్రవాహ తీవ్రతకు ఆ గ్రామస్థుడు కూరగాపు ప్రకాశరావు శుక్రవారం రాత్రి నీటిలో కొట్టుకు పోతుండగా, తుప్పలు అడ్డుపడడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. సుర్జిని, కుడ్డబ గ్రామా లను మండల టీడీపీ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి, తహసీల్దార్ జె.చలమయ్య, టీడీపీ నేతలు కదంబాల పైడిరాజు, అదపా కల కోదండ, ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్ గౌడ్, డిల్లీరావు, భాస్కరరావు తదితరులు సందర్శించారు.



గండిపడిన సవక బంద



బ్యారేజీ వద్ద వంశధార

స్వల్పంగా పెరిగిన వంశధార

హిరమండలం: గొట్టాబ్యారేజీ వద్ద వంశధార నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. వర్షాలకు నదిలో ప్రవాహం పెరగడంతో 22 గేటు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటిని కిందకు విడిచి పెడుతున్నట్టు డీఈ ప్రభాకరరావు చెప్పారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 508 క్యూసెక్కులు, ఎడమ ప్రధాన కాలువ ద్వారా 1292 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

ప్రవాహారవళి

నారాయణపురం ఆనకట్ట వద్ద పెరిగిన నీటి ప్రవాహం

● వృథాగా పోతున్న మూడువేల క్యూసెక్కుల నీరు

రంగారాయపురం (సంతకవిటి) : నారాయణపురం ఆనకట్ట వద్ద శనివారం సాయంత్రం నీటి ప్రవాహం పెరిగింది. శనివారం సాయంత్రం నాటికి నాలుగు వేల క్యూసెక్కుల నీరు చేరుకుంది. అయితే ఆనకట్ట వద్ద షట్టర్లు సక్రమంగా లేక, నీటిని స్థిరీకరించేందుకు సరిపడా అవకాశాలు లేనందున మూడు వేల క్యూసెక్కులు నీరు వృథాగా పోతోంది. 900 క్యూసెక్కుల నీటిని కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టు పంట పొలాలకు విడుదల చేస్తున్నారు. ఒడిశాతోపాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వర్షపు నీరు అధికంగా వచ్చి చేరుతోంది. దీంతో నాగావళిలో జల కళ మళ్లీ ఉట్టిపడుతోంది.



ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

ఈ-చలానాతోనే జరిమానా

● రవాణా శాఖతో అనుసంధానం

● అపరాధ రుసుం చెల్లించకుంటే వాహనం సీజ్

● నగరంలో మరింత నిఘా

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ఇకపై పోలీసులు ఈ-చలానాలు జారీ చేయనున్నారు. వాహనదారుడు ఆ చలానా తీసుకోకున్నా.. సొమ్మును చెల్లించకున్నా సంబంధిత వాహనాన్ని సీజ్ చేస్తారు. నిన్న..మొన్నటివరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కొంతమంది సిఫార్సులతో వారికి పోలీసుల నుంచి ఏవిధమైన ఇబ్బంది ఉండేది కాదు. మరికొంతమంది పోలీసులకు తృణమో... పణమో ముట్టజెప్పి తప్పించుకునేవారు. ఇప్పుడు ఈ -చలానా విధానం ప్రవేశపెట్టి ఇలాంటి వాటికి ఎస్పీ త్రివిక్రమవర్మ చెక్ పెట్టారు. ట్రాఫిక్ నిబంధనలు చిన్నపాటి అతిక్రమించినా వాహనదారుడికి నేరుగా నోటీసు జారీ అయ్యేలా సాంకేతికతను అందుబాటులోకి తెచ్చారు. ఇందులోనూ ఎక్కడా అక్రమాలకు ఆస్కారం లేకుండా నగదు రహిత లావాదేవీలతో అపరాధ రుసుం చెల్లించేలా ఈ-చలానా విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ విషయాన్ని శనివారం స్వయంగా ఎస్పీ.. విలేఖరులకు వివరించారు.



ఈ-చలానా గూర్చి వివరిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

నిబంధనలు అతిక్రమిస్తే అంతే..

వాహనదారుడు ఎవరైనా కచ్చితంగా ఇకపై నిబంధనలు పాటించాల్సిందే. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలను నడపడం, ఎక్కడి కొంచెం కూడా అతిక్రమించినా నిఘా నేత్రం గమనిస్తూ ఉంటుంది. నగరంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై దృష్టి సారించి సమాచారం అందించేందుకు ఏకంగా 33 మంది హోంగార్డులను.. ఎస్పీ నియమించారు.

● వీరి పని నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారుల్ని ఈ-చలానా యంత్రాలలో ఉన్న కెమెరాలతో గుర్తించి వాహన నంబర్‌ను నమోదుచేసుకుని ఎస్‌ఐకు సమాచారం ఇవ్వడమే. ● ఆ తర్వాత ఈ-చలానా అప్లికేషన్ యంత్రం ద్వారా వాహననంబర్ ఆధారంగా క్షణాల్లోనే ఎస్‌ఐ నోటీసు జారీచేస్తారు.

● వాహనదారుడు ఆ సమయంలో అక్కడున్నా... లేకున్నా.. నోటీసును తీసుకోకపోయినా నేరుగా వాహనదారుడి ఇంటికే పోస్ట్‌లో పంపుతారు. ● నోటీసు జారీకాగానే క్షణాల్లోనే సంబంధిత వాహనదారుడి మొబైల్‌కు సంక్షిప్త సమాచారం చేరిపోతుంది. ● ఈ విధానం జిల్లా అంతటా అమలుకానుంది. దీంతో వాహనదారుడు తన మొబైల్‌లోనే నగదు రహిత లావాదేవీలతో అపరాధ రుసుంను చెల్లించాల్సి ఉంటుంది. ● మీసేవా కేంద్రాల్లోనూ చెల్లించుకోవచ్చు.

ఐదు నోటీసులకు స్పందించకుంటే వాహనం స్వాధీనం ..

వాహనదారుడుకి వరుసగా ఐదు నోటీసులు జారీ చేసినా స్పందించకుండా, అపరాధ రుసుంను చెల్లించకుంటే సంబంధిత వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుంటారు. ప్రతి వాహన సమాచారం ఈ-చలానా యంత్రంలో రవాణా శాఖ నుంచి వచ్చిన సమాచారంతో అనుసంధానమై ఉంటుంది. బండి నంబర్ నమోదు చేయగానే వాహనదారుడికి నోటీసు జారీ కావాల్సిందే. ఇందులో దొంగతనానికి గురైన వాహనాలున్నా.. ఇతర ప్రమాదాల సంఘటనలకు సంబంధించిన వాహనాలున్నా ఇట్టే పోలీసులు పసిగట్టేస్తారు.

చేతిరాత నోటీసులకు చెల్లుచీటి..

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించినవారికి పోలీసులు ఎట్టి పరిస్థితిల్లోను చేతిరాత నోటీసులు ఇచ్చే పరిస్థితి ఇకపై ఉండదు. నగదు రహిత, పేపర్ రహిత లావాదేవీలనే నిర్వహించనున్నారు.

సమాజానికి యువతే ఊపిరి

పొందూరు: సమాజానికి యువతే ఊపిరి అని ఆనందాశ్రమం పీఠాధిపతి స్వామీ శ్రీనివాసానంద అన్నారు. ఆనందాశ్రమంలో శనివారం నిర్వహించిన ఆధ్యాత్మిక సమావేశంలో మాట్లాడారు. యువత ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ధైర్య సాహసాలతో సమస్యలను ఎదుర్కొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్వామీ సత్యానంద భారతి, కృష్ణాపురం సర్పంచ్ గార వెంకటరమణ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసానంద స్వామీజీ

వృథాగా పంచాయతీ భవనం

- తిమ్మాపురం గ్రామవాసులకు పూర్తిస్థాయిలో అందని పుర సేవలు
- పట్టించుకోని అధికారులు


నిరుపయోగంగా ఉన్న తిమ్మాపురం పంచాయతీ భవనం

ఆమదాలవలస: పురపాలక సంఘ పరిధి 1వవార్డు తిమ్మాపురం గ్రామంలో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనం వృథాగా పడిఉంది. ప్రస్తుతం ఈ భవనాన్ని పశువులు కట్టేందుకు, ధాన్యపు గాదెలు ఉంచేందుకు ఉపయోగిస్తున్నారు. ఆనాటి సమితి పరిపాలనలో ఆమదాలవలస మండలంలో అక్కులపేట, తిమ్మాపురం గ్రామాల్లో పంచాయతీ పరిపాలన సౌలభ్యం కోసం మొట్టమొదటిగా ఈ భవన నిర్మాణం చేపట్టారు. పంచాయతీ పాలనతో పాటు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు ఈ భవనాల వద్ద నుంచే నిర్వహించేవారు. నేడు అధికారుల నిర్లక్ష్యంతో భవనం వృథాగా పడిఉంది. 1987లో తిమ్మాపుర పంచాయతీని పురపాలక సంఘంలోకి విలీనం చేయడంతో భవనానికి చెదలు పట్టాయి. ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాల వద్దే నిర్వహించాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. గ్రామం మధ్యలో ఉన్నటువంటి పంచాయతీ భవనాన్ని మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకువస్తే బాగుంటుంది. ఈ భవనాన్ని బీసీ కమ్యూనిటీ భవనంగా గాని, మినీ పురపాలక సంఘ కార్యాలయంగా గాని మార్చి ప్రజలకు అందుబాటులోకి తెస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హుదూద్ తుపాను నిధులతో 512 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. వీటితో పాటు జగ్గుశాస్త్రులపేట సమీపంలో మరో 600 ఇళ్ల నిర్మాణానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇక్కడ నివసించే ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందాలంటే పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, పాలకులు స్పందించి ఈ భవనాన్ని సత్వరం వినియోగంలోకి తీసుకురావాలి.

వినియోగంలోకి తీసుకువస్తాం



తిమ్మాపురం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాన్ని వినియోగంలోకి తీసుకువస్తాం. ప్రజల పాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వ ఆస్తులు రక్షించే విధంగా స్థానిక ఎమ్మెల్యే సహాయంతో నూతన భవన నిర్మాణం చేపడతాం.

- తమ్మినేని గీత, మున్సిపల్ చైర్‌పర్సన్, ఆమదాలవలస


భవనంలో ధాన్యపు గాదెలు, పశువులు ఉన్న దృశ్యం

వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభం

పొందూరు: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామగ్రామాన వినాయక మండపాల్లో వినాయక విగ్రహాలు భక్తులను అలరిస్తున్నాయి. మండలంలోని కృష్ణాపురం ఆనందాశ్రమంలో, లైదాం శివానం దాశ్రమంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

సరుబుజ్జిలి: మండలంలో గణనాథుని ఉత్సవాలు శుక్రవారంనుంచి ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో భారీ సెట్టింగులతో గణనాథుని విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలో, పురుషోత్తపురం, రొట్టవలస గ్రామాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. నందికొండ గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలియజేశారు.


పొందూరు, సరుబుజ్జిలి.. నందికొండ, ఆమదాలవలస.. కొర్లకోటల్లో కొలువైన గణనాథులు

ఆమదాలవలస/రూరల్: వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని గ్రామాలు, పట్టణంలో ప్రతి వీధిలోనూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకపూజలు నిర్వహించారు. పురపాలక సంఘం 12వవార్డు లక్ష్మీనగర్ వీధిలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావన పెంపొం దాలన్నారు. ఆమె వెంట తమ్మినేని విద్యాసాగర్, కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, బొయిన సునీత, టింకు, కమిటీ సభ్యులు ఎస్.బాబు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బూర్జ, కొల్లివలస, తోటవాడ, గుత్తావిల్లి, కేకేరాజపురం, చీడివలస, ఉప్పినివలస, లంకాం, అప్పలపేట తదితర గ్రామాల్లో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.


లక్ష్మీనగర్ వీధి వినాయక పూజలో పాల్గొన్న చైర్‌పర్సన్ తమ్మినేని గీత, అప్పలపేటలో కొలువైన గణనాథుడు

పోలీసుల పని తీరు భేష్

ఆమదాలవలస: ఆమదాలవలస పోలీసు స్టేషన్‌తోపాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఎస్పీ త్రివిక్రమవర్మ శనివారం తనిఖీ నిర్వహించారు. వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోలీసుల పనితీరును అభినందించారు. ఇటీవల కాలంలో బెంగాల్‌కు చెందిన అంతర్రాష్ట్ర ముఠా నుంచి రికవరీ చేసిన తీరు భేష్‌గా ఉందన్నారు. క్రైం పోలీసుల రివార్డును హెడ్ కానిస్టేబుల్ చక్రధర్‌కు అందించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ఆయనతో పాటు డీఎస్పీ భార్గవ నాయుడు, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ జి.వాసుదేవరావు ఉన్నారు.


రివార్డును అందిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

పర్యావరణాన్ని పరిరక్షించండి

దివంజిపేట (ఆమదాలవలస రూరల్): మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సర్పంచ్ జోగి చంద్రశేఖర్ అన్నారు. సైలాడ పంచాయతీ దివంజిపేటలో ఏపీఎం జి.నారాయణరావు అధ్యక్షతన శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు యడ్ల రాంబాబు, బాల గోపాలరావు, అంబల్ల వెంకట నారాయణ, సీసీ బి.అసిరయ్య, వీఏవో జోగి సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బూర్జ: సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యశాఖాధికారి తిరుపతిరావు తెలిపారు. బూర్జ, గుత్తావిల్లి పీహెచ్‌సీలను శనివారం సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం బాలింతలకోసం అందజేస్తున్న వివిధ రకాల పథకాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయనతోపాటు బూర్జ, గుత్తావిల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు చిరంజీవి, సత్యవతి, ఎంపీహెచ్‌ఈవో జనార్ధనరావు ఉన్నారు.

వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేయండి


ధర్నా చేస్తున్న వీఆర్‌ఏలు

ఆమదాలవలస రూరల్: తెల్ల రేషన్‌కార్డుకు వీఆర్‌ఏలను అర్హులుగా ఎంపిక చేయాలని వీఆర్‌ఏల సంఘ అధ్యక్షుడు బండి రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం వీఆర్‌ఏల ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగానే పేస్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏల్లో అర్హతలున్న వారిని అటెండర్లుగా, నైట్ వాచ్‌మెన్‌లుగా, వీఆర్వోలుగా పదోన్నతి కల్పిం చాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం నెరవేర్చాలని లేకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.త్రినాథరావు, కార్యదర్శి రాజేశ్వరరావు, సురేష్, ఎస్.రామారావు, గోవిందరావు, ఎస్.సరస్వతి, శ్రీదేవి, రాజులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లే ఆఫ్‌ను ఎత్తివేయండి


వినతి పత్రం అందిస్తున్న కాన్‌కాస్ట్ యూనియన్ నాయకులు

ఆమదాలవలస రూరల్: కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రకటించిన అక్రమ లే ఆఫ్‌ను ఎత్తివేయాలని విశాఖపట్నంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరహాలరెడ్డికి కాన్‌కాస్ట్ యూనియన్ నాయ కులు, సీఐటీయూ నాయకులు శనివారం వినతి పత్రం అందించారు. మండలంలోని దూసి కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులకు ఎటువంటి నోటీసులు అందించకుండా అక్రమ లే ఆఫ్‌ను ఇటీవల యాజమాన్యం ప్రకటించిందని, ఇది కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉందని ఆ వినతిలో పేర్కొన్నారు. లే ఆఫ్‌తో ఫ్యాక్టరీలో పనిచేసే 650 మంది కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. దీనిపై తక్షణమే స్పందించి యాజమాన్యంతో చర్చించి కార్మిక చట్టాలు ఉల్లంఘన కాకుండా కర్మాగారం తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

టీడీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస: టీడీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. పట్టణంలోని పేదల ఇళ్ల నిర్మాణానికి ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అమరావతి నుంచి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా భూమి పూజ చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కల్పించేందుకు చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బొడ్డేపల్లి రాము, తహసీల్దార్ ఎస్.బాబ్జీరావు, టీపీవో పి.కనకారావు, టీపీఎస్ టి.సీతారాం, రెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

పొందూరు: మండలంలోని పెనుబర్తి గ్రామానికి చెందిన చౌదరి బాపయ్య కుటుంబానికి మంజూరైన చంద్రన్న బీమా చెక్కును పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్య నారాయణ అందించారు. ఇటీవల మెరకముడిదాం వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో బాపయ్య మృతి చెందాడు. ఈమేరకు ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు ప్రమాదబీమా మృతుని కుటుంబానికి అందజేశారు.

జి.సిగడాం ఎస్ఐగా మధుసూదనరావు

జి.సిగడాం: జి సిగడాం ఎస్ఐగా మధుసూదనరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నర్సింహమూర్తి శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. రాజాం ఎస్ఐగా పనిచేస్తున్న మధుసూదనరావు బదిలీపై జి సిగడాం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు, దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాత్రివేళల్లో పలు కూడలి వద్ద గస్తీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టనున్నామన్నారు.

వాడవాడలా 'గణ' సంబరం

● ఊరూరా కొలువుదీరిన గణనాథులు ● ప్రత్యేక పూజలు చేసిన భక్తులు ● ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు





ఎచ్చెర్ల, రణస్థలంలో గణనాథుడికి పూజలు చేస్తున్న దృశ్యం



జి.సిగడాంలో..

ఎచ్చెర్ల : వినాయక చవితి సందర్భంగా శుక్రవారం నియోజకవర్గంలో గణనాథుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించారు. ఇక ఎచ్చెర్ల మండలంలోని ప్రతి గ్రామంలో వీధికి ఒకటికి రెండు వంతున గణపతి విగ్రహాలను ఏర్పాటుచేశారు. విభిన్న రీతుల్లో ప్రతిమలను తయారు చేయించి విశేష పూజలు నిర్వహించారు. తోట పాలెం కోనేరులో ఏర్పాటు చేసిన గణపతి ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రాత్రి వేళల్లో పలుచోట్ల సాంస్కృతిక, భజన కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు.

రణస్థలం : మండల వాసులు ఈ సారి మట్టివినాయక విగ్రహాలను పూజించేందుకు ఆసక్తి చూపారు. ఈ మేరకు రణస్థలం, గొల్లవీధిలో ఏర్పాటుచేసిన గణనాథుడి విగ్రహాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక బంటుపల్లిలో యువనేత నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మరువాడ, జీరుకొవ్వాడ గ్రామాల్లో ఎంపీపీ గొర్లె విజయకుమార్ ఆధ్వర్యంలో వినాయకుడికి పూజలు నిర్వహించారు. కొండములగాం, కమ్మసిగడాం, పైడిభీమవరం, కోష్ట, పతివాడపాలెం, పాతర్లపల్లి తదితర గ్రామాల్లోనూ వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జి.సిగడాం: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలం కేంద్రంలో రెడ్డిక వీధి,



లావేరు: తాళ్లవలసలో పూజలు చేస్తున్న దృశ్యం

కాపు వీధి, ఎస్సీ కాలనీలతో పాటు సుమారు 40 గ్రామాల్లో స్వామివారి మండపాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రాత్రులు భజనలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

లావేరు : లావేరు, తాళ్లవలస, తామాడ, బుడుమూరు, మురపాక, అదపాక, బెజ్జిపురం, వెంకటాపురం, సుభద్రపురం తదితర చోట్ల గణనాథుని విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. రాత్రి సమయాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మొత్తంగా వినాయక చవితి సందర్భంగా అన్ని గ్రామాల్లోనూ గడిచిన రెండు రోజులుగా పండగ వాతావరణం నెలకొంది.

చెరువుల తవ్వకాలపై దృష్టి



చెరువుల తొలగింపునకు సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఎచ్చెర్ల: సముద్ర తీరానికి 500 మీటర్ల లోపు చెరువుల తవ్వకాలపై రెవెన్యూ అధికారులు దృష్టిసారించారు. ఈ మేరకు శనివారం బొంతలకోడూరు రెవెన్యూ గ్రామ పరిధిలో సీఆర్‌జడ్ పరిధిలోని రొయ్యల చెరువులను గుర్తించారు. 11 ఎకరాల్లో 12 మంది రొయ్యల సాగునకు చెరువులు తవ్వినట్టు గుర్తించారు. తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు పర్యవేక్షణలో సర్వేయర్ ఎస్.రవి, రెవెన్యూ పరిశీలకులు కె.వైకుంఠరావు, వీఆర్వోలు బి.రాధాకృష్ణ, జి.పురుషోత్తం, కె.చంద్రరావు, ఎం.గోవిందరావు, బి.అరుణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి డి.ఆనందరావు ఆధ్వర్యంలో కోస్టల్ రెగ్యులైజేషన్ జోన్ యాక్ట్ ప్రకారం తొలగింపునకు చర్యలు చేపట్టారు. కుప్పిలి రెవెన్యూ గ్రామ పరిధిలో చెరువుల తొలగింపునకు గుర్తించనున్నారు.

బీజేపీతోనే సుపరిపాలన



మాట్లాడుతున్న సువ్వారి

జి.సిగడాం: బీజేపీతోనే సుపరిపాలన సాధ్యమని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సువ్వారి వెంకట సన్యాసిరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడారు. పేద ప్రజలు , గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బూత్‌స్థాయి కమిటీల ద్వారా బీజేపీ పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వజ్జిపర్తి రఘురాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పేడాడ జనార్దనరావు, టి.గోవిందరావు, మండలశాఖాధ్యక్షుడు టి.అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి మక్క శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పశువుల పెంపకంపై అప్రమత్తం



పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

చిల్లాపేటరాజాం (రణస్థలం): పశువుల పెంపకంపై రైతులు అప్రమ త్తంగా ఉండాలని డాక్టర్ దామోదర్‌రావు అన్నారు. శనివారం చిల్లపేట రాజాంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో పలు పశువులకు వైద్యసేవలు అందించారు. ఇటీవట గ్రామంలో కుక్కకాటుకు 8 పశువులు మృత్యువాత పడిన విషయం గ్రామస్థులు ఈ సందర్భంగా ఫిర్యాదు చేశారు. దీంతో పశువులకు రక్తనమూనాలు, ముత్ర పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమలు కుట్టడం వల్ల పశువులు పలువ్యాధులకు గురవు తాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

ఎచ్చెర్ల : ఎచ్చెర్లలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. నాలుగు నెలలు దాటిన దూడల నుంచి అన్ని పశువులకు ఈ టీకాలు వేయాలని పశువైద్యాధికారి డాక్టర్ అనుపమ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మెండ రాజారావు, ఎంపీటీసీ సభ్యురాలు జరుగుళ్ల విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పెంట(జి.సిగడాం): గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మక్క సాయిబాబునాయుడు అన్నారు. శనివారం పెంట గ్రామంలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. బీపీ, షుగర్ రోగులతో పాటు కంటి పరీక్షలు, ఒంటి నొప్పులు గల వారికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. మొత్తంగా రెండు వందలమంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 40 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేసినట్లు వైద్యాధికారి సునీత తెలిపారు.

ఆదర్శ వసతి గృహం పరిశీలన

తామాడ(లావేరు) : తామాడలో నూతనంగా నిర్మించిన ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని ఆశాఖ ఏడీ లక్ష్మణరావు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహంలో తాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం రూ. 15లక్షలను మం జూరు చేసిందన్నారు. మరో రెండు నెలల్లో దీన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ కేఎస్ సంధ్య, సీనియర్ సహాయకులు పాపారావు పాల్గొన్నారు.



వసతి గృహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

వాటర్ ట్యాంక్ లీక్‌తో ఇబ్బందులు



వాటర్ ట్యాంక్ ఇలా..

వాల్లెపేట (లావేరు) : వాల్లెపేటలో రక్షిత నీటి పథకం వాటర్ ట్యాంక్ మరమ్మతుకు గురైంది. దీంతో తాగు నీరు లీక్ అవుతుండడంతో గ్రామంలో ఉన్న సుమారు 400 మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన నెల రోజులుగా ఇదే పరిస్థితి నెలకొన్నా.. ఎవరూ స్పందించకపోవడంపై ఆ గ్రామస్థులు పెదవి విరుస్తున్నారు.



బుడగట్లపాలెం తీరంలో వ్యాప్‌కాస్ బృందం

బుడగట్లపాలెంలో వ్యాప్‌కాస్ బృందం పర్యటన

బుడగట్లపాలెం (ఎచ్చెర్ల) : తీర గ్రామమైన బుడగట్లపాలెంలో వ్యాప్‌కాస్ బృందం శనివారం పర్యటించింది. సముద్ర తీరాన్ని సందర్శించి జెట్టీ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అనంతరం ఇక్కడి మట్టిని సేకరించారు. మత్స్యశాఖ జేడీ డాక్టర్ కృష్ణమూర్తి, వ్యాప్‌కాస్ సభ్యులు పీటీ జోయ్, జి.గణేష్, సూరిబాబు, ఎఫ్‌డీవో సత్యనారాయణ, సర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు.

బైపాస్ సర్వే ప్రారంభం

రణస్థలం: జాతీయ రహదారి దన్నానపేట సమీపం నుంచి శనివారం రెవెన్యూ సిబ్బంది బైపాస్ సర్వే ప్రారంభించారు. బైపాస్ కారణంగా రావివలస వద్ద కొన్ని ఇళ్లు పోతున్నాయని, పలువురు సర్వేను అడ్డుకున్నారు. దీంతో రెండు వారాలుగా నిలిచిన సర్వే పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి.

బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి

అల్లివలస (రణస్థలం) : బడిఈడి పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏఎంవో జి.యోగానంద్ అన్నారు. శనివారం అల్లివలస గ్రామాన్ని ఆయన సందర్శించారు. గత ఏడాది జరిగిన సాధికారిత సర్వేలో అల్లివలస క్లస్టర్ పరిధిలో 290 మంది విద్యార్థులు బడిబయట ఉన్నట్లు గుర్తించామన్నారు. పాఠశాలకు 84 మంది విద్యార్థులు వస్తున్నట్లు అయన తెలిపారు. మిగిలిన విద్యార్థులు వలస వెళ్లారన్నారు. అనంతరం ఆయన అల్లివలస, జీరుపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులతో కొంత సమయం ముచ్చటించారు. చదువుకునే విద్యార్థులను పనిలో పెట్టొద్దని గ్రామ పెద్దలకు సూచించారు. విద్యార్థుల వలసల నివారణకు మత్స్యకార గ్రామాల్లో ప్రత్యే వసతి గృహాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందని, వాటిని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఎంఈవో ఏ త్రినాథరావు ఉన్నారు.



జీరుపాలెం గ్రామస్థులతో మాట్లాడుతున్న దృశ్యం

మదర్ థెరిసా సేవలు ఆదర్శనీయం

సారవకోట: మదర్ థెరిసా సేవలు మానవాళికి ఆదర్శనీయమని మండలంలోని అవలంగి జేబీటీ కాన్వెంట్ కరస్పాండెంట్ జె.మోహన్‌గాంధీ కొనియాడారు. మదర్‌థెరిసా 108వ జయంతి పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


థెరిసా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

చెత్త నిర్వహణ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి


చెత్త నిర్వాహణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కమిటీ సభ్యులు

నరసన్నపేట: చెత్త నిర్వాహణ కేంద్రాల పనితీరు మెరుగుపడాలి సాలిడ్‌వెస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు కె.హేమసుందర్ అన్నారు. స్థానిక చెత్తనిర్వాహణ సంస్థ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీల్లో చెత్త నుంచి ఆదాయం పొందేవిధంగా సన్నద్ధం చేస్తున్నామన్నారు. పోలాకి, నరసన్నపేట తదితర కేంద్రాల్లో యూనిట్ ప్రక్రియ ప్రారంభమైనట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటరాజు, సింహాచలం, కాళీప్రసాద్, ఎంపీడీవో విద్యాసాగర్, సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాకివలస పాఠశాలకు రూ.60వేలు వితరణ

మాకివలస (నరసన్నపేట): తాను చదువుకునే పాఠశాలకు చేయూతనిచ్చేందుకు పూర్వపు విద్యార్థి యాళ్ల అప్పారావు ముందుకు వచ్చారు. మాకివలస ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బెంచీల కోసం రూ.60వేల నగదు వితరణ చేశారు. ఈమేరకు శనివారం ఎంపీపీ శిమ్మ పార్వతి, సర్పంచ్ యాళ్ల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విశ్వభారతి విద్యార్థి ఎంపిక

నరసన్నపేట: స్థానిక విశ్వభారతి పాఠశాలకు చెందిన పి.సోమేశ్వరరావు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఈగల వేణుగోపాలరావు చెప్పారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఓసీ విభాగంలో సోమేశ్వరరావు ఇడుపులపాయి ప్రాంగణానికి ఎంపికైనట్లు చెప్పారు. పదోతరగతిలో పదికి పదిపాయింట్లు వచ్చాయన్నారు. ఈమేరకు సోమేశ్వరరావును అభినందించారు. కార్యక్రమంలో చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సోమేశ్వరరావును అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు

నరసన్నపేట: నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు ఇచ్చిన వారిగా నిలిచిపోతామని బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం నందిగాం ఉషారాణి అన్నారు. నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా పట్టణంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ చేపట్టారు.

కేజీబీవీ పాఠశాలకు తాగునీటి పథకం..

గంగివలస(పోలాకి): మండలంలోని గంగివలస కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో బాలికలకు తాగునీటి సమస్య తీరనుంది. పాఠశాల ఏర్పాటు చేసిన నాటినుంచి కేజీబీవీ పాఠశాల బాలికలు, సిబ్బంది తాగునీటి కోసం అవస్థలు పడ్డారు. ఎంపీపీ తమ్మినాన లక్ష్మి, ప్రతినిధి భూషణరావు ద్వారా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఎస్‌వో ఎం.సూర్యకళ వినతి పత్రం సమర్పించి సమస్యను వివరించడంతో గ్రామీణ నీటి విభాగ అధికారులు స్పందించి రూ9.5లక్షలు మంజూరు చేయించారు.

పాఠశాలల వసతులపై డీఈవోకు నివేదిక

జలుమూరు: పాఠశాలల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై పూర్తి నివేదిక తయారుచేసి డీఈవోకు నివేదిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏడీ జి.పగడాలమ్మ తెలిపారు. మండలంలోగల పలు పాఠశాలలను శనివారం పరిశీలించి మౌలిక వసతులు, రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలకు సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో తనిఖీచేసి పాఠశాలల పనితీరును పరిశీలిస్తున్నట్లు ఆమె వివరించారు. మండలం రాణ, చిన్నదూగాం, మాకివలస, తిమడాం, లింగన్నాయుడుపేట పాఠశాలలను పరిశీలించి మౌలిక వసతులపై నివేదిక సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. రాణ, చిన్నదూగాం పాఠశాలలకు ప్రహరీ సౌకర్యం లేదన్నారు. ఈ పరిశీలనలో ఎంఈవో బి.మాధవరావు, పలువురు సీఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుని ఉత్సవాలు

నరసన్నపేట: పట్టణంలో పలువీధుల్లో శుక్రవారం వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సినీ నటుడు ప్రభాష్ శ్రీను ఆధ్వర్యంలో కొత్తవీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జి.చిట్టిబాబు, జడ్పీటీసీ ప్రతినిధి చింతు పాపారావు, ఎంపీటీసీ సభ్యురాలు నేతింటి భారతి, పీస కృష్ణ, గెంబలి బాబురావు, నేతింటి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంబికా దర్బార్ భక్తి కంపెనీ వారు ఎనిమిదడుగుల అగరవత్తును వెలిగించారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పీరు యర్రయ్య, కమిటీ సభ్యులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భవానీపురం యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తులాభారం ఆకారంలో ఏర్పాటు చేశారు. జమ్ములో మహాకాళీ అవతారంలో ఏర్పాటు చేసిన విగ్రహం ఆకట్టుకుంది.


నరసన్నపేటలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బగ్గు, సారవకోట, జలుమూరుల్లో కొలువైన గణనాథులు


పోలాకిలోని కంబకాయలో వినాయకుని మట్టి విగ్రహానికి పూజలు చేస్తున్న గ్రామ యువకులు

కొలువు దీరిన గణనాథులు

సారవకోట: సారవకోటలోని కూరాకుల వీధి, కోలనీ, అలుదు, బుడితి గామాల్లో భారీ గణనాథులు కొలువు దీరారు. మండలంలోని ప్రతి గ్రామంలో వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సారవకోట కోలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం పలువురిని ఆకట్టుకుంటోంది. వినాయక ఉత్సవాలు పురస్కరించుకుని చిన్నకిట్టాలపాడు గ్రామంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జలుమూరు: మండలంలోగల అన్ని గ్రామాల్లో గణేశుని ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని శ్రీముఖలింగం, నగిరికటకం, అచ్యుతాపురం, కొమనాపల్లి, చల్లవానిపేట, జలుమూరు, లింగాలవలస తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. శ్రీముఖలింగం క్షేత్రంలోగల సాక్షిగణపతికి దేవాదాయశాఖ అధికారులు, అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఈవో వీవీ సూర్యనారాయణ, అర్చకులు సింహాచలం, సూర సత్యనారాయణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పోలాకి: మండలంలోని గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. యువకులు పెద్ద పెద్ద మండపాలు ఏర్పాటుచేసి తన భక్తిని చాటుకున్నారు.

నౌతల ప్రాంతంలో నీట మునిగిన పొలాలు

సారవకోట: మండలంలోని నౌతల, హిరమండలం, పాతపట్నం తదితర ప్రాంతాల్లో శుక్రవారం సాయింత్రం కురిసిన కుంభవృష్టి వర్షానికి గెడ్డలు, కాలువలు, మహేంద్రతనయ నది పొంగి ప్రవహించాయి. దీంతో నౌతల రెవెన్యూ గ్రూపులో 200ఎకరాల వరకు పంట పొలాలు నీట మునిగాయి. మహేంద్రతనయ నది, నౌతల పెద్ద గెడ్డ, పొగడవిల్లి గెడ్డల్లో నీరు ఉధృతంగా ప్రవహించడంతో నీరు పొలాలవైపు తరలింది. దీంతో పొలాలు చెరువును తలపించే విధంగా ఉన్నాయి. అలాగే నౌతల నుంచి హిరమండలం వైపు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిలో మాళువ ఈశ్వరాలయం సమీపంలో రోడ్డుకు ఇరు వైపులా రంధ్రాలు ఏర్పడ్డాయి. దీంతో పాతపట్నం నుంచి హిరమండలం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఈ రోడ్డులో ప్రయాణించలేక నౌతల కూడలి వరకు ప్రయాణింపజేశారు.


చెరువును తలపిస్తోన్న పొలాలు, రహదారి కుంగిన దృశ్యం

పీహెచ్‌సీ భవన నిర్మాణ పనుల పరిశీలన

పోలాకి: పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో రూ.1.20లక్షలతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్ డెవలప్‌మెంట్ కంట్రోల్ కమిటీ విశాఖపట్నం ఎస్‌ఈ ఐ.శ్యాంబాబు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా నిర్వాహకులతో మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. లేకుంటే బిల్లులు విడుదల చేసే ప్రసక్తే లేదన్నారు. 2018 జనవరి నెలలో ఆరోగ్య కేంద్ర భవనాలను ప్రారంభోత్సవం చేయించే విధంగా నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. డోల ఆరోగ్య కేంద్ర భవనానికి డిస్‌మేంటిల్ చేయడంగాని, హౌస్ రెంట్ ఎలవెన్స్ కట్‌చేయకుండా చూడడం గాని చేయాలని సంబంధిత ఆరోగ్య కేంద్ర ప్రతినిధి మెండ అనూరాదా ప్రసాద్ కోరారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ఈఈ కె.రాంబాబు, డీఈ బీవీఎన్ ప్రసాద్, గుత్తేదారు బి.త్రినాధరావు, వైద్యాధికారి శిమ్మఇందుసింహా, వైద్యప్రతినిధులు శ్యాం, రాము పాల్గొన్నారు.


వైద్యాధికారులతో మాట్లాడుతున్న ఏపీ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్ డెవలప్‌మెంట్ కంట్రోల్ ఎస్‌ఈ

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

సారవకోట: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని టీడీపీ మండల నాయకులు కత్తిరి వెంకటరమణ ప్రజలను కోరారు. మండ లంలోని గుమ్మపాడు రోడ్డులో ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్‌ను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు, ఏపీఎం కె.ఈశ్వరరావు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట: పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను నాటాలని ఎంపీపీ శిమ్మ పార్వతి అన్నారు. మాకివలస పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి కుటుంబం మొక్క నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, సర్పంచ్ యాళ్ల వేణుగోపాలరావు, టీడీపీ మండల అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


సారవకోటలోని గుమ్మపాడు, నరసన్నపేటల్లో మొక్కలు నాటుతున్న దృశ్యం

చిన్నకోడూరుకు సీసీ రహదారి నిర్మాణం

పోలాకి: బెలమర పంచాయతీ చిన్నకోడూరు గ్రామానికి సీసీ రహదారి పనులు ప్రారంభమయ్యాయి. రహదారి నిర్మాణానికి పంచాయతీ, ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు కలుపుకుని మొత్తం రూ.15 లక్షలు మంజూరు చేశారని నిర్వాహకుడు చింతు సింహాద్రి చెప్పారు. నిధుల మంజూరుకు కృషిచేసిన రాజకీయపెద్దలకు అధికారులకు సర్పంచ్ అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు బూట్ల వితరణ


బూట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పోలాకి: రాళ్లపాడు పంచాయతీ ముప్పిడి పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ చిట్టి పావనీ సింహాచలం ఆర్థిక సాయంతో బూట్లు వితరణగా అందజేశారు. త్వరలో బెంచీలు వితరణగా అందజేస్తానని సర్పంచ్ ప్రతినిధి సింహాచలం ప్రకటించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తూలుగు శ్రీనివాసరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

శ్రీరామపురం(నరసన్నపేట): మండలంలోని శ్రీరామపురంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 25న బుక్‌చేసిన వారికి, ఈనెల 23న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు సోమవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి	-	ఆనందో బ్రహ్మ
రాజేశ్వరి	-	వివేకం
శ్రీవెంకటేశ్వర	-	జయ జానకి నాయక

ప్రత్యేక పశువైద్య శిబిరం

వీరఘట్టం: కడకెల్ల, నడిమికెల్ల గ్రామాల్లో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గాలి కుంటువ్యాధి నివారణకు సుమారు 600 పశువులకు వ్యాక్సిన్లు వేశారు. వీరఘట్టం, తూడి పశువైద్యాధికారులు భాగ్యరాజు, అనిల్, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పశువులకు వ్యాక్సిన్‌లు వేస్తున్న భాగ్యరాజు →

గణనాథా.. నమోస్తుతే..

పాలకొండ టౌన్: గణనాథుని ఉత్సవాలు వాడవాడలా ఆనందోత్సాహాల నడుమ శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలు గ్రామాలు, పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద భారీ గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేసి విద్యుత్ అలంకరణలను ఏర్పాటు చేశాయి. మూడు, ఐదు, తొమ్మిది రాత్రుల ఉత్సవాలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. మంటపాలను అన్ని హంగులతో అలంకరించారు. పట్టణ ప్రధాన వీధులన్నీ విద్యుత్ కాంతులీనుతున్నాయి. కోటదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలోని దుర్గా గణపతి ఆలయంలో అర్చకుడు బంకుపల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. జెట్టివారి వీధిలో భారీ సెట్టింగ్‌లతో గణనాథుని ఏర్పాటు చేశారు. మెయిన్ రోడ్డులో అయ్యప్ప రెసిడెన్సీ వద్ద, ఆంజనేయ కాలనీ, మేదరవీధి, కొత్తవీధి, గటాల డెప్పివీధి, గారమ్మ కాలనీ, నాగవంశం వీధి, కొండవీధి, కోమటిపేట తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉదయం, సాయం సమయాల్లో ప్రత్యేక పూజలు, గణపతి హోమాలను నిర్వహిస్తున్నారు. కోటదుర్గమ్మ ఆలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆలయ కమిటీ చైర్మన్ దుప్పాడ పాపి నాయుడు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

ఏలాంలో భారీ వినాయకుడు

ఏలాం కూడలిలో 15 అడుగుల భారీ విగ్రహాన్ని నగరపంచాయతీ అభివృద్ధి కమిటీ కన్వీనర్, ఉత్సవ కమిటీ చైర్మన్ పల్లా కొండలరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రతి ఇక్కడ వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సహజ సిద్ధమైన మట్టితో విగ్ర హాన్ని రూపొందించి పర్యావరణ పరిరక్షణ దిశగా పాటుపడుతున్నారు. చైర్‌పర్సన్ పల్లా విజయ నిర్మల, పల్లా కొండలరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలాం వినాయకుడి వద్ద కౌన్సిలర్ శిల్లా బ్రహ్మాజీ 15 కిలోల లడ్డూ ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ లడ్డూను నవరాత్రి ఉత్సవాల ముగింపు రోజున బహిరంగ వేలం వేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా పలు మందిరాల వద్ద ప్రత్యేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పట్టణ వాసులు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



ఆంజనేయ సెంటర్‌లో పూజలందుకుంటూ..



పాలకొండ పట్టణంలోని శంకర్ రెసిడెన్సీ, సీతారామ కల్యాణ మంటపం, నాగవంశం వీధిలో కొలువుదీరిన గణనాథులు

వాడవాడలా చవితి సంబరాలు

సీతంపేట: సీతంపేట మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. సీతం పేట, దేవనాపురం, గొయిది, పెదరామ, కొత్త పనుకువలస, హడ్డుబంగి, కుసిమి తదితర గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాథుని విగ్రహాలు ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పలు కూడళ్లలో ఐదు, తొమ్మిది రోజుల పాటు ఉత్సవాల ను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



సీతంపేటలో...

వీరఘట్టం: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వరసిద్ధి వినాయక ఉత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. పలు చోట్ల భారీ వినాయక ప్రతిమలను మంగళ వాయిద్యాలతో తీసుకు వచ్చి ప్రతిష్ఠించారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగురోడ్ల కూడలి, బస్టాండ్, కూరాకులవీధి, జూనియర్ కళాశాల కూడలి, తెలగ, వడ్డి, రజక, అంధవరపు వీ ధుల్లో ఆదిదేవుని విగ్రహాలను వివిధ రూపాల్లో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌వీ ఎల్‌ఎన్ శర్మయాజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



వీరఘట్టం జూనియర్ కళాశాల సమీపంలో..

విద్యతో పాటు వినయాన్ని అలవరచుకోండి

పాలకొండ రూరల్: విద్యార్థులు విద్యతో పాటు వినయాన్ని అలవరచుకోవాలని, అప్పుడే ఉన్నత స్థానాలు పొందేందుకు అవకాశం ఉంటుందని సత్యసాయి సేవా సమితి సభ్యుడు ఎన్వీ రమణ అన్నారు. శనివారం గాయత్రి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విద్యార్థుల కు మానవతా విలువలపై అవగాహన కల్పించారు.

గుణం లేని జీవితం దీపం లేని గుడి వంటిదని, గుణం కంటే మించిన బలం వేరొకటి ఉండదని ఆయన పేర్కొన్నారు. సత్ప్రవర్తన, సద్బుద్ధి, సత్యనిరతి, భక్తి, క్రమశిక్షణ, కర్తవ్యపాలన అలవరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సింహాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

సినిమాలు

పాలకొండ

శ్రీరామ-నేనే రాజు నేనే మంత్రి

శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం

బీఎంఆర్- జయ జానకి నాయక

ప్రతిభను వెలికి తీసేందుకే పోటీలు



విజేతలను అభినందిస్తున్న పీవో శివశంకర్, కబడ్డీ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

సీతంపేట: గిరిజన యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు క్రీడాపోటీలు దోహదపడతాయని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ అన్నారు. నెల నెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా గిరి ఒలింపిక్స్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజైన శనివారం వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ ఆటల పోటీలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలల్లోని గిరిజన విద్యార్థులకు నాలుగు రోజులపాటు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే గిరిజన యువతకు రెండు రోజుల పాటు క్రీడా పోటీలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రికెట్ పోటీలకు 36 జట్లు, కబడ్డీకి 40 జట్లు, వాలీబాల్ పోటీలకు 32 జట్లు పాల్గొన్నాయన్నారు. ఈ పోటీల్లో 900 మంది యువతీ యువకులు పాల్గొంటున్నారని వివరించారు. మారుమూల గ్రామాల్లో ఎంతోమంది గిరిజన యువతీ యువకులు క్రీడా ప్రతిభ కలిగి ఉన్నారని, వారిలో ఆత్మ విశ్వా సం పెంపొందించేందుకు ఈ క్రీడాపోటీలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ఇప్పటికే శ్రీకాకుళం, దోనుబాయి జట్లు వాలీబాల్‌లో ఫైనల్స్‌కు చేరుకున్నాయన్నారు. ఈసందర్భంగా మొదటి రోజు గెలుపొందిన విజేతలకు ఆయన అభినందించారు.

కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహన్‌రావు, పీడీలు ఆర్‌సీ రెడ్డి, విక్రమ్ అరుణ్ భాస్కర్, జేవీ రెడ్డి, ఎం.వాసుదేవాచారి, రమణయ్య, జె.భాస్కరరావు, వై.బసవరాజు, ఎం. వనజాక్షి, కామేశ్వరి, అక్బర్, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

థెరిస్సా సేవలు చిరస్మరణీయం

పాలకొండ రూరల్: నిస్సహాయ స్థితిలో ఉన్న అనాథలకు విశ్వ మాత మదర్ థెరిస్సా చేసిన సేవలు చిరస్మరణీయమని నగర పంచాయతీ అభివృద్ధి కమిటీ సమన్వయకర్త పల్లా కొండలరావు అన్నారు. థెరిస్సా అనాథ వృద్ధుల సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆమె జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవత్వం మూర్తీభవిం చిన ఆమె నిరుపేద అనాథలను అక్కున చేర్చుకున్నారన్నారు. చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ కాండ్రేగుల శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న కొండలరావు

రికార్డులు సక్రమంగా నిర్వహించండి

పాలకొండ రూరల్: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనుల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఉపాధి హామీ ఏపీడీ కె.లోకేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామస్థాయిలో చేపట్టిన ఉపాధి పనులన్నింటి వివరాలు రికార్డుల్లో పొందుపరచాలని సూచించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులకు సంబంధించి ప్రతి గురువారం సమావేశం నిర్వహించి చర్చించిన అంశాలను రికార్డు ల్లో నమోదు చేయాలన్నారు. మండలంలో వేతనదారులకు 4.31 లక్షలు పని దినాలు లక్ష్యంగా కాగా ఇప్పటి వరకు 3.41 లక్షల పని దినాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన లక్ష్యం మార్చి 31లోగా పూర్తి చేస్తామన్నారు.



మాట్లాడుతున్న ఏపీడీ లోకేశ్వరరావు

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా 'మహేంద్ర'

పాతపట్నం: స్థానిక మహేంద్ర డిగ్రీ కళాశాల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా ఎంపికైనట్లు కరస్పాండెంట్ శాసనపురి మధుబాబు తెలిపారు. గ్రామీణ పట్టణ గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధికి ఉచిత శిక్షణ ఇచ్చి ప్రైవేటు, బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిబిలిటీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్వహించేందుకు ఒప్పందం కుదిరినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా జాబ్‌మేళాల నిర్వాహణకు విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సులు నిర్వహించి ఆ సమయాల్లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వాడవాడలా కొలువైన గణనాథుడు

పాతపట్నం: వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం మండలంలో వాడవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక దువ్వార వీధి, కోటగుడ్డి కాలనీ, నాగవంశపువీధిలో పోటాపోటీగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కూడా భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. అచ్యుతాపురం, కొరసవాడ, కాగువాడ, చంగుడి గ్రామాల ప్రధాన కూడళ్లలో భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు.

మెళియాపుట్టిలో...

మెళియాపుట్టి: మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మెళియాపుట్టి రాజావీధి, భాగ్యనగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, వేణుగోపాల స్వామి ఆలయం, రెడ్డీబజార్ కూడళ్లలో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు వినాయక మండపాలు కొతవరకూ నానిపోయాయి. గొప్పిలి, చాపర, వసుంధర, కొసమాళ, హీరాపురం, జాడుపల్లి ప్రాంతాల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొత్తూరులో...

కొత్తూరు: మండలంలో వినాయక చవితిని వైభవంగా నిర్వహించారు. కొత్తూరు, నివగాం, పారాపురం, మెట్టూరు తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మండపాలవద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.


మెళియాపుట్టిలో బంగారు రంగుతో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం


హిరమండలం: మట్టితో చేసిన పర్యావరణ వినాయకుడు

ఎల్.ఎన్.పేటలో...

ఎల్.ఎన్.పేట: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరిపారు. మోదుగవలస కాలనీలో ప్రతిష్ఠించిన 45 అడుగుల మట్టి విగ్రహం అందర్నీ ఆకట్టుకుంది. ఎల్.ఎన్.పేట, పెద్దకోట, తురకపేట, శ్రీనివాసనగర్, చింతలబడవంజ, రావిచెంద్రి, బొర్రంపేట, మల్లికార్జునపురం, డొంకలబడవంజ, ధనుకువాడ, మిరియాపల్లి, దబ్బపాడు, పూశాం, శ్యామలాపురం, యంబరాం, కొమ్మువలస, గొట్టిపల్లి, కృష్ణాపురంలో విగ్రహాలను ప్రతిష్ఠించి పూజ లు చేశారు.

హిరమండలంలో...

హిరమండలం: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవరశెట్టి వీధిలో మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్ఠించారు. అలాగే పాత హిరమండలం పోస్టాఫీసు సమీపంలో శివుని ఒడిలో గణపతి, కోరాడ, ధనుపురం గ్రామాల్లో రథంపై గణపతి, బ్యారేజీ సెంటర్‌లో సర్పంపై కూర్చున్న గణపతి ఇలా రకరకాల ఆకృతుల్లో విగ్రహాలు ఏర్పాటు చేశారు.

'సబ్జెక్టుపై విద్యార్థులకు ఆసక్తి కలిగించాలి'


విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న టీచర్లు

మెళియాపుట్టి: గిరిజన విద్యార్థులకు సబ్జెక్టుపై ఆసక్తి కలిగేవిధంగా బోధిస్తేనే మంచిదని ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎస్.అప్పలనాయుడు, గణిత, ఎన్ఎస్ ఉపాధ్యాయులు సిహెచ్.జ్యోతి, నల్లయ్య అన్నారు. శనివారం వారు బందపల్లి గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై ఉన్న సామర్థ్యాన్ని పరిశీలించారు. సబ్జెక్టులపై ఉన్న భయాన్ని పోగట్టాలని చెప్పారు. ఉపాధ్యాయులను బట్టే సబ్జెక్టులపై విద్యార్థులకు ఆసక్తి ఉంటుందన్నారు. ఆట, పాటలతో పాఠాలు చెబితేనే విద్యార్థులకు హుషారు కలిగి సబ్జెక్టుపై అవగాహన పెంపొందించుకోగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సిహెచ్.నాగేశ్వరరావు, పాపారావు, పొట్నూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం పంపిణీ


తక్షణ సాయం పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

తెంబూరు(పాతపట్నం): మండల పరిధి తెంబూరుకి చెందిన ఎల్.రామారావు ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య భోగెమ్మకు చంద్రన్న బీమ తక్షణ సాయంగా రూ.5 వేల నగదు శనివారం టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల లక్ష్మయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా సామాన్యులకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బమ్మిడి సింహాచలం, తెలుగు యువత నాయకుడు పడాల తిరుపతిరావు, బీమా మిత్ర ఎ.ఈశ్వరి తదిరతరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించే వరకూ రిలే నిరశన'


రిలే నిరాహార దీక్ష శిబిరంలో వీఆర్ఏలు

కొత్తూరు: సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తామని వీఆర్ఏల సంఘం నాయకుడు తిరుపతిరావు చెప్పారు. శనివారం ఆయన స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. వీఆర్ఏలకు ఉద్యోగ భద్రతతోపాటు పదోన్నతులు కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

'డ్రాపౌట్లను గుర్తించి పాఠశాలల్లో చేర్పించండి'

కొత్తూరు: గ్రామాల్లో బడిబయట ఉన్న వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు సీఆర్‌పీలు కృషి చేయాలని రాజీవ్ విద్యా మిషన్ ప్రత్యమ్నాయ పాఠశాల కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ అన్నారు. శనివారం ఆయన కొత్తూరు, లోతుగెడ్డ గ్రామాల్లో సీఆర్‌పీలు చేస్తున్న సర్వేను పరిశీలించారు. గ్రామాల్లో సమగ్రంగా సర్వే చేసి బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. బడిబయట విద్యార్థులు లేకుండా చూడాలని చెప్పారు. ఆయన వెంట ఎంఈవో త్రినాథరావు తదితరులు ఉన్నారు.

'నిర్వాసితులపై కేసులు ఎత్తివేయాల్సిందే'


పోలీసులతో వాదిస్తున్న లాయర్లు

హిరమండలం: వంశధార నిర్వాసితులపై కేసులు ఎత్తివేయాలని జిల్లా న్యాయవాదుల సంఘం సభ్యులు మామిడి క్రాంతి, బొడ్డేపల్లి మోహనరావు డిమాండ్ చేశారు. వంశధార నిర్వాసిత గ్రామాల్లో ఇటీవల జరిగిన సంఘటనల వివరాలు, నిర్వాసితుల సమస్యలు తెలుసుకునేందుకు 10 మంది సభ్యుల బృందం శనివారం హిరమండలం వచ్చింది. అయితే వీరిని పాతపట్నం సీఐ ప్రకాశరావు అడ్డుకుని 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉందని చెప్పారు. అయినప్పటికీ పాడలి జంక్షన్‌కు న్యాయవాదులు చేరడంతో పోలీసులు భారీగా వచ్చి వారిని అడ్డుకున్నారు. నిర్వాసిత గ్రామాలకు వెళ్లాలంటే ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరని సీఐ స్పష్టం చేశారు. దీంతో వారంతా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉన్న డీఎస్పీ సుబ్రమణ్యంను కలిసి అనుమతి అడిగినప్పటికీ ఇవ్వలేదు. దీంతో లాయర్లు నినాదాలు చేస్తూ బయటకు వచ్చారు. పాత భూసేకరణ చట్టం రద్దయిందని, 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా జిల్లా న్యాయవాదుల సంఘం తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుంపల రమణారావు, ఎం.అప్పారావు, డొంకాన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీటమునిగిన పొలాలు


రోడ్డుపై చేరిన నీరు

హిరమండలం: వారం రోజులుగా సాయంత్రం పూట కురుస్తున్న భారీ వర్షాలకు ధనుపురం రెవెన్యూ పరిధిలోని పంట భూములు ముంపునకు గురైనాయి. సుమారు 500 ఎకారాల పంట ముంపునకు గురైనట్టు రైతులు చెబుతున్నారు. గొండపై నుంచి భారీగా నీరు వచ్చి చేరడంతో పొగడవిల్లి గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో పాతపట్నం-శ్రీకాకుళం రహదారిపై నేరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది.

రేపు ఉచిత నేత్ర వైద్య శిబిరం

కొత్తూరు: స్థానిక వేంకటేశ్వర కళ్యాణ మండపంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు శంకర్ ఫౌండేషన్ ప్రతినిధి రామారావు తెలిపారు. ఈ నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'మదర్ థెరిస్సా సేవలు జాతికి స్ఫూర్తిదాయకం'

పాతపట్నం: మదర్ థెరిస్సా సేవలు జాతికి స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. మదర్ థెరిస్సా జయంతిని స్థానిక ఆల్ ఆంధ్రా రోడ్డులోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల, కొరసవాడ జడ్పీ ఉన్నత పాఠశాలలోనూ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సేవకు నిలువెత్తురూపంగా థెరిస్సా నిలిచారన్నారు. ముందుగా ఆమె విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు పి.రామరాజు, కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.


పాతపట్నం: మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలను వేస్తున్న దృశ్యం


ఎల్.ఎన్.పేట: థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం

ఎల్.ఎన్.పేట: మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయమని ఠాగూర్ ఎడ్యుకేషనల్ అండ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పెద్దకోట వెంకటరావు అన్నారు. తురకపేట జంక్షన్‌లోని శ్రీవెంకటేశ్వర పాఠశాలలో థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీయురాలైనప్పటికీ భారతదేశంలో ప్రజలకు ఆమె చేసిన సేవలు ఎనలేనివని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సుజాత, కె.తవుడు, ఆర్.వాణిశ్రీ, సంతోష్‌కుమార్, ఎ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: వివేకం

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: అర్జున్‌రెడ్డి

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


మాట్లాడుతున్న భాస్కరభట్ల..

పాత శ్రీకాకుళం: ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుందని...ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికభావాలను అలవరచుకోవాలి ఆధ్యాత్మికవేత్త భాస్కరబట్ల శ్రీరామ్మూర్తి సూచించారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో గణపతి ఆధ్యాత్మిక, సాహిత్య ప్రవచనాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శనివారం శ్రీరామ్మూర్తి ఆధ్యాత్మిక ప్రవచనమిచ్చారు. శమంతకోపాఖ్యానం వినడం వల్ల ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులును ఉపనిషన్మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్, కార్యదర్శి కామేశ్వరరావు సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ మందుల మోహనరావు, డాక్టర్ బి.కోమలరావు పాల్గొన్నారు.

గణేష్ మహరాజ్‌కీ జై..

- ఆనందోత్సాహాల నడుమ 'చవితి' సంబరాలు ప్రారంభం
- ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు

రాజాంరూరల్/రాజాంఅర్బన్: వినాయక చవితి సంబరాలను శుక్రవారం వాడ వాడలా ఘనంగా ప్రారంభించారు. పట్టణంలోని రాణావీధి సమీపంలో ఎంఆర్‌కే యూత్ ఆధ్వర్యంలో భారీ విగ్రహం ఏర్పాటు చేశారు. భారీ సెట్టింగులు, విద్యుత్ దీప కాంతులు ఏర్పాటు చేయడంతో పట్టణ వాసులు తరలివచ్చి గణనాథుని దర్శించుకున్నారు. బహుబలి సినిమా సెట్టింగ్ రూపంలో విగ్రహం ముందు భాగంలో ఏర్పాట్లు చేశా రు. మారుతీ నగర్ కాలనీ, సాయినగర్ ప్ర ధాన మార్గాలతో పాటు కొండంపేట, పొనుగుటివలస, డోలపేట, వస్త్రపురి కాలనీ తదితర ప్రాంతాల్లో గణేశ విగ్రహాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీలక్ష్మీ జ్యూట్‌మిల్లు ఆవరణలో ఏజీఎం జె.వెంకటరమణ, కేశవ జ్యూట్‌మిల్లు ఆవరణలో ఏజీఎం జగన్మోహనరావు ఆధ్వర్యంలో గణనాథులను ఏర్పాటు చేసి పూజలు చేశారు. కంచరాం, రాజయ్యపేట, ఒమ్మి, గడిముడిదాం, ఆగూరు, పొగిరి, బొ ద్దాం, మారేడుబాక, పెనుబాక, గార్రాజు చీపురపల్లి తదితర గ్రామాల్లో భారీ విగ్రహా లను ప్రతిష్ఠించారు. గడిముడిదాంలో పాఠశాల ఉపాధ్యాయుడు కుదమ తిరుమలరావు పాఠశాల విద్యార్థులతో పూజలు నిర్వహించారు.

వంగర: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక యువత బృందాలుగా ఏర్పడి వినాయక విగ్ర హాలను ప్రతిష్ఠించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ అలంకరణలతో వీధులు శోభాయమానంగా కనిపిస్తున్నాయి. బాగేంపేట, నీలయ్యవలస, అరసాడ, వంగర, ఎంఎస్‌ఆర్‌పురంలలో గణేష్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. సా యంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు భజనలు ఏర్పాటు చేస్తున్నారు. మడ్డువలస సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, వంగర కస్తూర్బా పాఠశాలలతో పాటు వసతి గృహాల్లో గణేశ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

సంతకవిటి: గణనాథుని ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. అన్ని వీధులు, గ్రామాల్లో అన్ని వర్గాల వారు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. త్రిరాత్రి, నవరాత్రి ఉత్సవాలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

గరికిపా డు, సంతకవిటి, మందరాడ, చిన్నయ్యపేట, మామిడపల్లి, సిరిపురం, హొంజరాం, శ్రీహరినాయుడుపేట, కృష్ణంవలస, తాలాడ, బొద్దూరు, కావలి, వాల్తేరు తదితర గ్రామాల్లో వినాయకుని ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్థులు ఏర్పాట్లు చేశారు. వీధులను అందంగా అలంకరించారు.


వస్త్రపురి కాలనీలో...


కుమ్మర వీధిలో..


గడిముడిదాంలో..


లక్ష్మీ జ్యూట్ మిల్లు ఆవరణలో..


వంగర: గురుకులంలో...


వంగరలో పూజలు చేస్తున్న భక్తులు


సంతకవిటిలో..


సంతకవిటి: గరికిపాడులో...

మొక్కలు నాటి సంరక్షించండి


మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు

సంతకవిటి: ప్రతి విద్యార్థి పాఠశాలల్లో మొక్కలు నాటి సంరక్షిం చాలని సిరిపురం హెచ్‌ఎం మన్మథరావు అన్నారు. శనివారం ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి సాయికుమార్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో హరనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పచ్చదనం

పనుకువలస (పాలకొండ టౌన్): మొక్కల పెంపకం ద్వారా పచ్చదనంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు అన్నారు. శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా పనుకువలస, వాటపాగు గ్రామాల్లో మొక్క లు నాటారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్య త తీసుకోవాలన్నారు. బెజ్జి గ్రామంలో టీడీపీ అధికార ప్రతినిధి కర్నేన అప్పల నాయుడు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ధనుంజయరావు, సర్పంచ్ కె.చంద్ర శేఖర్, చిత్రిక ప్రసాద్, వి.జగన్నాథంనాయుడు, గవర గురునాథరావు, ఏపీవో సాగర్ తదితరులు పాల్గొన్నారు.


పనుకువలసలో మొక్క నాటుతున్న జడ్పీటీసీ సభ్యుడు

'సమస్యలు పరిష్కరించకపోవడం దారుణం'





వంగర, పాలకొండల్లో రిలే దీక్షలు చేస్తున్న వీఆర్‌ఏలు

వంగర: వీఆర్‌ఏలు కొన్నేళ్లుగా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని సీఐటీయూ మండల కార్యదర్శి డర్రు రాంబాబు విమర్శించారు.

శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గ్రామ రెవెన్యూసేవకులకు రూ.15 వేలు వేత నం ప్రకటించడంతో పాటు అనేక సంక్షేమ కార్య క్రమాలు అమలు చేస్తోందన్నారు. అదేరీతిలో రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాంబాబు, శ్రీను, సాంబయ్య, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంతవరకూ పోరాటం

పాలకొండ టౌన్: వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించేంతవరకూ పోరాటం చేస్తామని ఆ సంఘ నాయకులు జామి దుర్గారావు, వై.ప్రసాద్ అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఆర్‌ఏలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పనికి తగిన వేతనం అందించకపోవడం అన్యాయమన్నారు. గతంలో హామీలిచ్చినా నేటికీ అవి అమలు చేయడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎన్.లక్ష్మణరావు, అప్పలస్వామి, సీహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రెమ్యూనరేషన్ చెల్లించండి

సంతకవిటి: గత వేసవిలో ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మే 22 నుంచి 26 వరకు శిక్షణ ఇచ్చిన డీఆర్పీలకు తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లించాలని డీటీఎఫ్ జిల్లాకార్యదర్శి పూజారి హరిప్రసన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఆర్వీఎం అధికారులు స్పందించి నగదు జమ చేయాలని కోరారు.

30న రైతులకు అవగాహన సదస్సు

కలెక్టరేట్: ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 30న 'సంకల్ప సే సిద్ధి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.చిన్నంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల ఆదాయం పెంపుపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ అదేశాలతో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సూచనలు మేరకు చేపడుతున్న కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే సం కల్పంతో ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తోందని చెప్పారు.కార్యక్రమానికి ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ కె.ధనంజయరెడ్డి హాజరుకానున్నారని చెప్పారు.

సీఐ, ఎస్ఐల బాధ్యతల స్వీకరణ


వీరాకుమార్, సీఐ

రాజాంరూరల్: రాజాం రూరల్ సీఐగా ఎం.వీరాకుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సీఐ శేఖర్‌బాబు వీఆర్‌గా బదిలీ చేయడంతో ఆయన స్థానంలో విజయనగరంలో పనిచేస్తున్న వీరాకుమార్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. రాజాం ఎస్ఐగా పనిచేసిన మధుసూదనరావును జి.సిగడాంకు బదిలీ చేయగా ఆయన స్థానంలో ఇ.ఈశ్వరరావును విజయనగరం నుంచి నియమించగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సీఐ విలేఖరులతో మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని, ఇసుక అక్రమ తరలింపును అరికట్టేందుకు చర్యలు చేపడతామన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

- మహిళలను చైతన్యపరచాల్సిన బాధ్యత మహిళా సంఘాలదే..
- సీనియర్ జడ్జి శోభాకుమారి



ఐసీడీఎస్ సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

రాజాంరూరల్: చట్టాలపై మహిళలు పూర్తిగా అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ బాధ్యత మహిళా సంఘాల సభ్యులు స్వీకరించాలని సీనియర్ సివిల్ జడ్జి బి.శోభాకుమారి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తప్పని సరిగా రశీదు అడిగి తీసుకోవాలన్నారు. దీనివల్ల ఆ వస్తువు నాణ్యతగా లేకుంటే ఆ దుకాణదారుకి తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇతరుల నుంచి అప్పు తీసుకుంటే దానికి సంబంధించిన ప్రాంసరీ నోట్లు నింపినప్పుడే వేలిముద్రలు, సంతకాలు చేయాలని, ఖాళీ ప్రాంసరీ నోట్లపై సంతకాలు చేయ వద్దన్నారు. ఇలా చేస్తే మోసానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు ఏర్పడితే స్థానికంగానే పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టులు, పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగి కాలాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ఐసీడీఎస్ పీవో కె.వసుంధరాదేవి మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహన లేకపోవడం వల్లే అనేక మంది మహిళలు మోసపోతున్నారని, బాల్య వివాహాలు ప్రోత్సహించవద్దన్నారు. ప్రతి రెండు నెలలకొకసారి సీనియర్ న్యాయవాదులతో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, ఏపీఎం ఎన్.అప్పలనాయుడు, ఎస్ఐ ఇ.ఈశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు జడ్డు అప్పలనాయుడు, రెడ్డి విజయకుమార్, శ్యాంప్రసాద్, మహిళా సంఘాల ప్రతినిధులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం 'మధ్యాహ్న' వంట

రాజాంఅర్బన్: పాఠశాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని వండి వడ్డించాలని డీఈవో కార్యాలయం ఏవో మన్మథరావు ఆదేశించారు. బొద్దాం ఉన్నత పాఠశాల, సోపేరు ప్రాథమికోన్నత పాఠశాలలను శనివారం సందర్శించి భోజనం అమలు తీరును పరిశీలించారు. వంట నిర్వాహకులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. విద్యాబోధనలో ఉపాధ్యాయులు మెలకువలు పాటించాలని సూచించారు. నిర్ణీత సమయానికి ఉపాధ్యాయులందరూ హాజరుకావాలన్నారు. ఆయనతోపాటు ఎంఈవో ఆర్వీఆర్‌జె రాజు తదితరులున్నారు.

ఘనంగా గ్రీష్మా ప్రసాద్ జన్మదిన వేడుకలు


పండ్లు పంపిణీ చేస్తున్న గ్రీష్మా ప్రసాద్

రాజాంరూరల్: మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి కుమార్తె, సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ కావలి గ్రీష్మాప్రసాద్ 35వ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. ఆసుపత్రిలో బాలింతలకు పండ్లు, రొట్టెలు అందజేశారు. మూగ, చెవిటి దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారు. ప్రతిభాభారతి క్యాంపు కార్యాలయంలో పట్టణ రూరల్ యూత్ సభ్యులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గార గున్నంనాయుడు, టంకాల వెంకటేష్, శాసపు శ్రీరామ్మూర్తి, రాము, దుప్పలపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం నిర్వహించారు.

నేడు రచయితల సమావేశం

రాజాంఅర్బన్: రాజాం రచయితల వేదిక సమావేశం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు వేదిక కన్వీనర్ గార రంగనాథం తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త, విశ్రాంత రీడర్ అల్లంశెట్టి చంద్రశేఖర్ 'భావం- భాష-సంస్కృతి' అనే అంశంపై ప్రసంగిస్తారన్నారు. భాషాభిమానులు, రచయితలు హాజరుకావాలని కోరారు.

పైప్‌లైన్‌లకు రూ. 50 లక్షలు మంజూరు

సంతకవిటి: మండలంలో 13 పంచాయతీల్లో సురక్షిత తాగునీటిని అందించేందుకు జిల్లా ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.50 లక్షలు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ వి.జగన్మోహనరావు పేర్కొన్నారు. కాకరాపల్లి రూ. 4 లక్షలు, అప్పలఅగ్రహారం రూ.3 లక్షలకు మాత్రం టెండరు ప్రక్రియను, మిగిలిన రూ.43 లక్షలకు ఆయా పంచాయతీ సర్పంచ్‌ల తీర్మానాల మేరకు నామినేషన్ల పద్ధతిలో పనులు చేయించే అవకాశం ఉందన్నారు. కలెక్టర్ ధనుంజయ రెడ్డి నిధులు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీచేశారన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 26 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి సోమవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఆనందోబ్రహ్మ
సీతారామా (ఎ.సి)- జయ జానకి నాయక
సీతారామా (మినీ)- వివేకం

టీడీపీ హయాంలోనే రైతు సంక్షేమం


టీకాల కార్యక్రమం పరిశీలిస్తున్న ఎంపీపీ ఉషారాణి

పొగిరి(రాజాంఅర్బన్): రైతు సంక్షేమానికి టీడీపీ అన్ని చర్యలు తీసుకుంటోందని ఎంపీపీ జడ్డు ఉషారాణి అన్నారు. పొగిరి పశువైద్య కేంద్రం ఆవరణలో శనివారం పశువులకు సంచల నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముక అయిన రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సంచ నివారణకు టీకాలు వేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజాం ప్రాంతీయ పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.మన్మథరావు, పొగిరి పశువైద్యాధికారి బస్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామాల్లోనే పశువులకు సంచ నివారణ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. సోపేరులో బొద్దాం పశువైద్యాధికారి యు.సుమన్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు.

మిలీనియం మార్చ్ విజయవంతం చేయండి


మాట్లాడుతున్న సీపీఎస్ నాయకులు

వంగర: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం నిమిత్తం ఏపీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన విజయవాడలో చేట్టనున్న మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని సంఘ నాయకులు సూర్యారావు, ధనుంజయ కోరారు. శనివారం మండలకేంద్రంలోని పాఠశాలలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి పాఠ శాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొనే విధంగా చూడాల న్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన కొత్త ఉపాధ్యాయులను పరిచడం చేసుకున్నారు. ఇక్కడి నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, అప్పన్నదొర, గోవింద, సీపీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభ వెలికితీతకే పోటీలు


బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

వంగర: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు దోహదం చేస్తాయని శ్రీరామ మెగాయూత్ కమిటీ అధ్యక్షుడు వావిలపల్లి వంశీ అన్నారు. శనివారం పెదరాజులగుమడలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పరుగుపందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎనిమిది పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి అప్పలనాయుడు, రెడ్డి శారద, నర్సింహులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదాలు సంభవించకుండా చర్యలు


డెమో నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రాజాంరూరల్: గ్యాస్ ఏజెన్సీలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖాధికారి జి.సింహాచలం అన్నారు. శనివారం లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో డెమో తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్నిప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్యాస్ లీకైతే దాని నివారణకు తీసుకో వాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానంతో మరో ఇద్దరికి చూపు


అవగాహన కల్పిస్తున్న వసంతరావు

రాజాంరూరల్: మరణానంతరం నేత్రదానం చేయడం వల్ల మరో ఇద్దరికి చూపు ఇవ్వవచ్చని రాజాం ఏరియా ఆసుపత్రి విజన్ సెంటర్ ఆప్తాలమిక్ అధికారి ఎస్.వసంతరావు అన్నారు. 32వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జీఎంఆర్ నైరెడ్ శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేత్రదానం ప్రతి ఒక్కరూ చేయవచ్చని, వయసుతో సంబంధం లేదన్నారు. మరణానంతరం ఆరు గంటల్లోగా కార్నియాను సేకరిస్తార న్నారు. కార్యక్రమంలో నైరెడ్ డైరెక్టర్ డి.సాయికుమార్, పీవో సీహెచ్ నాగరాజు, కె.నాగేశ్వరరావు, బొత్స వెంకటనాయుడు, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

30న రైతులకు అవగాహన సదస్సు

కలెక్టరేట్: ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 30న 'సంకల్ప సే సిద్ధి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.చిన్నంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల ఆదాయం పెంపుపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ అదేశాలతో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సూచనలు మేరకు చేపడుతున్న కార్యక్రమానికి రైతులు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తోందని చెప్పారు.కార్యక్రమానికి ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కలెక్టర్ కె.ధనంజయరెడ్డి హాజరుకానున్నారని చెప్పారు.


విజయ గణపతి ఆలయంలో భక్తుల పూజలు


రైతుబజారు వద్ద ఏర్పాటుచేసి విగ్రహాన్ని దర్శించుకుంటున్న భక్తులు

నగరంలో వేడుకగా గణేష్ నవరాత్రులు

పాతశ్రీకాకుళం/కలెక్టరేట్: నగరంలోని పాలకొండరోడ్డులో ఉన్న శ్రీ విజయగణపతి ఆలయంలో నవరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శనివారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. అర్చకులు తెన్నేటి విక్రమ్‌శర్మ, పెంట శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో విశేష అలంకరణ, పంచామృతాభిషేకం, సహస్రకమలార్చన, నీరాజనమంత్రపుష్పాలు, గణపతిహోమం, విశేషహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు గోత్రనామాలతో పూజలు జరిపారు. మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.


వేలంపాటదారుడికి లడ్డూ అందిస్తున్న దృశ్యం

● లడ్డూ వేలానికి విశేషస్పందన

విజయగణపతి ఆలయం వద్ద ఉత్సవ లడ్డూను వేలం వేశారు. రూ.లక్షా 60 వేలకు నగరానికి చెందిన సిటీ ప్లాజా మొబైల్‌షాప్ అధినేత మధుసూదనరావు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయగణపతి లడ్డూను దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు జీటీ రోడ్డులో వస్త్రసంఘం ఏర్పాటుచేసిన లడ్డూను రూ. 80వేలకు నగరానికి చెందిన చందు దక్కించుకున్నారు. లడ్డూతో పాటు 5 గ్రాముల బంగారు వినాయకుని ప్రతిమను బహుమతిగా కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో కోణార్క్ శ్రీను, అమరావతి శ్రీను, భాస్కరరావు, బరాటం చంద్ర, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఇలిసిపురంలో ఉన్న హారికా కనస్ట్రక్షన్స్ అధినేత హారికా ప్రసాద్, మెగాయూత్ సంయుక్తంగా భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. భక్తిగీతాలు, దీపారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలో రైతుబజార్ వద్ద వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతుబజార్ వద్ద అతిపెద్ద వినాయక విగ్రహాన్ని నెలకొల్పి విశేషపూజలు నిర్వహిస్తున్నారు. బలగ, పీఎన్‌కాలనీ, సూర్యమహల్ జంక్షన్, ఏడురోడ్లజంక్షన్‌లలో వీధికి రెండు చొప్పున వినాయకమండపాలను ఏర్పాటుచేశారు. నగరంలో అడుగుకో మండపాలు ఏర్పాటుచేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి.

● పీఎన్‌కాలనీలో

పీఎన్‌కాలనీలో వరసిద్ధి వినాయక ఆలయంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో ఉన్న వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు.బలగ అయ్యప్పస్వామి, కల్యాణవేంకటేశ్వర స్వామి, పాతశ్రీకాకుళంలో ఉన్న ధర్మశాస్త్ర ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.




అరసవల్లి శాంతినగర్ కాలనీలో..


మండపాల వద్ద సెల్ఫీల సందడి


విద్యుత్ వెలుగులో విజయ గణపతి ఆలయం


జీటీ రోడ్డులో విద్యుత్ వెలుగుల సందడి

మదర్ థెరిస్సాను మరిచిన ప్రజాప్రతినిధులు

పాత శ్రీకాకుళం: మదర్ థెరిస్సా జయంతిని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరిచిపోవడం విమర్శలకు తావిస్తోంది. నాయకులు, ప్రజాప్రతినిధుల జన్మదిన వేడుకలు భారీగా చేస్తుంటారని...ప్రపంచ ఖ్యాతిని చాటిచెప్పిన సేవామూర్తి జయంతిని మరిచిపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని న్యూకాలనీ వద్ద ఉన్న మదర్ థెరిస్సా విగ్రహాన్ని కసంం శుభ్రం చేయలేదు. విగ్రహాన్ని చూసిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


కళావిహీనంగా మదర్ థెరిస్సా విగ్రహం


మాట్లాడుతున్న భాస్కరబట్ల...పక్కన లక్ష్మీనారాయణాచార్యులు

ఆధ్యాతికతతో మానసిక ప్రశాంతత

పాత శ్రీకాకుళం: ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుందని...ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికభావాలను అలవరచుకోవాలి ఆధ్యాత్మికవేత్త భాస్కరబట్ల శ్రీరామ్మూర్తి సూచించారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో గణపతి ఆధ్యాత్మిక, సాహిత్య ప్రవచనాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శనివారం శ్రీరామ్మూర్తి ఆధ్యాత్మిక ప్రవచనమిచ్చారు. శమంతకోపాఖ్యానం వినడం వల్ల ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. డాక్టర్ పి.శాంతమ్మ మాట్లాడుతూ ధర్మంగా నడుచుకోవాలని... సిద్ధి, బుద్ధి వినాయకులను పూజించడం వల్ల విద్యాబుద్ధులు సిద్ధిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులును ఉపనిషన్మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్, కార్యదర్శి కామేశ్వరరావు సన్మానించారు. లక్ష్మీనారాయణాచార్యులు మాట్లాడుతూ ఉపనిషన్మందిరం సేవలను కొనియాడారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు వేదికంగా నిలుస్తోందని చెప్పారు. ప్రజల్లో భక్తిభావం పెరుగుతుండడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మందుల మోహనరావు, డాక్టర్ బి.కోమలరావు, బాబూరావు, పతంజలి శాస్త్రి, నిష్టల నర్సింహమూర్తి, సంఘమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటా ప్రచారం చేస్తున్న రామ్మోహన్‌నాయుడు

కాకినాడలో ఎంపీ ఎన్నికల ప్రచారం

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వం కాకినాడను స్మార్ట్‌సిటీగా ఎంపికచేసి అభివృద్ధి చేస్తోందని...టీడీపీని ఆదరించాలని కోరారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఫోన్‌లో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని...ప్రచారానికి ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తోందని చెప్పారు. -శ్రీకాకుళం సిటీ

రేపటి నుంచి వ్యాయామ ఉపాధ్యాయుల సెమినార్

డేఅండ్‌నైట్ జంక్షన్: నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో సోమవారం నుంచి మూడురోజుల పాటు వ్యాయామ ఉపాధ్యాయుల సెమినార్ నిర్వహిస్తున్నట్టు సంఘం ప్రతినిధులు సాంబమూర్తి, ఎంవీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకటరావు, కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభతో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరుకానున్నారని చెప్పారు. హెచ్‌ఎం సంతకాలతో కూడిన దరఖాస్తులను విద్యార్థులు తీసుకురావాలని సూచించారు. అథ్లెటిక్స్‌ను మూడు డివిజన్లుగా విభజించి జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు.



మొక్కలు నాటి నీరుపోస్తున్న చైర్‌పర్సన్ ధనలక్ష్మి

హరిత శ్రీకాకుళం ఆవిష్కరిద్దాం

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి

శ్రీకాకుళం సిటీ: సమిష్టి కృషితో హరిత శ్రీకాకుళం ఆవిష్కరిద్దామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి పిలుపునిచ్చారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం ఏపీహెచ్‌బీ కాలనీలోని నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం సామాజిక అటవీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం వల్ల వాతావరణంలో పెనుమార్పులు సంభవించాయని....నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందివ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని.. ప్రతి వ్యక్తి కనీసం ఐదు మొక్కలు నాటాలని సూచించారు. కేవలం నాటడానికే పరిమితం కాకుండా వారి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు. అనంతరం నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీసత్యసాయి పబ్లిక్ పాఠశాల విద్యార్థులతో కలసి వివిధ రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో సామాజిక అటవీ విభాగం జిల్లా అధికారి బి.ధనుంజయరావు, అటవీ రేంజ్ అధికారి ఎంకే నాయుడు, అర్బన్ ప్లానర్ వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం.. సామాజిక బాధ్యత



మాట్లాడుతున్న కమిషనర్

ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటడమే కాకుండా సంరక్షణ బా ధ్యతలు కూడా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ పీఏ శోభ సూచించారు.గుజరాతీపేటలో వరం నగర పాలక ఉన్నత పాఠశాల లో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కమిషనర్ మాట్లాడుతూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. నగరంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. మొత్తం 1000 మొక్కలను పాఠశాలకు అందించారు. ఒక్కో విద్యార్థికి రెండు చొప్పున్న మొక్కలు అందించి సంరక్షణ బాధ్యతలు అప్పగించారు. విద్యాకమిటీ చైర్మన్ ఉమా, ఉపాధ్యక్షుడు సింహాచలం, హెచ్‌ఎం ఇందిరామణి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పట్నాయక్, వెంకటలక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్	కమిషనర్	9849905787
నూకేశ్వరరావు	సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు	ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వేంకటేశ్వరరావు	ఇంజనీర్	9000902338
దేవకుమార్	సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్	ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు	మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి	పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966



నగరపాలక సంస్థలో ఖాళీలు

విభాగం	మొత్తం పోస్టులు	ఖాళీలు
పరిపాలన	65	40
ఇంజనీరింగ్	85	43
ప్రజారోగ్యం	221	105
ప్రణాళికా...	13	8
అకౌంట్స్	7	3
రెవెన్యూ	15	7
మెప్మా	4	3
విద్య	305	52
ప్రజా సంబంధాలు	1	1
మొత్తం	716	262

సిబ్బంది..

భర్తీ ఎప్పుడో?

కొరతతో పాలనపై పెను ప్రభావం

సిక్కోలు కార్పొరేషన్‌లో పోస్టులు ఖాళీ

కీలక శాఖల్లో కూడా ఇదే పరిస్థితి

ఆదాయం, పౌర సేవల్లో మందగమనం

(శ్రీకాకుళం సిటీ) గ్రేడ్-1 మున్సిపాలీ నుంచి నగర పాలక సంస్థగా స్థాయి పెంచినా శ్రీకాకుళం కార్పొరేషన్‌కు ఆ స్థాయిలో సిబ్బందిని నియమించలేదు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అన్ని విభాగాల్లో పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బంది లేక పాలన కుంటుపడుతోంది. పౌరులకు సకాలంలో సేవలు అందని పరిస్థితి. నగర పాలక సంస్థలో కమిషనర్‌తో సహా కిందిస్థాయి సిబ్బంది వరకూ వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది కలసి 711 మంది ఉండాలి. కానీ ఏకంగా ఇక్కడ 257 ఖాళీలున్నాయి. అసలే అరకొరగా ఉన్న సిబ్బందిపై కార్యాలయ పనిభారంతో పాటు నెలనెలా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ, నగరపాలక సంస్థకు ఎన్నికలు జరగనున్నందున డివిజన్ల విభజన, సర్వే ఇతర సమస్యలు, పలు సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు సంబంధించిన సర్వేలు, తదితర అదనపు పనిభారాలతో ఒత్తిడికి గురవుతున్నారు. నగర పాలక సంస్థకు రానున్న కాలంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నగరానికి అనుగుణంగా సిబ్బంది లేక సిటిజన్ చార్టర్ ప్రకారం నిర్ధేశిత సమయాల్లో సేవలు అందకపోగా అభివృద్ధి పనులు సైతం కుంటుపడుతున్నాయి.

● కుంటుపడుతున్న పాలన

కీలకమైన పరిపాలనా విభాగంలో ఖాళీలు నగర పాలనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పరిపాలనా విభాగంలో ఏడుగురు సూపరింటెండెంట్లు, 14 మంది సీనియర్ అసిస్టెంట్లు, ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లు, పది మంది ఆఫీస్ సబార్డినేట్లు, ఒక సీనియర్ స్టెనోగ్రాఫర్ లేరు. పూర్తిస్థాయి రికార్డు అసిస్టెంట్లతో పాటు ఇతర సిబ్బంది కొందరు లేకపోవడం వల్ల ఆ విభాగంలో ఫైళ్లు కమిషనర్‌కు చేరడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అకౌంట్స్ విభాగంలో రెండు సీనియర్, ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉండడం వల్ల వివిధ నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. అలాగే నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించిన సమస్యలు సైతం సిబ్బంది కొరత వల్ల సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇక ప్రజారోగ్య విభాగానికి సంబంధించి నగర పరిశుభ్రతతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే ప్రజారోగ్య విభాగంలో సైతం 105కు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పారిశుధ్య పనులు, చెత్త సేకరణ, కాలువల్లో పూడికతీత వంటి పనుల్లో ఎడతెగని జాప్యం చోటు చేసుకుంటోంది.

● ఆదాయంపై పెనుప్రభావం....

ఖాళీలు కారణంగా కార్పొరేషన్ ఆదాయంపై పెనుప్రభావం పడుతోంది. ప్రధానంగా రెవెన్యూ విభాగంలో నలుగురు ఆర్‌ఐలు, ముగ్గురు బిల్‌కలెక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో దుకాణాల అద్దెల వసూళ్లు, ఖాళీ స్థలాల పన్నుల వసూలు చేయలేకపోతున్నారు. మరో వైపు ట్రేడ్ లైసెన్సుల వసూలు, కొత్తగా దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు వేయడం, పాత బకాయిల వసూలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మెప్మాలో మూడు కమ్యూనిటీ ఆర్గనైజర్ల పోస్టులు ఉండాల్సి ఉండగా వారి నియామకం చేపట్టలేదు. కాంట్రాక్ట్ పద్ధతిలో ముగ్గురు పనిచేస్తున్నారు. ఇక కార్పొరేషన్‌లో విద్యావి భాగంలోనూ అదే పరిస్థితి. నగర పాలక సంస్థ పరిధిలోని పాఠశాలల్లో వివిధ క్యాడర్లలో 52 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక డిప్యూటీ విద్యాధికారి పోస్టుతో పాటు పదివంతున స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టులు, ఇతర ఉపాధ్యాయ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నాయి. ఖాళీలు కారణంగా నగరంలోని ఒకటి, రెండు ఉన్నత పాఠశాలల్లో, మిగిలిన ఉన్నత పాఠశాలల్లోనూ గత కొద్ది సంవత్సరాలుగా పదో తరగతిలో ఆశించిన ఫలితాలు రావడం లేదు.

ఉన్న సిబ్బందితో ఇబ్బంది లేకుండా..

కార్పొరేషన్‌లో వివిధ విభాగాల్లో ఖాళీల విషయమై నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ ఎన్.నూకేశ్వరరావు వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా ఇప్పటికే పలు పర్యాయాలు ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందితో పనిచేయిస్తున్నామన్నారు. కార్యాలయం అవసరాల రీత్యా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కొందరిని నియమించుకుని ప్రజలకు అసౌకర్యం లేకుండా పని చేయిస్తున్నామన్నారు. ఉన్న సిబ్బందితో ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

ప్రణాళికా విభాగంలో దారుణం

80 శాతం మేర నిలిచిపోతున్న సేవలు

కార్పొరేషన్‌లో పట్టణ ప్రణాళికా విభాగం పరిస్థితి మరీ దారుణంగా ఉంది. నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అమలుచేయడంతో పాటు అక్రమ కట్టడాలు. అనధికార నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపు, రహదారుల విస్తరణలో కీలక పాత్ర పోషించే ప్రణాళికా విభాగాన్ని ఖాళీల కొరత దారుణంగా వేధిస్తోంది. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టు ఖాళీగా ఉండడం వల్ల క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఆక్రమణలు, అనధికార కట్టడాలు పెరిగిపోతున్నాయి. నగర పాలక సంస్థ వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని సైతం కోల్పోతోంది. నగర పాలక సంస్థ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలి పోస్టు ఖాళీగా ఉంది. దీంతో 80 శాతం మేర సేవలు ఏళ్ల తరబడి నిలిచిపోయాయి. ఒక ప్రజా సంబంధాల అధికారి(పీఆర్వో)ను నియమించాల్సి ఉంది. ఇక నగరంలో మెరుగైన ప్రజా జీవనం కోసం మౌలిక సదుపాయాలు కల్పించి నగరాభివృద్ధిలో కీలకపాత్ర పోషించే ఇంజనీరింగ్ విభాగంలో సైతం సిబ్బంది కొరత వేధిస్తోంది. ఈ విభాగంలో అధికారులతో పాటు ముగ్గురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు ఎలక్ట్రీషియన్లు, 28 మంది గ్యాంగ్ వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

రిమ్స్ పారిశుధ్య కార్మికుడికి చేయూత

శ్రీకాకుళం సిటీ:రిమ్స్ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న చల్లా శంకరరావు తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. వేతనం అంతంతమాత్రమే. ఆర్థికంగా చాలా పేద కుటుంబం. దీంతో తోటి కార్మికులు సాయం చేయడానికి ముందుకొచ్చారు. రిమ్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ తరపున రూ.20 వేలు అందించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సాయం చేయడానికి ముందుకొచ్చిన కార్మికులను అభినందించారు. కార్యక్రమంలో డి.గణేష్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, సింహాచలం, శ్రీనివాసరావు, రాజేంద్ర, భాస్కరరావు, విజయ, అరుణ, భారతి తదితరులు పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న సీఐటీయూ నాయకులు

ఆక్రమణల తొలగింపు

శ్రీకాకుళం రూరల్:రాగోలులోని మండల పేరంటాలు ఆలయ స్థల ఆక్రమణలను రెవెన్యూ సిబ్బంది తొలగించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గతంలో మండల సర్వేయర్ స్థల పరిశీలన చేశారు. శనివారం రెవెన్యూ పరిశీలకులు లింగరాజు ఆక్రమణలు తొలగించారు.


జేసీబీతో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం


మంత్రి గంటాకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉద్యోగభద్రత కల్పించాలి

మంత్రి గంటాకు కాంట్రాక్ట్ అధ్యాపకుల వినతి

శ్రీకాకుళం సిటీ: ఉద్యోగభద్రత కల్పించాలని కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రతినిధులు మంత్రి గంటా శ్రీనివాసరావుకు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు ఆధ్వర్యంలో కాకినాడలో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌కు తాము వ్యతిరేకం కాదని...తమకు నష్టం జరుగకుండా చూడాలని కోరారు. తెలంగాణాలో కాంట్రాక్ట్ అధ్యాపకులకు రూ.31,500 వేతనం ఇస్తున్నారని...ఇక్కడ కూడా అమలయ్యేలా చూడాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి సమస్యలు పరిష్కరమయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామ్మోహన్‌దొర, వేణుగోపాల్, రవీంద్రనాథ్ ఠాగూర్, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యామలాదేవి

గార : విద్యార్థిస్థాయి నుంచే చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కాంతారావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. శ్యామలాదేవి మాట్లాడుతూ వివిధ చట్టాలు గురించి అవగాహన కల్పించారు. లోక్‌అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని... సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహసీల్దారు ఎ.సింహాచలం, ఎస్ఐ బలివాడ గణేష్, సీడీపీవో సీహెచ్ హైమావతి, న్యాయవాదులు గేదెల ఇందిరాప్రసాద్, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్యామలాదేవి

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553


సింగుపురం, వాకలవలస, చల్లవినిపేటలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గ్రామాలకు.. చవితి శోభ

శ్రీకాకుళం రూరల్ : మండలంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి.. శుక్రవారం ఉదయం నుంచే గ్రామాల్లో చవితి పూజలు ప్రారంభమయ్యాయి. సందడి వాతావరణం నెలకొంది. గ్రామాల్లో వీధికొకటి చొప్పున మండపాలు ఏర్పాటుచేశారు. యువత పోటాపోటీగా మండపాలు ఏర్పాటు చేసుకున్నారు. భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు కొనసాగనున్నాయి.

పాఠశాలల వసతులపై డీఈవోకు నివేదిక

జలుమూరు: పాఠశాలల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై పూర్తి నివేదిక తయారుచేసి డీఈవోకు నివేదిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏడీ జి.పగడాలమ్మ తెలిపారు. మండలంలోగల పలు పాఠశాలలను శనివారం పరిశీలించి మౌలిక వసతులు, రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలకు సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో తనిఖీచేసి పాఠశాలల పనితీరును పరిశీలిస్తున్నట్లు ఆమె వివరించారు. మండలం రాణ, చిన్నదూగాం, మాకివలస, తిమడాం, లింగన్నాయుడుపేట పాఠశాలలను పరిశీలించి మౌలిక వసతులపై నివేదిక సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. రాణ, చిన్నదూగాం పాఠశాలలకు ప్రహరీ సౌకర్యం లేదన్నారు. ఈ పరిశీలనలో ఎంఈవో బి.మాధవరావు, పలువురు సీఆర్పీలు పాల్గొన్నారు.

నీట మునిగిన పొలాలు


చెరువును తలపిస్తున్న పొలాలు

సారవకోట: మండలంలోని నౌతల, హిర మండలం, పాతపట్నం తదితర ప్రాంతాల్లో శుక్రవారం సాయింత్రం కురిసిన కుంభవృష్టి వర్షానికి గెడ్డలు, కాలువలు, మహేంద్రతనయ నది పొంగి ప్రవహించాయి. దీంతో నౌతల రెవెన్యూ గ్రూపులో 200ఎకరాల వరకు పంట పొలాలు నీట మునిగాయి. మహేంద్రతనయ నది, నౌతల పెద్ద గెడ్డ, పొగడవిల్లి గెడ్డల్లో నీరు ఉధృతంగా ప్రవహించడంతో నీరు పొలాలవైపు తరలింది. దీంతో పొలాలు చెరువును తలపించే విధంగా ఉన్నాయి. అలాగే నౌతల నుంచి హిరమండలం వైపు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో మాళువ ఈశ్వరాలయం సమీపంలో రోడ్డుకు ఇరు వైపులా రంధ్రాలు ఏర్పడ్డాయి. దీంతో పాతపట్నం నుంచి హిర మండలం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఈ రోడ్డులో ప్రయాణించలేక నౌతల కూడలి వరకు ప్రయాణింపజేశారు.

అక్రమ లే ఆఫ్‌ను ఎత్తివేయండి

ఆమదాలవలస రూరల్: కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రకటించిన అక్రమ లే ఆఫ్‌ను ఎత్తివేయాలని విశాఖపట్నంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరహాలరెడ్డికి కాన్‌కాస్ట్ యూనియన్ నాయ కులు, సీఐటీయూ నాయకులు శనివారం వినతి పత్రం అందించారు. మండలంలోని దూసి కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులకు ఎటువంటి నోటీసులు అందించకుండా అక్రమ లే ఆఫ్‌ను ఇటీవల యాజమాన్యం ప్రకటించిందని, ఇది కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉందని ఆ వినతిలో పేర్కొన్నారు. లే ఆఫ్‌తో ఫ్యాక్టరీలో పనిచేసే 650 మంది కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. దీనిపై తక్షణమే స్పందించి యాజమాన్యంతో చర్చించి కార్మిక చట్టాలు ఉల్లంఘన కాకుండా కర్మాగారం తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

జీఎస్టీతో జీడి పరిశ్రమలు కుదేలు

● ఆందోళన వ్యక్తం చేస్తున్న వ్యాపారులు

పలాస: జీఎస్టీతో జీడి పరిశ్రమలు కుదేలయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని జీడి వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఇంగిలిగాం పారిశ్రామికవాడలో సంఘ అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు అధ్యక్షతన జీడి పరిశ్రమదారుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ ప్రభావంతో తమకు ప్రతికూల వాతావరణం కనిపిస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులో ఉన్నా.. మన రాష్ట్రంలో వే బిల్లు విధానం అమలులో ఉండడంతో జీడి పప్పును ఎగుమతి, దిగుమతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పలాస రైల్వే స్టేషన్ నుంచి, ఇతర మార్గాల నుంచి జీడి పప్పును ఎగుమతి చేసే సమయంలో అధికారులు దాడులు చేస్తున్నారు తప్పా వేరే ప్రాంతాల నుంచి నిత్యం వేల టన్నుల్లో ఎగుమతులు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. అధికారులు జీఎస్టీ వ్యవహారంపై స్పందించి స్పష్టమైన విధానం అవలంభించాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘ కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, కోశాధికారి శాసనపురి శ్రీనివాసరావు, శ్రీను, ఎరుకోల సుధాకర్ పాల్గొన్నారు.

నిర్వాసితులపై కేసులు ఎత్తివేయాలి

హిరమండలం: వంశధార నిర్వాసితులపై కేసులు ఎత్తివేయాలని జిల్లా న్యాయవాదుల సంఘం సభ్యులు మామిడి క్రాంతి, బొడ్డేపల్లి మోహనరావు డిమాండ్ చేశా రు. వంశధార నిర్వాసిత గ్రామాల్లో ఇటీవల జరిగిన సంఘటనల వివరాలు, నిర్వాసితుల సమస్యలు తెలుసుకు నేందుకు 10 మంది సభ్యుల బృందం శనివారం హిర మండలం వచ్చింది. అయితే వీరిని పాతపట్నం సీఐ ప్రకాశరావు అడ్డుకుని 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉందని చెప్పారు. అయినప్పటికీ పాడలి జంక్షన్‌కు న్యా యవాదులు చేరడంతో పోలీసులు భారీగా వచ్చి వారిని అడ్డుకున్నారు. నిర్వాసిత గ్రామాలకు వెళ్లాలంటే ఉన్నతా ధికారుల అనుమతి తప్పనిసరని సీఐ స్పష్టం చేశారు. దీంతో వారంతా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉన్న డీఎస్పీ సుబ్రమణ్యంను కలిసి అనుమతి అడిగినప్పటికీ ఇవ్వలేదు. దీంతో లాయర్లు నినాదాలు చేస్తూ బయటకు వచ్చా రు. పాత భూసేకరణ చట్టం రద్దయిందని, 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా జిల్లా న్యాయవాదుల సం ఘం తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో దుంపల రమణారావు, ఎం.అప్పారావు, డొంకాన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పోలీసులతో న్యాయవాదుల వాగ్వాదం

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత

టెక్కలిటౌన్: స్థానిక దండుపాటి వీధికి చెందిన కొన్న పరసయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య శ్యామలకు చంద్రన్న బీమా తక్షణ సాయంగా మంజూరైన రూ.5 వేల నగదును ఎంపీటీసీ సభ్యుడు మామిడి రాము శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చంద్రన్న బీమాలో చేరాలని కోరారు. చంద్రన్న బీమాతో బీమా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట పురుషోత్తం, కాళీ బెహరా, మామిడి నారాయణరావు, సీసీ మణ, మనిషా, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే హక్కు మాకు లేదా?

● మండల సమావేశంలో వైసీపీ సభ్యుల నిలదీత

టెక్కలిటౌన్: ప్రతిపక్ష ప్రజాప్రతినిధులమైన తమకు ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు లేదా అని ఎంపీటీసీ సభ్యురాలు సత్తారు ఉషారాణి ప్రశ్నించారు. శనివారం ఎంపీపీ మట్ట సుందరమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై నిలదీస్తున్న ఉషారాణిని అధికార టీడీపీ సభ్యులు అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర విద్యుత్ ఇస్తామని చెబుతున్నారని, టెక్కలిలో మాత్రం వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె అన్నారు. అయితే ఇది అసెంబ్లీ కాదని, మండల సమావేశమని, చంద్రబాబు పేరు ఎత్తడం ఇక్కడ సమంజసం కాదని టీడీపీ ఎంపీటీసీ సభ్యుడు మామిడి రాము అన్నారు. దీంతో టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. టెక్కలిలోని పారిశుధ్యం పరిస్థితిపై ఉషారాణి ప్రశ్నించగా అది పంచాయతీ సమావేశంలో ప్రస్తావించాల్సిన అంశమని ఎంపీడీవో వై.రవీంద్రకుమార్ తెలిపారు. ఆర్ఐ రామారావు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదన్నారు. గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూ శాఖను ప్రతి రైతు వినియోగించుకునేలా చూడాలని కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ ఇంటింటికి కొళాయి ఏర్పాటుచేసేందుకు టెక్కలికి రూ.48 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. మండల పశువైద్యాధికారి గురువెల్లి మన్మథరావు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నుంచి ఎకరా రూ.15 వేలు స్థలం లీజుగా, రూ.15 వేలు పశుగ్రాసం పెంచేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మామిడి తోటలు పెంచే వారికి మొక్కలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఎకరాకు రూ.1,200 ఎరువులకు ప్రభుత్వం అందజేస్తున్నట్లు ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖరరావు చెప్పారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు కర్ణిక సుప్రియ, వైస్ ఎంపీపీ హనుమంతు రామకృష్ణ, ఈవోపీఆర్‌డీ ఎస్.హరిహరరావు, మండల ఇంజినీర్ రమేష్, ఎంపీటీసీ సభ్యులు దుక్క కుమారిరెడ్డి, శిష్టు నాగమ్మ, మెట్ట నాగమణి, పరపటి చిన్నయ్యరెడ్డి, సర్పంచ్‌లు గురువెల్లి చిన్నంనాయుడు, అల్లు మాధవరావు, మక్క శంకరరెడ్డి, ఐసీడీఎస్ పీవో జె.భవాని, ఏపీఎం ఉమారాణి, ఏఈవో అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



మండల సమావేశంలో ఎంపీపీని ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు ఉషారాణి

'విద్యార్థి గణనలో పారదర్శకత ముఖ్యం'


కోటబొమ్మాళిలో విద్యార్థుల గణనపై మాట్లాడుతున్న గిరిధర్

కోటబొమ్మాళి: పాఠశాలల్లో విద్యార్థి గణన పారదర్శకంగా ఉండాలని డివిజినల్ స్థాయి మోనటరింగ్ పర్యవేక్షకుడు బగాది గిరిధర్ అన్నారు. శనివారం ఆయన ఎంఈవో టి.నారాయణరావు అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థి గణన(ఏపీజీఈఆర్) సమీక్షా సమావేశంలో మాట్లాడారు. మండలంలో 1,005 మంది విద్యార్థులు ఉండగా, 501 మందిని ఎన్‌రోల్‌మెంట్ చేశారని, మిగతా వారి గణన వెంటనే గణన పూర్తిచేయాలని సీఆర్‌పీలను ఆదేశించారు. వలస వెళ్లే కుటుంబాల పిల్లలకు సంబంధించి పూర్తి వివరాలను సర్వే చేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు పెంచేందుకు దోహదపడగలమని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ప్రతిభ అపారం


విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఎంఈవో చిన్నవాడు

నగరిపెంట(సంతబొమ్మాళి): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభ అపారంగా ఉందని మండల విద్యాశాఖాధికారి జె.చిన్నవాడు అన్నారు. శనివారం ఆయన నగిరిపెంట ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీచేశారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారు ఇచ్చిన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

'వెన్నెల' అమలుపై ఆరా

నందిగాం: మండలంలోని రాంపురం పంచాయతీ పరిధి జయపురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వెన్నెల కార్యక్రమం అమలు తీరుపై ఐటీడీఏ సీఎంవో సిహెచ్.నల్లయ్య, డీసీడీవో సిహెచ్.జ్యోతి ఆరాతీశారు. శనివారం పాఠశాలను సందర్శించి వెన్నెల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలతో పాటు డిజిటల్ తరగతులు, గ్రంథాలయం, సైన్స్ ప్రయోగాలు, విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, తరగతుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమాల తీరుపై వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగపర్చుకొని విద్యలో ఉన్నత ప్రమాణాలను సాధించాలని సూచించారు. విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.


ఆశ్రమ పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

నిర్వాసితులను రెచ్చగొడుతున్న వ్యక్తి అరెస్ట్

హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిర్వాసితులను రెచ్చగొట్టే కరపత్రాలు పంపిణీ చేస్తున్న దుగ్గుపురం గ్రామానికి చెందిన ఎన్.డిల్లేశ్వరరావును అరెస్ట్ చేసినట్లు ఏఎస్ఐ అప్పలరెడ్డి చెప్పారు. ఆయన నుంచి కరపాత్రాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినందుకు అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

'బడి బయటి పిల్లలను గుర్తించండి'

హిరమండలం: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలని ఆర్‌వీఎం ఏపీవో సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన స్థానిక ఎంఆర్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో, సీఆర్‌పీలతో మాట్లాడుతూ ఏపీజీఆర్ సర్వేలో నమోదైన బడి బయట ఉన్న పిల్లల వివరాలు అప్‌లోడ్ చేయాలన్నారు. ఆయన వెంట ఏఎల్‌వో మురళీకృష్ణ, ఎంఈవో రాంబాబు ఉన్నారు.

వేడుకగా త్రినాథ వ్రతాలు

జడ్యాడ(నందిగాం): కొత్తగ్రహారం పంచాయతీ పరిధి జడ్యాడలో శనివారం సామూహిక త్రినాథ వ్రతాలు వేడుకగా నిర్వహించారు. సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల ధర్మప్రచారక్ మల్లారెడ్డి శ్రీనివాస్ భాగవతార్ నేతృత్వంలో గ్రామ చావిడిలో నిర్వహించిన ఈ వ్రతాల్లో 155 మంది పాల్గొన్నారు. అంతకుముందు మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక భావం ఉండాలని అన్నారు. సనాతన భావాలు ఉంటే మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కురమాన బాలకృష్ణారావు, కింతలి ధర్మారావు, డివిజినల్ ధర్మ ప్రచారక్ గేదెల చంద్రశేఖర్, మండల కన్వీనర్ వేణునాథం, జె.జయరాం, లోకనాథం తదితులు పాల్గొన్నారు.



సామూహిక త్రినాథ వ్రతంలో పాల్గొన్న భక్తులు

'బెంతు ఒరియాలను ఎస్టీల్లో చేర్చొద్దు'

హిరమండలం: బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని గిరిజన ఐక్య వేదిక నాయకులు పడాల భూదేవి, కె.కాంతారావు అన్నారు. శనివారం వారు స్థానిక కళ్యాణ మండపంలో నిర్వహించిన వేదిక సమావేశంలో మాట్లాడారు. ఒడిశా నుంచి వలస వచ్చిన సుమారు 10 వేల కుటుంబాలు గిరిజనులమని సర్టిఫికెట్లు పొంది ఉద్యోగాల్లో చేరారని అన్నారు. దీనివల్ల నిజమైన గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం స్పందించి దొంగ ఎస్టీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎర్రంనాయుడు, శంకరరావు, ఆదినారాయణ, సింహాచలం, కైలాస్ సాహు, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయునికి సన్మానం'

ఎల్.ఎన్.పేట: భావితరాలను ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులని యూటీఎఫ్ మండల శాఖ నాయకుడు జి.శ్రీరామచంద్రమూర్తి అన్నారు. రోటరీనగర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు వి.రమణమూర్తిని శనివారం సత్కరించారు. కార్యక్రమంలో ఎం.చిట్టిబాబు, ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


రమణమూర్తిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

'వేతనాలు పెంచాలి'

పాతపట్నం: వేతనాలు పెంచాలనే తమ దీర్ఘకాలిక డిమాండ్ సాధనకు శనివారం వీఆర్వోలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చాలని వీఆర్వోల సంఘ నాయకులు డిమాండ్ చేశారు.



రిలే నిరశన దీక్ష శిబిరంలో వీఆర్వోలు

సమాచారమ్

నేడు విశ్రాంత ఉద్యోగుల సమావేశం

టెక్కలిటౌన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటలకు విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం నిర్వహించనున్నట్లు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ టెక్కలి శాఖ అధ్యక్షుడు మెట్ట జగన్నాథం తెలిపారు. సమావేశానికి టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం మండలాల్లో ఉన్న విశ్రాంత ఉద్యోగులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు బోరుభద్రలో దీపారాధన

సంతబొమ్మాళి: మండలంలోని బోరుభద్రలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వైశ్యవీధిలో ఆదివారం సాయంత్రం దీపారాధన నిర్వహిస్తున్నారు. పది వేల దీపాలను వెలిగించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 5 గంటలకు ఈ దీపారాధన ప్రారంభమవుతుందని తెలిపారు.

రేపు జిల్లా స్థాయి డ్యాన్స్ పోటీలు

టెక్కలిటౌన్: వినాయక పంచరాత్రులను పురస్కరించుకుని చిన్ననారాయణపురంలో ఈనెల 28న జిల్లా స్థాయి డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు పాటల మెమొరీ కార్డులు, సీడీలు తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963386816, 9493084227, 8500887250 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆంధ్రజ్యోతి 5 టెక్కలి
ఆదివారం 27 ఆగస్టు 2017
I టెక్కలి I కోటబొమ్మాళి I సంతబొమ్మాళి I నందిగాం

'అపరిచితులపై సమాచారం ఇవ్వండి'

కోటబొమ్మాళి: అపరిచితుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జి.నారాయణస్వామి అన్నారు. బీహార్, పశ్చిమ్ బంగ నుంచి ముఠాలు వచ్చి తిరుగుతున్నట్లు సమాచారం ఉందని, గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు కనిపించినా, అనుమానస్పదంగా తిరుగుతున్నా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా ఇంటికి తాళం వేసి వెళ్లినా తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏటీఎంల వద్ద గుర్తుతెలియని వ్యక్తులకు కార్డులు ఇవ్వవద్దని, బ్యాంకుల పరిధిలో డబ్బులు లెక్కట్టాలని, ఇతరులపై ఆధారపడవద్దని సూచించారు.

ఊరూవాడా కొలువైన వినాయకుడు



టెక్కలి: ఆరెంజ్ హోటల్ దగ్గర ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహం



సంతబొమ్మాళి: బోరుభద్ర శివాలయం వీధిలోని వినాయక విగ్రహం



నందిగాం: గణేష్ కాలనీలో రాతి వినాయక విగ్రహానికి పూజ చేస్తున్న భక్తులు

టెక్కలి: వినాయక చవితిని పురస్కరించుకొని ఊరూవాడ చవితి ఉత్సవ సందడి నెలకొంది. వినాయక మండపాలను విద్యుత్ అలంకరణలతో తీర్చిదిద్దారు. ఒక్కోచోట ఒక్కో తరహాలో మండపాలు ఏర్పాటు చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎక్కువగా మట్టి వినాయక విగ్రహాలకు పూజలు చేశారు. స్థానిక రోటరీనగర్-3, వెంకటేశ్వర కాలనీ, కొడాలి జంక్షన్, మెట్టవీధి, సోగ్గాడిపేట, జడ్పీ రోడ్డు, కచేరివీధి, గోపీనాథపురం, శ్రీనివాస్‌నగర్, ఇందిరాగాంధీ కూడలి, ఆరెంజ్ హోటల్ దరి తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

నందిగాంలో...

నందిగాం: వినాయక చవితి సందర్భంగా వాడవాడనా గణనాథులు కొలువయ్యారు. నందిగాం, పెంటూరు, కాపుతెంబూరు, నర్శిపురం, దేవళభద్ర, పెద్దతామరాపల్లి, హరిదాసుపురం, దేవుపురం, కొండతెంబూరు, కవిటిఅగ్రహారం, కణితివూరు, కొత్తగ్రహారం, పెద్దబాణాపురంలో మండపాలు ఏర్పాటు చేశారు. నందిగాంలోని కారిగుడ్డివీధి, ప్రగడవీధి, అంబేద్కర్ జంక్షన్, బజారు, బీసీ ఎగువ కాలనీ, గణేష్ కాలనీ, రెల్లివీధి, ఎస్సీ కాలనీలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. నందిగాం గణేష్ కాలనీ సమీపంలో సీతాసాగరానికి ఆనుకుని ఉన్న వినాయకుడి రాతి విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ విగ్రహానికి ఏటా పూజలు చేయడం ఆనవాయితీ.

సంతబొమ్మాళిలో...

సంతబొమ్మాళి: మండలంలో గణనాథుని పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు గ్రామాల్లో భారీ సెట్టింగులతో మండపాలు వేసి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. గ్రామాల్లో వీధివీధికి గణేషుని విగ్రహాలను ఏర్పాటుచేశారు. బోరుభద్ర, సంతబొమ్మాళి, నౌపడ, వడ్డివాడ, తాళ్లవలస, చిన్నతుంగాం, మలగాం, మేఘవరం, మర్రువాడ, మూలపేట, మర్రిపాడు తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

మదర్ థెరిస్సాకు ఘన నివాళి



మదర్ థెరిస్సాకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

టెక్కలిటౌన్: స్థానిక మదర్ థెరిస్సా పాఠశాలలో శనివారం ఆమె జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ దువ్వాడ చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయిని కె.గీత పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సేవా దృక్పథం ఉండాలన్నారు. గీత మాట్లాడుతూ థెరిస్సా చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలవేణి, శాంతికుమారి, స్వర్ణలత, బాలాజీ, క్రిష్ణ, రాము, తారకేశ్వరరావు, చంద్రమోహన్, లావణ్య, తులసీరావు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు యువకుల చేయూత



బియ్యం ప్యాకెట్, నగదు అందిస్తున్న యూత్ సభ్యులు

కోటబొమ్మాళి: స్థానిక రెడ్డిక వీధికి చెందిన రైజింగ్ రెడ్డి స్టార్స్ యూత్ సభ్యులు పలువురు పేదలకు శనివారం ప్రోత్సాహాన్ని అందించారు. గ్రామానికి చెందిన కాశీబూస అనే మహిళకు బస్తా బియ్యం, రూ.1,200 నగదు, ఎరకయ్యకు రూ.4 వేల నగదు అందజేశారు. అనంతరం ఊరమ్మతల్లి ఆలయానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా క్లీన్‌అండ్‌గ్రీన్ చేపట్టి మొక్కలు నాటారు. గ్రామానికి అవసరమైన సౌకర్యాలను తమకు సాధ్యమైన మేర అందిస్తామని వారన్నారు.

డివిజన్ స్థాయి క్విజ్ విజేత 'ప్రగతి'



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

వడ్డివాడ(సంతబొమ్మాళి): వినాయక చవితిని పురస్కరించుకుని వడ్డివాడలో సదాశివ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి క్విజ్ పోటీల్లో 25 జట్లు పాల్గొన్నాయి. ప్రియాగ్రహారానికి చెందిన ప్రగతి పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానాన్ని, సంతబొమ్మాళి అమ్మ కోచింగ్ సెంటర్ ద్వితీయ స్థానం, వడ్డివాడ జడ్పీ హైస్కూల్ తృతీయ స్థానం పొందాయి. కోటబొమ్మాళి బ్రాడ్లా స్కూల్‌కు కన్సోలేషన్ బహుమతి లభించింది. విజేతలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు మెండ రామినాయుడు చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. గ్రామీణ స్థాయిలో ఇటువంటి క్విజ్ పోటీలు తరచూ నిర్వహిస్తే విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ బయటపడుతుందన్నారు.

లెక్కలు పక్కాగా ఉండాలి

● ఆర్డీవో వెంకటేశ్వరరావు



సమావేశం మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

టెక్కలి: శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలు పక్కాగా ఉండాలని ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి గణాంకాధికారులు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పంట వివరాలు, పంట నష్టం, వర్షపాతం, పంటకోత ప్రయోగ వివరాలు నమోదు చేయడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలాలవారీగా ప్రతి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఇ-క్రాప్ బుకింగ్ వంటివి కూడా పరిశీలించాలన్నారు. తప్పిదాలు జరిగితే రైతాంగానికి నష్టం జరుగుతుందని, అది జరగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. సమావేశంలో ఏవో సోమేశ్వరరావు, ఉపగణాంకాధికారి పీసీ నందా తదితరులు పాల్గొన్నారు.

'చర్మ వ్యాధులపై అప్రమత్తం అవసరం'



పశువులను పరిశీలిస్తున్న మోహినీకుమారి

సాలిపేట(కోటబొమ్మాళి): పశువులకు సోకే చర్మవ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకురాలు పి.మోహనీకుమారి అన్నారు. శనివారం ఆమె హరిశ్చంద్రపురం పంచాయతీ సాలిపేటలో పూడి గజపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పశువులను పరిశీలించి మాట్లాడారు. పశువులకు సూడో స్కిన్, లంపీస్కిన్ వంటి చర్మవ్యాధులు సోకుతున్నాయని చెప్పారు. రాత్రి వేళల్లో కీటకాలు కుట్టడం వలన ఈ వ్యాధులు సోకుతున్నాయన్నారు. గతంలో ఈ వ్యాధి సంవత్సరంలో ఒకసారి పశువుల్లో కనిపించేదని, కానీ వాతావరణంలో వస్తున్న మార్పులు వలన ఇప్పుడు తరచూ సోకుతోందని చెప్పారు. పెన్సిలిన్, యాంటీబయాటిక్, యాంటీ ఎలర్జీ(ఎవిల్) మందులు ఏడు రోజులు ఇస్తే పూర్తిగా నయమవుతుందన్నారు. వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆమె వెంట పశువైద్యాధికారి ఎ.రామ్‌కుమార్, జూనియర్ వెటర్నరీ అధికారి కె.వి.రత్నం, గోపాలమిత్ర కోట ధర్మారావు ఉన్నారు.

1,700 పశువులకు టీకాలు

తాళ్లవలస(సంతబొమ్మాళి): మండలంలో 1,700 పశువులకు గాలికుంటు టీకాలు వేయడం లక్ష్యంగా నిర్ణయించామని మండల పశువైద్యాధికారి లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన తాళ్లవలసలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో పశువుల్లో గాలికుంటు వ్యాధి ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు గర్భోత్పత్తుల్లో పలు సమస్యలు ఎదురవుతాయన్నారు. తాళ్లవలస, చిల్లపేటల్లో 186 ఆవులు, 23 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. నాలుగు నుంచి ఎనిమిది నెలల వయస్సున్న 18 ఆడదూడలకు బ్రూసెల్లా సిక్స్ వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. అలాగే 24 పశువులకు గర్భకోశ చికిత్స చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్న సుకన్య, పశువైద్య సిబ్బంది, వీరస్వామి, తిరుపతి పాల్గొన్నారు.

'కోటబొమ్మాళి అగ్రస్థానంలో నిలవాలి'

కోటబొమ్మాళి: గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో మండలం నెంబర్ వన్ స్థానంలో ఉండాలని, వీటిని పరిశీలించేందుకు ఈ నెలాఖరులో మండలానికి కేంద్ర కమిటీ రానుందని డ్వామా మోనటరింగ్ ఎవల్యూషన్ అధికారి కె.వి. అప్పలనాయుడు అన్నారు. శనివారం ఆయన ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. 2014 నుంచి నేటి వరకు రికార్డులు నిర్వహణ, నిధుల వినియోగం, పంచాయతీ స్థాయిలో క్షేత్రసహాయకుల పనితీరు, 2014 నుంచి 2017 మార్చి 31 వరకు గ్రామస్థాయిలో ఐదు రకాల రికార్డులు, 2017 ఏప్రిల్ 1 నుంచి నేటి వరకు మండల స్థాయిలో 24 రకాల రికార్డులను ఆయన పరిశీలించారు. ఒక పనికి 22 డాక్యుమెంట్లు తయారుచేసి జత చేయాలని చెప్పారు. అడ్వాన్స్ నిధుల ఖర్చు, జమకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. వీటిలో చేర్పులు, మార్పులు నెలాఖరులోగాచేసి ఆ నివేదికలను కలెక్టర్‌కు అందజేయాల్సి ఉందన్నారు. ఫ్లాగ్‌షిప్ ద్వారా ఫారంపాండ్స్, మరుగుదొడ్లు, వర్మీ కంపోస్ట్ యూనిట్లను పరిశీలించారు. టెక్నికల్ అసిస్టెంట్లు నిర్వహించే ఎంబుక్‌లు పరిశీలించి వారందరికీ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట స్థానిక ఏపీవో జి.హరిప్రసాద్ ఉన్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: వివేకం
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: వివేకం